Vol. VI

Book 3

2nd April, 1986
Wednesday
12 Chaitra, 1908 S.E.

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| Point of Information | | |
| re: Boycotting the Assembly by Press | ... | 265 |
| Oral Answers to Questions | ... | 269 |
| Short Notice Questions and Answers | ... | 292 |
| Business of the House | ... | 308 |
| Matters Under Rule 304 | | |
| re: Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District. | ... | 310 |
| re: Misappropriation of funds by the officials and Non-officials of LIDCAP. | ... | 333 |
| Business of the House | ... | 345 |
| Calling Attention Matters: | | |
| re: Treasure in Garla Mandal, Khammam District. | ... | 345 |
| re: Improper treatment of Local Employees by the Management of Rajahmundry Paper Mills | ... | 351 |

(Contd. on 3rd Cover)

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
at Siddeshwar Printers, Market Street, Secunderabad
1988

CONTENTS—(Contd.)


| | Pages |
|---|---|
| Papers Laid on the Table | 358 |
| Papers Placed on the Table. | 358 |
| Presentation of the Report of the Committees | |
| Public Accounts Committees | 359 |
| Welfare of Scheduled Castes. | 359 |
| Government Bills. | |
| University of Health Sciences Bill, 1986 (Passed) | 360 |
| The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1986 (passed) | 386 |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Twenty-Ninth Day of the FOURTH Session of the Andhra Pradesh Legislative Assembly

---

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 2nd April, 1986

The House met at Half-past Eight of the clock

(Mr. Speaker in the Chair)

### POINT OF INFORMATION

re : Boycotting the Assembly by Press

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, పత్రికలవారు సమ్మె చేస్తున్నట్లుగా తెలుస్తున్నది. వారు సంపూర్ణ సమ్మెలో వున్నట్లుగా వుంది....

శ్రీ మహమ్మద్‌జాని (గుంటూరు-I) :— ఇవాళ్టి బిజినెస్ నాలుగవ తారీకుకు మారిస్తే బాగుంటుంది.....

మిస్టర్ స్పీకర్ :— అది సాధ్యం కాదు....

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— బిజినెస్ మార్చమని కాదు, ముఖ్యమంత్రి గారు యిక్కడనే వున్నారు ...

Mr. Speaker: Assembly is not meant for the press. Press is meant for the Assembly.
ఇక్కడ ప్రజల సమస్యల గురించి చర్చిస్తుంటే....

(ప్రతిపక్ష సభ్యులు అనేకమంది ఒక్కసారి లేచి మాట్లాడడం ప్రారంభించారు)

---

An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— వారి కోర్కెలుకొన్ని ఉన్నాయి.. ముఖ్య మంత్రిగారు యిక్కడనే ఉన్నారు. ...

మిస్టర్ స్పీకర్ :— ఇన్‌డెఫినెట్ స్ట్రయిక్ జరుగుతున్నది....Are we going to Suspend the Session?
మీరు హైలైట్ చేశారు, ఆ విషయం నోట్ చేయడం జరిగింది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు వున్నారు. ప్రైవేట్ నిర్మాణం గురించి, ఇంటరిమ్ రిలీఫ్ మొదలైన వాటిగురించి వారు కోరుతున్నారు. వారి కోర్కెలు న్యాయసమ్మతమైనవి ముఖ్యమంత్రిగారు కూడా అంగీకరించారు. వారుకూడా చాలా బాధ్యతగా సహకరించి, అసెంబ్లీ కార్యక్రమాలు రిపోర్టు చేస్తున్నారు. అటువంటి పత్రికా విలేఖరుల సమస్యల గురించి—వారులేని సందర్భంలో, ప్రస్తావించడం మా ధర్మం, వారి సమస్యల గురించి ముఖ్యమంత్రిగారు కూడా తమ అభిప్రాయం చెప్పడం మంచిదని నేను మనవిజేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— మీరు ఒకటి నాకు చెప్పండి, ఏదయినా రూల్ గాని, కన్వెన్షన్‌గాని వుంటే నాకు చెప్పండి, నేను ఎడ్జర్న్ చేస్తాను. ...

(ఇంటరప్షన్)

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— స్పీకర్‌గారికి అధికారం వుంది. కన్వెన్షన్స్ రూల్సు ఏమి వున్నప్పటికి, స్పీకర్ గారికి డిస్క్రిషన్ వుంది....

Mr. Speaker I understand your spirit. I am one with you. But, you show me one provision or convention where Assembly is adjourned when the Press has boycotted. We cannot just do it.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్.టి. రామారావు) :— అధ్యక్షా, పత్రికా ప్రతినిధుల సమస్యల గురించి ప్రభుత్వానికి పూర్తి సానుభూతి వుందని నేను మనవిజేస్తున్నాను. వారు కూడా ప్రత్యేకంగా, దీని విషయంలో, మీరు అసెంబ్లీపరంగా ఏమైనా నిర్ణయం తీసుకోవాలని కోరడం జరగలేదు ఈనాడు కావాలనుకుంటే, అంత ముఖ్యం అనుకుంటే పబ్లిక్ యింటరెస్టుతో, యీ నాటి కొశ్చెన్ అవర్ పోస్టుపోన్ చెయ్యండి. బిల్సు మాత్రం మేము తీసుకుంటాము. ప్రభుత్వపరమైన బిజినెస్ కండక్ట్ చేసుకుంటామని నేను గౌరవసభ్యులకు మనవిజేస్తున్నాను. వారితో పూర్తి సానుభూతి ప్రకటిస్తున్నాను యీ సభాముఖంగా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :— క్వొశ్చన్ అవర్ పోస్టుపోన్‌మెంటు అని కాదు ..ఎందుకంటే—అసెంబ్లీలో జరిగేది ప్రజలు తెలుసుకొనడానికి వున్న సాధనం పత్రికలు మాత్రమే. అవి లేకపోతే. యిక్కడ ఏమి జరుగుతున్నదనేది. సభా విషయమేమి బయటకుపోదు. అవకాశం వుంటే వాయిదా వేసుకోవడం మంచిది. సాంప్రదాయమంటే....యిదివరకు ఒకసారి పత్రికా విలేఖరులు సమ్మె చేసినప్పుడు వాయిదావేసిన సాంప్రదాయం మన శాసనసభకు వుంది.

మిస్టర్ స్పీకర్ :— ఇదే సెషన్‌లో బాయ్‌కాట్ చేసినప్పుడు మనం సభ జరుపుకున్నాం. సభ కార్యక్రమం ఆపలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇప్పుడు రాష్ట్రవ్యాపితంగా చేస్తున్నారు.....

మిస్టర్ స్పీకర్ :— అసెంబ్లీ ముందా, ప్రెస్ ముందా? చెప్పండి....

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :— ప్రజలకు, అసెంబ్లీకి మధ్య వున్న సాధనం పత్రికలు మాత్రమే....

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, క్వొశ్చన్ అవర్‌గాని, బిజినెస్‌గాని....పోస్టుపోన్ చెయ్యమని ఎందుకు అంటున్నామంటే....రాజేశ్వరరావుగారు యీ విషయం రెయిజ్ చేశారు....ఈ ప్రభుత్వం నుంచి కూడా కొన్ని ఆమోదించవలసిన విషయాలు వున్నాయి. వారి బస్ పాసులుగాని, యితరవిషయాలు కొన్నివున్నాయి....

మిస్టర్ స్పీకర్ :— బస్ పాసుల గురించి ఆల్‌రెడి ఎనౌన్సు చేశారు.... వన్‌థర్డ్ కన్సెషన్....

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇంకా యివ్వలేదు.....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇంత చర్చలోకి పోవలసిన అవసరం కూడా లేదు. ముఖ్యమంత్రిగారు చాలాఉత్సాహంగా. సంతోషంగా, ఉదారంగా చెప్పారు. కాబట్టి, వారడిగిన డైరెక్టొరేట్ నిర్మాణం అనే విషయాన్ని, తప్పకుండా, త్వరగా అతిత్వరగా అవసరమైతే, ఒక కాలపరిమితి కూడా పెడితే సంతోషం—ఏర్పాటు చేస్తామని అంటే అయిదు పది నిమిషాలలో పత్రికా విలేఖరులు, వచ్చి తమ తమ స్థానాలు ఆక్రమించుకుంటారనే ఆత్మవిశ్వాసం నాకువుంది. అటువంటి మంచిసంప్రదాయాన్ని కూడామనం నెలకొల్పడం మంచిదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— డైరెక్టొరేట్ విషయం ప్రస్తావించారు గౌరవ సభ్యులు, దానివిషయంలో ప్రభుత్వపరంగా పరిశీలించి....యిదివరకు కూడా నిర్ణయాలు

తీసుకోవడం జరిగింది. ఇంకా ఏమైన వుంటే పరిశీలించడం జరుగుతుంది. దానికి దీనికి ముడిపెట్టవలసిన అవసరంలేదు. ప్రభుత్వపరంగా వారి సమస్యలు పరిశీలించడానికి తగిన ప్రయత్నాలు జరుగుతాయి కాబట్టి, ఆ విషయంలో అనుమానింపనక్కరలేదు. ఈనాడు మన హౌస్‌బిజినస్ మనం చేసుకుంటామని తమద్వారా నేను వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— నిర్ణయాలు తీసుకున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా మంచిది. నిర్ణయాలు తీసుకుంటే అమలు అయినవా? అమలు కాక పోతే ఎప్పుడు అమలుచేస్తారు? నిర్ణయాలు తీసుకొన్నవి ఫలానా తేదీ లోపల అమలుచేస్తామని చెప్పగలరా?

Mr. Speaker :— This is not the time for all the points to be discussed.

(Interruptions)

I will postpone to the extent of question hour, but the Government Bills have to be passed since third is the last day of the session.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :— క్వశ్చన్ అవర్ కూడా గవర్నమెంట్ బాధ్యతే మొత్తం బిజినస్ మాకుకావాలి.

Mr. Speaker :— In view of the statement made by the chief Minister....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ఇదివరకు అంగీకరించిన డిపార్టుమెంట్ నిర్ణయాలు, మిగతా సౌకర్యాలు వచ్చే వారం రోజులలో కమిటీని ఏర్పాటుచేసి అమలు జరిపిస్తామని హామీ యివ్వడానికి ముఖ్యమంత్రిగారికి అభ్యంతరం వుండకూడదు. ప్రజాస్వామ్యంలో వారు అడగడం, మీరు యివ్వడం, సాంప్రదాయం.

మిస్టర్ స్పీకర్ :— ప్రెస్ మీద అపోజిషన్ వారికే అభిమానం వుంది. గవర్నమెంటుకు లేనట్లు వస్తుంది.

శ్రీసిహెచ్. రాజేశ్వరరావు :— లేదు సర్. ముఖ్యమంత్రిగారికి అభిమానం వున్నట్లు వారు ప్రకటించారు. వారి సమస్యల పరిష్కారం అందరికీ కావాలి.

Mr. Speaker :— we have our own limitations.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు అస్యూరెన్స్ యిస్తే సమస్య పరిష్కారమవుతుంది.

మిష్టర్ స్పీకర్:— ఆ అస్యూరెన్స్ కేటగారికల్‌గా యివ్వడం జరిగింది. పిచ్చి మాట్లాడులామన్నారు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— ఇదివరకే యిచ్చారు. అమలులోకి రాలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పినతరువాత సందేహం ఏమి వుంది ?

శ్రీ హెసిచ్. రాజేశ్వరరావు :— వారు నిర్ద్వందంగా చెప్పాలి. కొంత సందేహం పెట్టారు. నిర్ద్వందంగా చెబితే వారికి బాగుంటుంది. సభకు గౌరవంగా వుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు :— వెంటనే పరిశీలించి అమలుచేయడం జరుగుతుంది.

## ORAL ANSWERS TO QUESTIONS

### Deposit of T. T. D. Funds in Govt. Treasury

281—

*3597—Q.—Sarvasri C. Vittal Reddy (Naraspur) :— Ch. JayaRam Babu (Guntur-II) V. Sriramulu (wardhannapet) and Ch. Vidya Sagar Rao (Metpalli) :— Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) whether it is a fact that the management of Tirumala Tirupathi Devasthanams have agreed to deposit its funds in the Government Treasury; and

(b) if so, the purpose for which the amount will be utilised and the amount deposited so far ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు):—

(ఎ) అవునండీ.

(బి) ఈ డిపాజిట్లను ఏ నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఉపయోగించాలో నిర్ణయించలేదు. ఇతర అనుసూచిత బ్యాంకులు ఇస్తున్న వడ్డీ కంటే ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ (1/2) అర్ధ శాతం ఎక్కువగా ఉంటున్నందువల్ల తిరుమల తిరుపతి దేవస్థానం వారు తమ మిగులు నిధులను

ప్రభుత్వ ఖజానాలో డిపాజిటు చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాలో 20-3-1986 నాటికి డిపాజిటు చేసిన మొత్తం రు. 6.45 కోట్లు.

శ్రీ సి.హెచ్. విఠలరెడ్డి :— తిరుమల—తిరుపతి దేవస్థానం మొత్తం డబ్బు ఎంత? ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాలో పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించి నట్లయితే మనరాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. ఆ పద్ధతిలో ఆలోచిస్తున్నారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— ప్రభుత్వ నిర్ణయానుసారం జులై 1985 నుంచి టి టి డి నిధులను ప్రభుత్వ ఖజానాలో పెడుతున్నారు. ఇప్పటివరకు బ్యాంక్‌లలో నిల్వవున్న చ టి డి డబ్బు66కోట్ల81లక్షలు. మెచ్యూరిటీ అయినదానిని ప్రభుత్వఖజానాకు తరలించడం జరుగుతోంది.

శ్రీ సి.హెచ్. జయరాంబాబు :— తిరుమల-తిరుపతి దేవస్థానం చాలాపవిత్ర మైనదని తెలుసు. అమెరికన్ చర్చిలతరువాత తిరుపతిదేవాస్థానం వస్తుంది. దీని నిధులను ప్రభుత్వ ఖజానాలోకి మరలిస్తున్నారంటే ప్రజలలో అపోహలు కలుగుతున్నాయి. బ్యాంకులలో డిపాజిట్ చేయుటవల్ల వీకర్ సెక్షన్స్‌కి లోన్స్‌క్రింద దొరుతున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ప్రభుత్వం చెబుతోంది. డిపాజిట్స్ లేకపోవుటవల్ల బ్యాంకులవారికి నిరాస కల్గింది, దేవాస్థానానికి బంగారం వుందా? దీని ఆదాయాన్ని కూడా స్వాధీనం చేసుకొన్నారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— ప్రభుత్వ ఖజానాలో వున్నడబ్బును ప్రజా సంక్షేమానికి వినియోగిస్తున్నాం. పబ్లిక్ అండర్‌టెకింగ్స్ డబ్బు బ్యాంకులలో వేయడం జరుగుతున్నది. ప్రజాసంక్షేమా కార్యక్రమాలకే ఈ డబ్బు వినియోగించడం జరుగుతోంది. ఇంతవరకు 765 కిలోల బంగారాన్ని అమ్మడం జరిగింది. దానికి 10కోట్ల 38 లక్షలు వచ్చింది. దాన్ని కూడా బ్యాంకులలో పెట్టడం జరిగింది. వజ్ర కిరీటానికి 6కోట్లు ఖర్చు అయింది. దానికి 27 కిలోల బంగారం దీనినుంచి ఖర్చుపెట్టాము.

శ్రీ పి. శ్రీరాములు :— ప్రభుత్వఖజానాలో పెట్టి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నామన్నారు. ఆ కార్యక్రమాలేమిటో నిర్దిష్టముగా చెప్పగలరా? క్రిస్టియన్, ముస్లిమ్స్‌కి సంబంధించిన వాటి ట్రస్టులను ప్రభుత్వ పరముగా తీసుకువచ్చి సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించే ఆలోచన చేస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— ప్రభుత్వ ఖజానాలో వేసినా ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించబడుతుంది. బ్యాంకుల కంటె 1/2 శాతం ఎక్కువ వడ్డీ యిస్తున్నాం.

శ్రీ వి. శ్రీరాములు :— మిగతా మతాలు క్రిస్టియన్స్, ముస్లిమ్స్‌కి చెందిన సంస్థల డబ్బును కూడా ప్రభుత్వ ఖజానాలో పెట్టి సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తారా ?

శ్రీ ఎన్. యతిరాజారావు :— వాటి గురించి ఆలోచించలేదు.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— ఆఫ్ పర్సెంట్ వస్తుందని కాదు. ఇది పాలసి మేటర్, ఇది మతపరమైనది. స్వతంత్ర ప్రతిపత్తిగల బోర్డు. యావత్ భారతదేశంలోని భక్తులు వస్తూవుంటారు. ప్రతిసీ బ్యాంకులో వుండవలసిన అవసరం లేదు. అయినా ఇది మతపరమైన సంస్థ కనుక ఆఫ్ పర్సెంట్ ఎక్కువ ఇస్తామని వ్యాపార దృష్టితో కాకుండా ఈ డబ్బును ప్రభుత్వం దగ్గర వుంచుకోవాలనే పాలసిని విరమించుకుంటారా ?

(సమాధానం లేదు)

డా ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— మిగిలిన సంస్థలు. మసీదులు చర్చిలు, వీటిపై ఎలాంటి చర్యా తీసుకోకుండా కేవలం హిందూ సాంప్రదాయాన్ని కాపాడుతున్న టి.టి.డి. పై ప్రభుత్వం ఎంక్రోచ్ చేయడం బాధ్యతరహితమైనది. ఫలానా దానికోసం అని చెప్పకుండా నిధులు తీసుకోవడం బాధ్యతారహితమైన చర్య, ఇటువంటి చర్య ఎందుకు తీసుకున్నారు ?

శ్రీ ఎన్. యతిరాజారావు :— మేము ఫ్రీగా తీసుకోవడం లేదు. షెడ్యూల్ బ్యాంకుల కన్నా అర పర్సెంటు ఎక్కువ వడ్డీ ప్రభుత్వం ఇస్తున్నది.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి :— మిగిలిన సంస్థలను విడిచిపెట్టి ఒక్క ఈ సంస్థ నుంచే తీసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది ?

శ్రీ ఎన్. యతిరాజారావు :— మిగిలిన బ్యాంకుల కన్నా అర పర్సెంట్ ఎక్కువ ఇవ్వడం ఒక్కటే కాదు, బ్యాంకులలో అయిదు సంవత్సరములు పెడితేనే 11 పర్సెంటు వడ్డీ ఇస్తున్నారు. ప్రభుత్వం అయిదు సంవత్సరాలు కాకపోయినా, ఒక సంవత్సరం పెట్టినా, ఆరు నెలలు పెట్టినా పదకొండున్నర పర్సెంటు వడ్డీ ఇస్తున్నది బ్యాంకులకు గ్యారెంటి ఇచ్చి బ్యాంకుల నుండి తీసుకోవడం కంటే ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం దగ్గర వుంచుకొంటే ఖర్చు పెట్టటానికి వీలుంటుందని ఈ విధంగా చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రభుత్వం తీసుకోవడం బాగానే వున్నా దీనికి ఖర్చు పెట్టాలో నిర్ణయించలేదని మంత్రిగారు తెలిపారు. రాయలసీమలో కరువు వుంది కనుక ఆ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పటానికి ఈ డబ్బు ఉపయోగిస్తారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఇచ్చిన జి.వో లో ఈ కార్యక్రమాలకు అని స్పెసిఫిక్‌గా నిర్ణయించలేదు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు అని చెప్పడం జరిగింది ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అన్నప్పుడు అన్ని కార్యక్రమాలకు ఖర్చు పెట్టటానికి అవకాశం వుంది.

శ్రీ సి. హెచ్. విఠల్‌రెడ్డి :— వివిధ బ్యాంకులలో 66 కోట్లువుంది. బంగారం తాలూకూ 20 కోట్లు వుంది. మొత్తం 88 కోట్ల రూపాయలను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించడానికి వీలుగా ప్రభుత్వఖజానాలో డిపాజిట్ చేయించటానికి వెంటనే చర్యను తీసుకుంటారా?

శ్రీ ఎన్. యతిరాజారావు :— మెచూర్ అన్ని డిపాజిట్స్ ప్రభుత్వఖజానాకు తరలించడం జరుగుతుంది. మెచురిటీ కాకముందు తరలిస్తే వడ్డీ తగ్గిస్తారు కాబట్టి 61 నెలలు పూర్తిఅయిన తరువాత మిగిలిన బ్యాంకుల నుండి ప్రభుత్వఖజానాకు తరలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— భక్తితో ఒక మతం వారు హుండీలోవేసిన డబ్బు ఇది. భక్తులు నమ్మకంతో ఇచ్చిన డబ్బు ఇది. ప్రభుత్వం తీసుకుంటుంది. అనే భావం ప్రజలలో కలిగితే ఆదాయం తగ్గే అవకాశం కూడా వుంది. .......

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఈసంవత్సరం వచ్చే ఆదాయంలో మిగులు తున్నది. 3 నుండి 6 కోట్లు మాత్రమే. 1984–85లో 871 లక్షలు వస్తే 1985-86 లో రు. 968 లక్షల ఆదాయం వచ్చింది. ఆదాయం పెరుగుతున్నదని చెప్పడానికి నా దగ్గర ఫిగర్స్ వున్నాయి. 1984–85లో యాక్చ్యువల్ రిసీప్ట్స్‌రు 39కోట్లు 1985–86లో 51రు కోట్లు 1986-87లో రు. 23 కోట్లు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఇప్పుడు జనవరి వరకూరు 53కోట్ల వరకూ రావడం జరిగిందని మనవిచేస్తున్నాను.

## Articles Prepared by Trainees by I.T.Is.

282—

*3763—Q.—Sarvasri J. Venkaiah (Allur) and P. Ramaiah (Nidumolu) :— Will the Minister for youth Services, Sports, Technical Education be pleased to state;

(a) whether it is a fact that in private I.T.Is. several articles are being made by the lecturers and students during the course of the training and that they are sold in the market;

(b) if so, whether any articles are made by the trainees in the Govt. Polytechnics and I.T Is; and

(c) if so, the value of the articles made in 1984-85 and to whom they were sold ?

సాంకేతిక విద్యాశాఖామంత్రి (శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు) :—

ఎ) అవునండి

బి) అవునండీ. పారిశ్రామిక శిక్షణా సంస్థలకు సంబంధించినంతవరకు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో మాత్రం శిక్షణ పొందేవిద్యార్థు లెవరూ శిక్షణ పొందేటప్పుడు సొంతం పూర్తి చేసిన వస్తువులను తయారు చేయలేదు.

సి) పారిశ్రామిక శిక్షణా సంస్థలకు సంబంధించి, 1984-85లో 75 వేల 1 వంద, 77 రూపాయల 68 పైసలు విలువచేసే వస్తువుల తయారయ్యాయి. 1 వేయి, 9వందల, 2 రూపాయల 28 పైసలు విలువ చేసే వస్తువులు సిబ్బందికి అమ్మడయ్యాయి. 12వేల, 2వందల 42 రూపాయల 1 పైసా విలువచేసే వస్తువులను కార్యాలయ పనినిమిత్తం సంస్థలోనే వినియోగించడం జరిగింది. మిగతా 61వేల, 33రూపాయల, 39 పైసలు విలువ చేసే వస్తువులు అమ్మకానికి వున్నాయి.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో శిక్షణపొందే విద్యార్థులు తయారు చేసిన నమూనాలకు చిత్తుకు వుండే విలువ తప్ప మరెటువంటి విలువ ఉండదు. ఈ చిత్తును కొద్ది సంవత్సరాలు ఉంచిన పిమ్మట బహిరంగ వేలంలో అమ్ముతారు.

శ్రీ పి. రామయ్య :— మంత్రిగారికి తెలుసో తెలియదోకాని ప్రైవేటు ఐ.టి.ఐ లలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులను అమ్మి ఆ ఇనిస్టిట్యూషన్స్‌ను బాగా అభివృద్ధి చేసుకొంటున్నారు. కాని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో, ఐ.టి.ఐ లలో తయారు అయ్యే వస్తువులను ఇన్‌స్ట్రక్టర్స్, బజార్లలో అమ్ముకొంటున్నారు. వారి ఇళ్లకు పట్టుకెళ్ళుతున్నారు. స్పెసిఫిక్‌గా చెప్పమంటే చెపుతాను. ఏలూరులోని ప్రైవేటు సంస్థ అయిన సెయింట్ జేవియర్స్ ఐ.టిఐ.లో తయారయ్యే వస్తువులను వారు అమ్ముకొని సంస్థను బాగా అభివృద్ధి చేస్తున్నారు. కాని సత్రంపేటలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో తయారయ్యే వస్తువులను అక్కడి ఇన్‌స్ట్రక్టర్స్ బాజార్లలో అమ్ముకొంటున్నారు, వారి ఇళ్ళకు పట్టుకెడు 9.00 a.m.

తున్నారు తప్ప దానివల్ల పాలిటెక్నిక్‌కు ఆదాయం రావడంలేదు. దీనిగురించి మంత్రిగారు ఏమి చెపుతారు?

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు :— ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో తయారయ్యే వస్తువులకు మార్కెట్లో విలువ వుండదు. వాటిని ఓత్తు క్రింద జమకట్టి వేలం వేయడం జరుగుతుంది. అయితే ప్రైవేటు సంస్థలలో ఎక్స్‌ట్రా టైం పనిచేసి వస్తువులను తయారు చేసి వాటిని మార్కెట్లో అమ్మడం జరుగుతోంది. అల్లాగే ప్రభుత్వ సంస్థలలో కూడా కొన్ని వస్తువులు తయారుచేసి మార్కెట్లో అమ్మడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— ఐ.టి.ఐ లలో ట్రెయినింగ్ పీరియడ్‌లో తయారుచేసే వస్తువుల వివరాలను 1984—85 వ సంవత్సరానికి సంబధించే ఇవ్వడం జరిగింది. నేను మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే వరంగల్‌లోని ఐ.టి ఐ.లో ప్రతి సంవత్సరం దాదాపు కొన్నివేల రూపాయల వలువచేసే వస్తువులు తయారవుతోంటే అక్కడి ప్రిన్సిపాల్, మరికొంతమంది డైరెక్టర్స్‌తో కుమ్మక్కయి వస్తువుల ధరను అతి తక్కువగా చూపి వేలంలో కొనడం జరుగుతోంది. వేలం అయిపోయిన తరువాత బోర్డుపైన వేయడం జరుగుతోంది. వేలం జరిగే విషయం కనీసం స్టాఫ్‌కు కూడా తెలియదు. అందువల్ల దీనిగురించి ఒక కమిటీని ఏర్పాటుచేసి విచారణ జరిపిస్తారా? ఈ మార్చినెలలో దాదాపు 2లక్షల రూపాయల బడ్జెట్‌ను దొంగ బిల్లులువేసి కాజేయడం జరిగింది. దీనిగురించి విచారణ జరిపించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ సి హెచ్. అయ్యన్నపాత్రుడు :— ఈ ప్రశ్న 1984—85కు సంబంధించింది. ఆ సంవత్సరం మొత్తం 75వేల రూపాయల విలువచేసే వస్తువులను తయారు చేయడం జరిగింది. వేలం వేసేటప్పుడు నోటీసు బోర్డులో ప్రకటన పెట్టడం జరుగుతుంది. అలా జరగలేదని స్పెసిఫిక్ కేసెస్ చెపితే తప్పక విచారణ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రైవేటు విద్యాసంస్థలలో తయారుచేసే వస్తువులను వారు అమ్ముకొంటున్నారు. దానివల్ల వారికి డబ్బులు వస్తున్నాయి. కాని ప్రభుత్వ సంస్థలలో తయారయ్యే వస్తువులను ఓత్తుక్రింద వేలం వేస్తున్నారని మంత్రిగారు అన్నారు. ఇది ఏమిటి అంటే ప్రైవేటు ఇనిస్టిట్యూషన్స్‌లో ఓవర్ టైం పనిచేసి తయారు చేసిన వస్తువులను వేలం వేస్తున్నారని అంటున్నారు. ఓవర్ టైం పనిచేస్తే ఎక్కువ ఉత్పత్తి అవుతుందేమో కాని మామూలు సమయంలో ప్రభుత్వ సంస్థలలోనూ, ప్రైవేటు సంస్థలలోనూ తయారయ్యే వస్తువుల నాణ్యతలో భేదం ఎందుకు వుండాలి ?

మిస్టర్ స్పీకర్ :— ఓవర్ టైం పనిచేయనంత మాత్రాన నాణ్యత తగ్గదుకదా ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నాణ్యత ఎలా తగ్గుతుంది ? దీనిని పరిశీలించి బాగుచేయవలసినదిపోయి ప్రైవేటు సంస్థలలో తయారయ్యే వస్తువులు బాగున్నాయి ప్రభుత్వ సంస్థలలో తయారయ్యే వస్తువులు పనికిరావు అని మంత్రిగారు చెప్పే పద్ధతి ఏమిటి ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :— బయట అమ్ముకోవడానికి ట్రెయినింగ్ పీరియడ్‌లో వస్తువులు తయారుచేయవలసిన అవసరం లేదు. కేవలం విద్యార్థులు నేర్చుకోవడానికే తయారుచేయడం జరుగుతోంది.

## Demolition of water Tank at Sanathnagar

**283**—

*3623-Q.—Sri **Ch.** Vidyasagar Rao and A. Narendra (Himayatnagar) :— Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that 10 lakhs worth of 910 K.L. capactiy water tank at Sanathnagar, Hyderabad has been dismantled;

(b) if so, the reasons therefor;

(c) whether any compensation is claimed from the Government of India, if so, the amount thereof; and

(d) whether any new reservoir is constructed in its place if so, the details thereof ?

మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) :—

ఎ) అవునండీ.

బి) ఈ రిజర్వాయరు నిర్మాణం వల్ల విమానాల రాకపోకలకు ప్రమాదకరంగా ఉన్నదని పౌర విమానయాన శాఖవారు అభ్యంతరం తెలియజేశారు. అందువల్ల ఆ రిజర్వాయరును పడగొట్టడానికి ప్రభుత్వం 19-7-1985 తేదీ మునిసిపలు పరిపాలన శాఖ ఎం.ఎస్. నెం 346 జి.ఓలో ఉత్తరువులు జారీ చేసింది.

సి) నష్టపరిహారాన్ని క్లెయిము చేసే విషయాన్ని పరిశీలించడం జరిగింది. ఆ విషయాన్ని విడిగా పరిశీలించాలని నిర్ణయించడమైంది. ఆ విషయం పరిశీలనలో ఉంది.

డి) లేదండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఈ కట్టడం విమానాల రాకపోకలకు అడ్డుగా వుందని కట్టడం ప్రారంభించేటప్పుడు విమానాశ్రయం అధికారులు అభ్యంతరం తెలిపారా లేక కట్టడం పూర్తి అయ్యాక తెలిపారా? ఇక రెండవ విషయం ఏమిటంటే ఈ ట్యాంకుకంటే ఎత్తయిన బిల్డింగ్స్ ట్యాంకుప్రక్కనే ఉన్నాయి. ఈ విషయం మీ దృష్టికి వచ్చిందా? ఇకపోతే ఈ ట్యాంకును పడగొట్టేముందు ప్రత్యామ్నాయంగా మరొక ట్యాంకు నిర్మాణం చేయడానికిగాను కంపెన్సేషన్ చెల్లించే విషయం ఎందుకు ఆలోచించలేదు?

శ్రీ కె. కళావెంకటరావు :— అక్కడ రిజర్వాయరు కట్టాలనే నిర్ణయం 1980లో తీసుకోవడం జరిగింది. నిర్మాణం ప్రారంభమైన రెండు సంవత్సరాల తరువాత అంటే 1982 లో ఎయిర్ పోర్ట్ అథారిటీస్‌నుంచి 'నో అబ్జక్షన్ సర్టిఫికేట్' తీసుకోవాలని యం. సి. హెచ్. కు లెటర్ వ్రాయడం జరిగింది. అందువల్ల వర్క్‌ను అంతటితో ఆపివేయడం జరిగింది. ఇకబ్యాంక్ పడగొట్టినందువల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లగురించి అడిగారు. 30 వేల జనాభాతో కూడిన సనత్‌నగర్ ప్రాంతానికి హై ప్రెషర్ వచ్చేదగ్గర నుంచి కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఇది వేసవికాలం కాబట్టి వెంటనే సిటీ సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకొంటారా? ఇక కంపెన్సేషన్ పే చేయడానికి మీరు తీసుకొన్న చర్యలేమిటి? కంపెన్సేషన్ లేకుండా ట్యాంకును కూలగొట్టడం ఏమిటి? ట్యాంకుకు 10 లక్షల రూపాయలు ఖర్చయింది. అలాంటప్పుడు కంపెన్సేషన్ క్లెయిమ్‌చేస్తారా?

శ్రీ కె. కళా వెంకటరావు :— మనకు నోటీసువచ్చేనాటికి 2లక్షల75 వేల 422 రూపాయలు కన్‌స్ట్రక్షన్ కోసం ఖర్చు అయింది. డిమాలిషన్‌కోసం దాదాపు 1 లక్ష4 వేల 409 రూపాయలు ఖర్చు అయింది. ఇంతలో మనం ఇంటర్నేషనల్ ఏయిర్‌పోర్ట్ కావాలని ప్రెషర్ చేయడంవల్ల దీనిని క్లియర్ చేస్తే బాగుంటుందని అన్నారు. ఇంటర్నేషనల్ ఫ్లయిట్స్ వచ్చినప్పుడు దీనివల్ల ఏమైనాప్రమాదం జరిగితే మనం మిలియన్ డాలర్స్ చెల్లించవలసిఉంటుంది కాబట్టి త్వరలోనే డిమాలిష్ చేయాలని వారు తెచ్చిన ప్రెషర్‌వల్ల కంపెన్సేషన్‌కోసం నెగోషియేషన్స్ పెండింగులో వుండగానే డిమాలిష్ చేయవలసివచ్చింది.

శ్రీ ఎ. నరేంద్ర :— 10 లక్షల రూపాయలు పెట్టి ఆ టాంకును కట్టడం జరిగింది. ఒక లక్ష చిల్లర పెట్టి దానిని కూలగొట్టడం జరిగింది. అసలు దానిని మునిసిపల్ కార్పొరేషను పర్మిషను లేకుండా ఎయిర్ పోర్టువారి పర్మిషను లేకుండా ఎట్లాగ కట్టారు? ఆ ప్రక్కన దానికన్నా పెద్దభవనాలు ఉన్నాయి. అవి కూలగొట్టకుండా దానిని ఎందుకు కూలగొట్టవలసిన అవసరం వచ్చింది?

మిస్టర్ స్పీకర్ :— ఆ డెసిషను తీసుకున్నప్పుడు ఈ ప్రభుత్వం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:— అధ్యక్షా, మీరు మా రెస్క్యూకురావాలి. అది మాకుతెలుసు. అసలు పర్మిషను లేకుండా ఎందుకు కట్టారు? ఇప్పుడు కూలగొట్టడానికి కారణమేమిటి?

మిస్టర్ స్పీకరు :— ఇంటర్నేనవల్ ఎయిర్ పోర్టు మనం క్లెయిమ్ చేస్తున్నాము కనుక కంపెన్‌సేషను మొదలైనవన్నీ ఉత్పన్నంచేసుకుంటే అది రాకుండా పోతుందనే విషయం దృష్టిలో పెట్టుకొని చేసారు.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆ లొకాలిటీ కోసం దానిని కట్టడం జరిగి ది. దానికి రు. 10 లక్షలు అయింది. దానిని కూలగొట్టారు.

మిస్టర్ స్పీకర్ :— కంపెన్‌సేషను విషయం పరిశీలనలో ఉందని చెప్పారు.

శ్రీ ఎ. నరేంద్ర : — రేపు ఎవరైనా వచ్చి ఆసెంబ్లీ బిల్డింగు కూలగొడతారు, మనం ఊరుకుంటామా? అయిపోయింది, అయిపోయిందని అనుకుంటామా? ఆ వాటరు ట్యాంకు కనస్ట్రక్షనుకు 10 లక్షల రూపాయలు ఖర్చుచేసారు. దానిని కూలగొట్టడానికి లక్ష రూపాయలు అయింది. దానిని ఎప్పుడు కూలగొట్టారు?

శ్రీ కె. కళా వెంకట్రావు :— రు. 10 లక్షలు అని అంటున్నారు. కాదు. దాని ఎస్టిమేటెడ్ కాస్టు 4.6 లక్షల రూపాయలు వారు అబ్జక్షను తెలియజేసేప్పటికి 2,75,422 రూపాయలు పే చేయడం జరిగింది. అబ్జక్షను తెలియజేసేప్పటికి వర్కు ప్రారంభించడం జరిగిందని మనవిచేస్తున్నాను. దాని కనస్ట్రక్షను ప్రారంభించిన రెండు సంవత్సరాల తరువాత ఎయిర్‌పోర్టు అథారిటీస్ అబ్జక్షను చేసారు. కంపెన్‌సేషను విషయం మనవిచేస్తాను. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావాలని అడుగుతున్నాము. సెంట్రల్ స్టేట్ గవర్నమెంట్సు రిలేషన్సు అవసరం. ఆర్డినన్సు ఫ్యాక్టరీ దగ్గర కాని ఇతర డిఫెన్సు లేబొరేటరీస్ దగ్గర కాని రు.2.5 కోట్లు వాటరు వర్క్సుకు మనం వారికి ఇవ్వవలసి ఉన్నప్పుడు మీరు పే చేయండని అంటే వారు రు. 2.5 కోట్లు పే చేసారు. అటువంటి రిలేషన్సు వారితోఏర్పాటు చేసుకోనడం మంచిదనే ఉద్దేశంతో, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు తొందరగా రావాలనే ఉద్దేశంతో. మనం కంపెన్‌సేషను గురించి ఎక్కువగా ప్రెస్ చేయలేదు. అది ఆ నెగోషియేషన్సులో పెట్టలేదని మనవిచేస్తున్నాను.

## Sale of Tank bed Lands

284-

*3933-Q –Sri M. Gopalakrishna (Kakinada) :— Will the Minister for Revenue be pleased to state;

(a) whether it is a fact that the Government have decided to auction the tank bed lands in the state; and

(b) whether the Government consider to retain them as irrigation sources ?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి) :—

(ఎ) లేదండీ.

(బి) అవునండీ.

శ్రీ ఎమ్. గోపాల కృష్ణ :— మంత్రిగారు సమాధానం చెబుతూ వేలం వేసే ఉద్దేశం లేదని అన్నారు, కాని నెల్లూరులో డిశంబరు18వ తేదన మంత్రిగారు ఒకఫంక్షనుతో చెప్పారు. అది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చింది.

"The state Government had not issued any orders evicting the farmers cultivating the tank bed according to Sri Nallapureddi Srinivasul Reddy. More over, the Government had permitted to leasiug out of the lands to be cultivated, he added."

ఈ స్టేట్‌మెంటును బట్టి స్వార్థపరులైన చాలామంది రైతులు ట్యాంకుబెడ్స్‌ను ఆక్యుపై చేయాలని ప్రయత్నం చేస్తున్నారు, మేజర్ ఇరిగేషనుమీద కాన్‌స్ట్రెన్‌ట్రేట్ చేస్తూఇటువంటి చిన్న ట్యాంక్సును అశ్రద్ధ చేయడంవల్ల ఈనాడు మనం ఎస్యూర్డు వాటరు సప్లయి 35% ఇస్తున్నాము. మద్రాసులో 65% ఎస్యూర్డు వాటరు సప్లయి ఇవ్వగలుగుతున్నారు. అందుచేత ప్రభుత్వం నిర్దిష్టమైన ఆలోచనచేసి ట్యాంకు బెడ్సును కాపాడడానికి ప్రయత్నం చేస్తుందా? మినిస్టరుగారు పేపరులో వచ్చిన స్టేట్‌మెంటు రాంగ్ అయితే రాంగ్ అని స్టేట్‌మెంటు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ట్యాంకు బెడ్‌లో ఉన్న లాండ్సు వారికి పట్టాలు ఇస్తామని కాని ఏక్‌సాల్ లీసు ఇస్తామని కాని నేను చెప్పలేదు. ఎబౌ ఫుల్ ట్యాంకు లెవల్ ఉంటే, అవి పేదవారు సాగుచేస్తూ ఉంటే, అర్హులైనవారు అయితే వారికి ఏక్‌సాల్ లీజు ఇమ్మని చెప్పాము. ట్యాంకు బెడ్ లాండ్సుకు ఇమ్మని చెప్పలేదు. ట్యాంకు బెడ్ లాండ్సుకు ప్రొహిబిషను ఉన్నా మమ్ములను ఎవిక్టు చేయవద్దు, మేము

బాలా కాలంనుంచి సాగు చేసుకొంటున్నాము అని చాలా రిప్రజంటేషన్సు రావడంవల్ల అంతకుముందునుంచి సాగు చేసుకొంటున్న వారిని ఎవిక్టు చేయవద్దని చెప్పడం జరిగింది. ఇకమీదట టాంకు బెడ్‌లో ఆక్రమణలు చేయనద్దని కూడా చెప్పడం జరిగింది. ఇది స్పష్టమైన విషయం.

డా. ఐ.ఎస్. రాజు (కొత్తపేట) :— మొత్తం రాష్ట్రంలోని చెరువులను, లోతట్టు ప్రాంతాలను ఐడెంటిఫైచేసి వాటిని భవిష్యత్తులో ప్రొటెక్టు చేయడానికి ఏమైన చర్యలు తీసుకుంటారా? ఇప్పటికే ఈ చెరువులను, లోతట్టు ప్రాంతాలను చాలామంది అక్రమంగా ఆక్రమణచేసారు. వారిని తొలగించడానికి ఏమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— ఇప్పుడు చాలాచోట్ల 30, 40, 50 సంవత్సరాలనుంచి ట్యాంకు బెడ్సులో సాగు చేసుకొనడం జరుగుతున్నది. ఇప్పుడు ఒకేసారి ఎవిక్టు చేయడం అంటే మంచికాదు. పేదవారు సాగుచేసుకొంటున్నారు. అయకట్టుదారులకు ఇబ్బంది లేకుండా చూస్తూ వీలైనంతవరకు పాతవారిని ఎవిక్టు చేయకుండా చూస్తూ కొత్తగా ఎన్‌క్రోచ్‌మెంట్సు ట్యాంకు బెడ్‌లో లేకుండా చూసుకొనడం మంచిది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) :— ట్యాంకు బెడ్సులో ఎటా ట్యాంకు బెడ్స్ లాండు అంటే కల్టివేషను చేసేప్పుడు నిర్దిష్టమైన సూత్రాలు లేకపోతే నష్టం. కల్టివేషను చేసేకొలది సిల్టు ఎక్కువఅయి కట్టప్రవాహం దాటిపోతుంది. అందువల్ల ట్యాంకుబెడ్సులో కల్టివేషను పనికిరాదని మీరు నిర్దిష్టంగా ఒక జి.ఓ తీయాలి. లేకపోతే చాలాఇబ్బంది కరంగా ఉంటుంది.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—19-8-1983వ తేదీన ఒక జి.ఓ.ఇష్యూ చేసారు. ట్యాంకు బెడ్సులో ఎలియనేషన్సు కాని ఎసైన్‌మెంట్సు కాని లీజు కాని ప్రొహిబిట్ చేస్తూ ఇష్యూ చేసారు. తరువాత కొన్ని రిప్రజంటేషన్సు, వచ్చాయి. ఎప్పటినుంచో సాగు చేసుకునే వారిని తొలగించవద్దని రిప్రజెంటేషన్సు రావడంవల్ల మరల 26-5-1984వ తేదీన దానిని క్లారిఫై చేస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఇంతకుముందు ఉన్నవారిని ఎవిక్టు చేయవద్దు. భవిష్యత్తులో కొత్తగా ఎన్‌క్రోచ్‌మెంట్సు లేకుండా చూడాలని ఆదేశాలివ్వడం జరిగింది. పేదవారు ఎంతోమంది సాగుచేసుకొంటున్నారు. వారిని ఒకేసారి ఎవిక్టుచేయడం మంచిది కాదని ఉత్తర్వులు జారీచేసి భవిష్యత్తులో ఎంక్రోచ్‌మెంట్సు ట్యాంకు బెడ్‌లో లేకుండా చేయాలని చెప్పడం జరిగింది. ఫుల్ ట్యాంకు లెవెల్‌కు పైన ఉంటే ఆక్షేపణ లెదుకనుకవేక్‌సాల్ లీజు ఇవ్వాలని ఆదేశాలు జారీచేయడం జరిగింది.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— మంత్రిగారు చెప్పినటువంటి సమాధానం సరైనది. మెట్ట ప్రాంతంలో 30 సంవత్సరాలనుంచి కబ్జా ఉన్నవారికి, పేదవారికి, భూములులేనివారికి పట్టాలు ఇచ్చి రక్షించడం సరైనది. ఈ రాష్ట్రంలో

ఎక్కడెక్కడ కబ్జాలో ఉన్నారో వారందరికీ పట్టాలు ఇచ్చారా? ఇవ్వకపోతే ఇవ్వడానికి ఆలోచిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— ట్యాంకు బెడ్‌లో ఉండి విత్ ఇన్ ది ఎఫ్. టి. ఎల్ ఉండేవి లీజులు కాని పట్టాలు కానివ్వరు. ఎబౌ ఫుల్ ట్యాంకు ఉండేవి-మునక లేనటువంటి, ఎగువ భాగంలో ఉండే భూమి సాగులో ఉంటే వారికి లీజుఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికే సాగులో ఉంటే ఆ రకంగా ఉత్తర్వులు జారీచేయడం జరిగింది.

## Takeover of Private Buses on Hire

285—

*3845(T)-Q.—Sarvasri Mohd. Jani, (Guntur-I) R. chenga-Reddy (Nagari), P. Chandra Sekhar ( Mahaboob Nagar ), J.venkaiah, N.Raghava Reddy, P. Venkatapathi. (Sattenapalli). and A. Lakshminarayana:— Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

(a) Whether it is a fact that APS RTC have taken over the Private buses on hire;

(b) if so, the charges agreed by the Corporation to be paid to the bus owners; and

(c) the number of buses taken over together with the names of the owners?

రవాణా, రోడ్లు, భవనాలశాఖమంత్రి శ్రీ కె.జానారెడ్డి :—

(ఎ) అవునండీ

(బి) అద్దె పథకం క్రింద ప్రయివేటు బస్సుల యజమానులకు చెల్లించవలసిన టారిఫ్ వివరాలు ఇలా ఉన్నాయి :—

(ఎ) తక్కువ దూరం రూట్లు :—

నగర, పట్టణ, గ్రామ మార్గాలలో నడపడానికి ప్రయివేటు బస్సుల అద్దె కిలోమీటరు ఒక్కంటికి రూ. 2.40/-లు

(బి) ఎక్కువ దూరం రూట్లు :—

| | | నిర్ణీత ధర | మార్పుచెందే ధర |
|---|---|---|---|
| | | | కి.మీ.కు |
| (i) | లగ్జరీ బస్సులు రోజుకు | రూ. 305/- | రూ. 2.10 |
| | | | కి.మీ.కు |
| (ii) | సెమి లగ్జరీ/ ఎక్స్‌ప్రెస్ బస్సులురోజుకు | రూ.265/- | రూ. 2.00 |

(సి) సమాధానం సభా సమక్షంలో ఉంచడం జరిగింది.

Statement Showing the Details of Luxury Buses Hired by Andhra Pradesh State Road Transport Corporation on Long Distance Routes.

| Sl.No. | Bus No. | Name of the Owner |
|---|---|---|
| 1. | AEK 4999 | D. Samasiva Rao |
| 2. | AEK 5999 | M. Suryanarayana |
| 3. | AEK 8595 | M.V. Murali Krishna |
| 4. | AEK 5699 | M. Suryanarayana |
| 5. | AEK 7279 | P. Krishna Rao |
| 6. | AEK 7579 | P. Appa Rao |
| 7. | AEK 5959 | V. Murali Krishna |
| 8. | AEK 199 | M. Amaravathi |
| 9. | AEK 4567 | M. Ramachander Rao |
| 10 | AEK 5144 | K. Ranga Rao |
| 11. | AEK 4266 | V.V. Satyanarayana |
| 12. | AEK 4797 | Y. Vijaya Laxmi |
| 13. | AEK 5400 | T. Jaganmohan Rao |
| 14. | AEK 3339 | Ch. Purnachander Rao |
| 15, | ATS 9000 | K. Venkaiah |
| 16, | AEK 3636 | G. Rajeshwar Rao |
| 17. | AEK 3535 | V. Mahesh |

| Sl.No. | Bus No. | Name of the Owner |
|---|---|---|
| 18. | AEK 6067 | K. Venkaiah |
| 19. | ABK 5400 | K S.R. Swamy |
| 20. | ATS 5455 | P.V. Venkateswara Rao |
| 21. | AHK 3535 | Y.G. Babu |
| 22 | AEK 6999 | V. Venkata Ratnam |
| 23. | AEK 9361 | N. Mastan Rao |
| 24. | ADK 5455 | T. Gopal Rao |
| 25. | ATK 4199 | Ch.D. Prasad |
| 26. | AHK 1989 | K G. Rama Rao |
| 27. | ATR 3259 | K. Venkaiah |
| 28. | AEK 5659 | V. Narayana Rao |
| 29. | AEK 9198 | K. Gangadhar Rao |
| 30. | AEK 9195 | T Jayalaxmi |
| 31. | ATS 5699 | M. Suryanarayana |
| 32. | AHK 257 | S.T. Krishna |
| 33. | TML 9092 | V. Bhaskara Rao |
| 34. | AEK 9090 | T. Jagadish Babu |
| 35. | AEK 4399 | K.H B.R. Prasad |
| 36. | ATS 7099 | A. Prasad |
| 37. | ADB 9899 | M. Ramachander Rao |
| 38. | AEK 9396 | G.V. Venkateswar Rao |
| 39. | AML 9148 | G. Laxman Babu |
| 40. | ATS 7799 | T. Kamala Kumari |
| 41. | AAC 6755 | C, Jayarama Naidu |
| 42. | AEK 2728 | K. Venkaiah |
| 43 | ABK 7099 | V. Madhusudhan Raa |
| 44. | TMF 5776 | M. Nagamani |
| 45. | TML 9022 | K. Vijaya Kumari |
| 46. | AEK 9005 | Smt. V. Nirmala |
| 47. | AAA 8888 | K. Srinivasa Rao |
| 48. | AHK 3299 | K.Suryanarayana |

| Sl.No. | Bus No. | Name of the Owner |
|---|---|---|
| 49. | ATS 8929 | Ch. Nagabhushanam |
| 50. | TMN 8915 | V. Yogeshwar Rao |
| 51. | ATW 5699 | M. Suryanarayana |
| 52. | AEK 1389 | D. Nageshwar Rao |
| 53. | ATS 5144 | K. Chalapathi Rao |
| 54. | ABK 7799 | T. Venkateswara Rao |
| 55. | ATS 7009 | A. Hymavathi |
| 56. | ABK 8979 | M. Nageswara Rao |
| 57. | ABT 2345 | P.V. Subba Rao |
| 58. | ABK 6179 | M.V.G. Moinuddin |
| 59. | AEK 8969 | A. Venkateswara Rao |
| 60. | ABK 9811 | M.L. Manoharam |
| 61. | ABK 5144 | K. Chalapathi Rao |
| 62. | ABK 8546 | V. K.Mohan Rao |
| 63. | ABK 199 | M. Amaravathi |
| 64. | AEK 9369 | Ch. Purnachander Rao |
| 65. | AEK 1899 | Ch. Purnachander Rao |
| 66. | ADM 8595 | M. Ramachander Rao |
| 67. | ADK 7379 | M. Parda Sarathi |
| 68. | TML 9147 | A. Gopinath |
| 69. | TML 9166 | M. Gopala Rao |
| 70. | TML 9141 | K. V. Anjaneyulu |
| 71. | ADG 9969 | N. Ashok |
| 72. | ADG 9555 | T. Subba Rao |
| 73. | ATG 199 | A. Venkateshwarlu |
| 74. | ADG 9199 | M. Kanakamma |
| 75. | ATG 1695 | M. Nageshwar Rao |
| 76. | ADF 7209 | M.Manohar |
| 77. | ADG 9699 | V. Bangaraiah |
| 78. | ATS 8096 | V. Shivanath |
| 79. | ATS 8888 | V. Ashok babu |

| Sl.No. | Bus No. | Name of the Owner |
|---|---|---|
| 80. | AEK 4789 | D. Subba Rao |
| 81. | ATK 6789 | M. Ramakrishna |
| 82. | ABK 8456 | V. K. Mohan Rao |
| 83. | ADM 7986 | V. V. Ratnakar |
| 84. | AEK 1989 | K. Mastan Rao |
| 85. | ATT 4779 | P. Rama Rao |
| 86. | ABK 5699 | M. Ram Mohan Rao |
| 87. | ATK 8283 | Smt. P. Suvaschalamba |
| 88. | ATK 8978 | M. Nageshwar Rao |
| 89. | ATK 8226 | C. Suseela |
| 90. | ATK 8879 | Smt. Jevunnisa |
| 91. | ATK 8977 | M. V. S. R. Prasad |
| 92. | ABU 8179 | A. Purna chander Rao |
| 93. | ATK 5699 | M. Durga Prasad |
| 94. | ATS 8892 | G. Narsimha Rao |
| 95. | ADM 6179 | Md. Basha |
| 96. | ATK 7722 | P. Benerji Babu |
| 97. | ATS 8576 | V. Suryanarayana |
| 98. | ABK 8011 | K. Venkaiah |
| 99. | ADM 9968 | M. V. Murali Krishna |
| 100. | ADM 5934 | M. R. S. M. Laxmi |
| 101. | ATK 5659 | V. Narayan Rao |
| 102. | ABP 2599 | V. Vasundhara |
| 103. | ADC 3333 | M. Lokanadha Niadu |
| 104. | TML 5999 | M. L. Naidu |
| 105. | TML 9295 | K. Senthivelan |
| 106. | TML 9210 | R. Krishna Swamy. |

శ్రీ మహమ్మద్ జానీ:— ప్రైవేటు బస్సులు తీసుకోవడంవల్ల కార్పొరేషనుకు నష్టం వస్తున్నది. కావాలని కొంతమందికి లాభం చేయడానికి పయివేటు బస్సులు తీసుకోవడం జరిగింది. ఈ బస్సుల్లో అవినీతి విపరీతంగా జరుగుతున్నది. ఒక బస్సులో డ్రయివర్ ఉంటాడు, కండక్టరు ఉండడు. ఆర్టీసీలో ఉండే అధికారులతో కుమ్మక్కయి 45 బస్సు కెపాసిటీ ఉంటే 20 మందిని ఎక్కించుకుని 45 అని వ్రాస్తున్నారు. ఈవిధంగా కార్పొరేషనుకు నష్టం వస్తున్నది. టికెట్లు ప్రయివేటు ఏజంట్ల ద్వారా కమీషన్ ఇచ్చి అమ్మిస్తున్నారు. దానిని రద్దు చేస్తే, ఆర్టీసీ కండక్టర్లను పెడితే ఆ ఇచ్చే ఆరేడు వందల రూపాయలు కార్పొరేషనుకే వస్తుంది. ఈ విధానం లోపభూయిష్టంగా ఉందికనుక రద్దు చేసి ఆర్టీసి బస్సులను ప్రవేశ పెడతారా?

శ్రీ.కె. జానారెడ్డి :— సి. ప్రశ్నకు సంబంధించిన జవాబు టేబల్‌పైన ఉంచబడింది. ఈ విధానం లోపభూయిష్టం అయిందని అనడం వాస్తవం కాదు-సత్యదూరమైనది. ఈ విధానంవల్ల కార్పొరేషనుకుచాలా లాభం, ప్రజలకు సౌకర్యం ఉన్నటువంటి విషయం గౌరవసభ్యులు గమనించాలి. దానిమీద ఫిబ్రవరిలో లక్షా యభై ఏడు వేల రూపాయలు కార్పొరేషనుకు లాభం వచ్చింది. అందులో అవినీతి జరుగుతున్నదంటే-అవినీతికి ఆస్కారం లేదు. ప్రయివేటు, కార్పొరేషను బస్సులకు తేడా లేదు. అద్దెకు తీసుకున్నాము తప్ప ఆర్టీసీ బస్సుల రాగానే ఇవి నడుస్తున్నాయి. వారితో కుమ్మక్కయ్యే అవకాశం లేదు. కుమ్మక్కంటే ఉన్న ఆర్టసీ బస్సులకు కూడ ఈ అవకాశం ఉంటుంది. ఏజంట్సు మూలంగా లాభం పొందడానికి పెట్టడం జరిగింది. నష్టపడటానికి కాదు. ఒకొక్క బస్సు ఒకొక్క రూటులో నారాయణగూడ, హిమాయత్‌నగర్ వంటి చోట్ల నుంచి పోతున్నాయి. అక్కడ ఉన్న ఏజంట్సు ఆ ప్రాంతంలోని ప్రజలకు బస్సుల విషయం తెలియజేసి ముందుగా టిక్కట్సు అమ్మడంవల్ల వారికి ఉపాధి కల్పించడం జరుగుతున్నది. ఇందులో కార్పొరేషనుకు లాభమేగానీ నష్టంలేదు.

శ్రీ మహమ్మద్ జానీ :— నేను ఎప్పుడు ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేస్తున్నాను-నాకుబాగా తెలుసు. అవినీతి జరుగుతున్నది-కావాలంటే రేపు ఉదాహరణలతో సహా చెవుతాను. 20 మందిని ఎక్కించుకుని 40 మంది అని వ్రాయడం జరుగుతున్నది. నేను ఈ విషయంలో మంత్రికి ఒక లెటర్ వ్రాయడంకూడా జరిగింది. ఆర్‌టీసీకి నష్టం వస్తున్నదనే విషయాన్ని అక్కడ ఉన్న ఆర్‌టీసీ జనరల్ మేనేజర్లకు కూడా చెప్పాను. ఈ విధంగా జరుగుతున్నాయి-నష్టం వస్తున్నది-సరిచేయండని చెప్పాను. ఏజంట్సువల్ల కూడా నష్టం వస్తున్నది. కనుక ఏజంట్సును రద్దు చేసి ఆర్‌టీసీ అధికారులనే పెట్టండి.

మిస్టర్ స్పీకర్ :— అటువంటిది పరిశీలనలో లేదని చెప్పారు.

శ్రీ కె. జానారెడ్డి :— 20మంది కెపాసిటీ వ్రాయించుకుని 45 మంది తీసుకు పోవడం అనేది ఉండదు. ఈ విధానం పెట్టినందువల్ల కార్పొరేషన్‌ను ఎబాలిష్ చేసే ప్రసక్తి లేదు. కార్పొరేషనుకు అదనంగా బస్సులు అవసరం అయినప్పుడు—కొనాలంటే డబ్బులేదు కాబట్టి ప్రయివేటు బస్సులు అద్దెకు తీసుకోవడం జరుగుతున్నది. ఈ విధానంవల్ల నష్టంలేదు. ప్రయివేటు బస్సులు కూడా నడుస్తాయి. కార్పొరేషనుకు నష్టం లేదు. ఈ విధానంలో-గౌరవ సభ్యులు చెప్పినట్లు కార్పొరేషనుకు నష్టం ఉన్నా ప్రజలకు ఇబ్బంది ఉన్నా-అప్పుడు తీసివేస్తాము. అప్పటి వరకు తీసివేయము

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— మంత్రి లిస్టు టేబిల్ మీద పెట్టారు. తొమ్మిది అంకె ఉన్న బస్సులనే తీసుకున్నారంటే పలుకుబడి ఉన్నవారి బస్సులే తీసుకున్నట్లు అనిపిస్తున్నది. వారి పేర్లు ఎందుకు తెలుపలేదు-చెప్పాలి. గ్రామాలకు లింక్ సర్వీసులు ఉండేవి-అవి రద్దుచేశారు. ఈ విధంగా ప్రయివేటు బస్సులు తీసుకుని లింక్ సర్వీసులు నడుపుతారా?

శ్రీ కె. జానారెడ్డి :— వారు పెట్టుబడిదారులో పలుకుబడి ఉన్నవారో అటువంటి డేటా సేకరించవలసిన అవసరం లేదు. ప్రభుత్వానికి బస్సులు అవసరం ఉన్నాయని ప్రకటించాము. ఫిట్‌గా ఉన్న బస్సులను తీసుకున్నాము. గౌరవ సభ్యులు కావాలంటే మరొకసారి ప్రకటన ఇస్తాము-వచ్చిన బస్సులు అన్నీ తీసుకుంటాము. ఈ విధానం 1979లోనే ప్రవేశపెట్టడం జరిగింది. 1979లో ప్రవేశపెట్టి అప్పటినుంచి కొన్ని బస్సులు కొనసాగుతున్న విషయం గౌరవ సభ్యులు గ్రహించాలి. లింక్ సర్వీసులు విత్‌డ్రా చేయడం అంటే అది నా దృష్టికి ఎక్కడో తీసుకురావాలి. రూట్ బాగా లేకపోతే, ఆదాయం సరిగ్గా రాకపోతే తాత్కాలికంగా రద్దు చేసినారు-వెంటనే రెస్టోర్ చేయడం జరుగుతుంది-ప్రజలకు సౌకర్యం అవసరం అనుకుంటే వేయడం జరుగుతుంది, అవి ఎక్కడో నాకుతెలిపితే చర్య తీసుకుంటాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— మంత్రి డబ్బు లేదు కొనడానికి అంటున్నారు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీరు తీసుకుంటున్నారు. వారికి మీకు తేడా ఏమీలేదు. లాభాలువస్తున్నాయి అన్నప్పుడు బస్సులు కొనడానికి అభ్యంతరం ఏమిటి?

9-30 a.m. శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, యిప్పుడు బస్సులు ప్రతి సంవత్సరం కొనడం యెక్కువ చేసినాము. ఇంకా యెన్నివేల బస్సులు కొనినా యీ కార్పొరేషన్‌కు యిబ్బంది లేదు. కాని యివి పెట్టుకున్నందువల్ల యీ బస్సులు కొనకుండా ఉంటామనే సమస్య లేదు. ప్రతి సంవత్సరం సుమారు 2,000, 3000 బస్సులు ప్రజలకు అవసరం అన్న విషయం ఉంటే మేము 1800 బస్సులు కొంటున్నాము. ఇంకో 200, 300 బస్సులు పెంచినా యింకా 1,000 బస్సులు అవసరం ఉంది. అందువల్ల 200, 300 ప్రయివేటు బస్సులు పెట్టుకున్నా యిబ్బందిలేదు. గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను. వీరు యిల్లీగల్‌గా యిల్లిసిట్ ట్రావిల్ చేస్తూ అనేకరకాల యిబ్బందులు పెట్టిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ఆ విధంగా వారు ఇల్లిసిట్‌గా పోవడానికి వీలులేకుండా యిటు ప్రజలకు అవసరంగాను, అటు కార్పొరేషన్‌కు లాభంగా యిన్ని రకాలుగా చేసిన విషయాన్ని గౌరవ సభ్యులు అభినందించాలి. నిజానికి యేమైనా యిబ్బంది ఉంటే నష్టం వుంటే లేక యేదైన దుర్వినియోగం జరిగితే ప్రభుత్వ దృష్టికి తెచ్చి ఆ విధంగా జరగకుండా ఉండడానికి సహకరించాలని కోరుతున్నాని కేవలం అదేదో జరిగిపోయినట్లుగా భావిస్తే సరియైనది కాదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

**Publication By Telugu Academy**

286—

*4319-Q.—Sri P.V. Krishna Rao (Kovvur) :— Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that "Telugu" Academy is failing in publishing several translations which are meant for reading material;

(b) the number of translations pending for printing and when they are expected to be out: and

(c) the reasons for the abnormal delay and the action in the matter ?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు):—

(ఎ) లేదండీ.

(బి) 20 అనువాదాలు పెండింగులో వున్నాయి. వాటి ముద్రణ 1986, జూన్ ఆఖరు నాటికి పూర్తికాగలదని ఆశించడమయింది.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ జె. రత్నపుష్పరాజు (తాడికొండ) :— ఇప్పుడు తెలుగు అకాడమి వారిది ఒక్కొక్క సబ్జెక్టుకు ఒక్కొక్క పుస్తకమే ఉంది. అయితే రిఫరెన్స్ బుక్స్ కొరత కూడా తీవ్రంగా ఉండడం వల్ల ప్రొఫెసర్స్ అంతా దాదాపు 1975 నుంచి యీ తెలుగు అనువాద పుస్తకాలు తయారు చేయాలని సిఫార్స్ చేసిన మాట వాస్తవమేనా అయితే 1975 నుంచి యీనాటివరకు ఆ అనువాదం తయారు కాకుండా ఉన్న మాట వాస్తవమేనా అయితే అందుకు గల కారణాలు యేమిటి?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇప్పుడు 71 అనువాద పుస్తకాలలో 51 పూర్తి అయినాయి. ఇంకా 21 పెండింగులో ఉన్నాయి. ఇప్పుడు దాదాపు 631 పబ్లికేషన్స్‌కు యిచ్చినాము. 514 అండర్ ప్రెపరేషన్‌లో ఉన్నాయి. ఇంటర్మీడియేట్ డిగ్రీ, పి.జి. స్థాయి పుస్తకాలు ప్రెపరేషన్ యెక్కువగా యీ తెలుగు ఎకాడమీ యెక్కువగా చేస్తున్నది. రిఫరెన్స్ బుక్స్ కొన్ని ముఖ్యమైనవి కూడా తయారు చేయడం జరిగింది. ఇంకా వీలు ఉంటే తెలుగు అకాడమి చేయడానికి ప్రయత్నం చేస్తోంది.

## Ready to Eat Food for Primary School Children

287—

*3003-Q.—Sri V. Rambhupal Choudary (Kurnool):— Will the Minister for Education be pleased to state;

(a) whether there is any proposal to introduce ready to eat food (prepared from wheat products) programme for primary School Children on an experimental basis; and

(b) if so, the details thereof?

విద్యాశాఖ మంత్రి (శ్రీ. జి. ముద్దు కృష్ణమనాయుడు) :—

ఎ) లేదండి.

బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ. పి. రాంభూపాల్ చౌదరి :— 1984 - 85లో కర్నూలు జిల్లాలో యీ పథకం ప్రవేశ పెట్టడం జరిగింది. మరి మంత్రిగారు లేదని అంటున్నారు. ఆ పథకాన్ని పూర్తిగా విరమించుకున్నారా ? మరి తిరిగి ఆ పథకాన్ని ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వానికి ఆలోచన ఉందా ?

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు :— 1984 - 85లో దీనిని ప్రవేశ పెట్టిన మాట వాస్తవమే. కాని దీనిని ప్రవేశ పెట్టబోతున్నారా అని ప్రశ్న వేసినారు. అందు వల్ల లేదని చెప్పినాను. 1984 - 85లో యీ మధ్యాహ్న భోజన పథకం ఉంది. కాబట్టి యీ 3 జిల్లాల్లో అంటే కర్నూలూ, వెస్ట్‌గోదావరి, నల్గొండ జిల్లాల్లో ప్రవేశ పెట్టడం జరిగింది. హైదరాబాదు పక్క నాచారంలో ఉండే యీ రెడీ టు యీట్ ఫుడ్ ఫ్యాక్టరీ వారు తయారు చేసినారు. పులిహోర పొంగలి తయారు చేస్తూ వచ్చినారు. ఇప్పుడు యీ మధ్యాహ్న భోజన పథకం రద్దు అయింది. కాబట్టి యీ ప్రశ్నకు తావు లేదు.

## Silt Formation in Godavari River

288—

*2137-Q.—Sarvasri Ch. Ramachandra Rao (Tallarevu) and G. Butchaiah Choudary (Rajahmundry) :— Will the Minister for Major & Medium. Irrigation be pleased to state :

(a) whether the Government are aware of the information of silt at the upstream of the river Godavari due to construction of new barrage across the river at Dowleswaram resulting in reduction of storage capacity of the reservoir and also formation of new islands in the river ; and

(b) If so, the steps contemplated by the Government to avoid this ?

మేజర్ అండ్ మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి (శ్రీ కె ఇ. కృష్ణమూర్తి):—

ఎ. ప్రతి సంవత్సరం వరదలు వచ్చినప్పుడు యిసుక మేటలు వేయడం క్రొత్తగా లంకలు ఏర్పడడం ఉన్నాయి. ఉన్నవి కొట్టుకు పోవడం మామూలే. నది గర్భంలో మెట్ట పల్లాలు యేర్పడడం సహజ ధర్మం. ప్రతి సంవత్సరం నదిలోని లెవెల్స్ తీసుకొని చార్ట్సు తయారు చేసు కోవడం వల్ల యిది విదితం అవుతున్నది. బేరేజ్‌ల నిర్మాణానికి నదిలో ఒండ్రు పేరుకు పోవడానికి యెట్టి సమస్యలేదు. ఎందుచేతనంటె బేరేజ్ పునాదికి ఘట్టానికి మించి నదీ ఘట్టం చేరుకున్న ఒండ్రు సాధారణంగా వరదల తరుణంలోనే కొట్టుకు పోతోంది. బేరేజ్ కేవలం మళ్ళింపు నిర్మాణం మాత్రమే. దీని నిల్వ సామర్థ్యం 2·5 శతకోటి ఘనపుటడుగులు. కనుక మెరక బేరేజ్ పనికి యెట్టి ఆటంకం కల్గించదు.

బి. వరదల తరుణంలో లోతు నదీమార్గం డెల్టా హెడ్ రెగ్యులేటర్స్ వద్ద ఒండ్రు పేరుకు పోవచ్చును, వరదలు తగ్గుముఖం పట్టినప్పుడు సముచితమైన తరుణంలో ఆ హెడ్‌రెగ్యులేటర్ వద్ద గల తూములను పని చేయించడం ద్వారా ఒండ్రును తగ్గించడం జరుగుతోంది. ప్రధానం అయిన కాల్వలలో ఒండ్రును తీసివేయడానికి ఒక్కొక్కప్పుడు డ్రెడ్జర్స్‌ను కూడా ఉపయోగించడం జరుగుతోంది. బేరేజ్ నిర్మాణానికి ముందు యిట్లా జరుగుతోంది.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు :— క్రొత్త బేరేజ్ కట్టిన తర్వాత పాత బేరేజ్ కంటె ఒక మీటరు ఎత్తు కట్టడం జరిగింది. దీనికి కరస్పాన్‌డెంట్‌గా స్టోరేజ్ కెపాసిటీ కూడా పెరిగింది. అయితే యీ బేరేజ్ కట్టిన తర్వాత యీ ఎగువ మేట వేయడం కూడా జరిగింది. దానివల్ల యే విధంగానూ ప్రమాదం లేదని మంత్రిగారు చెబుతున్నారు. రాబోయే 15, 20 సంవత్సరముల నాటికి పెద్ద ప్రమాదం యేర్పడి యీ డెల్టా ప్రాంతం అంత ఎడారిగా అయిపోయే ప్రమాదం ఉంది. దిబ్బ ప్రతి సంవత్సరం కొట్టుకు పోవడం వల్ల లంకలో పంటలు పండిస్తున్నది మనము ప్రతి సంవత్సరం ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్‌లో పోతూఉంటే చూస్తూ ఉంటాము. దీనితో పూడిక తీయించడం పరిశీలించాలి. వరదలు వచ్చినప్పుడు ఆ నీటి మట్టం పెరుగుతూ ఉంటుంది. కనుక దానికి దండ కట్టలు కట్టవలసిన అవసరం ఉంది. కనుక దానిమీద చర్య తీసుకుంటారా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి.— అధ్యక్షా, ఓల్డ్ ఆనకట్ట క్రెస్ట్ గేటు ఎత్తు 38.75 అడుగులు. క్రొత్త బేరేజ్ కట్టిన తర్వాత వారు చెప్పినట్లు దాని ఎత్తు యెక్కువ చేయ లేదు. కాని దాని హైట్ ఆఫ్ గేట్స్ 10 అడుగులు యెక్కువ పెట్టినాము. దానివల్ల అప్పుడు ఆనకట్ట కంటె యిప్పుడు తగ్గించడం జరిగింది. కేవలం 2.75 స్టోరేజ్ డైవర్షన్ బేరేజ్ కాబట్టి ఒండ్రు పేరుకు పోవడం అటువంటి ప్రమాదానికి యెప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకొనడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

## Madduvalasa Reservoir

289—

*1723-Q.—Sarvasri T. Seetharam (Anadalavalasa) K. Rama Mohan Rao (Cheepurupalli) and T. Bhadraiah(Palakonda):—Will the Minister for Major & Medium Irrigation be pleased to state :

a) the stage at which the construction work of Madduvala a Reservoir in Srikakulam district stands at present: and

b) the steps taken up by the Government for its early completion ?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి):—

ఎ. 2.20 కిలో మీటర్ల పొడవుగల మట్టి డాము పనిలో 2 04 కిలో మీటర్ల పొడవు పూర్తి అయింది. వనగార డైక్ భాగంలో మట్టి డాము నిర్మించే పనికూడా జరుగుతున్నది. స్పిల్‌వే రెగ్యులేటరు నిర్మాణంకోసం టెండర్లను పిలువడం జరిగింది. ఎడమప్రక్క ప్రధాన తూము నిర్మాణం పని జరుగుతున్నది. కాగా, కుడిప్రక్క ప్రధాన తూముకు డిజైనును ఖరారు చేస్తున్నారు.

కుడిప్రధాన కాలువ మొత్తం పొడవు - 59 కిలో మీటర్లు అందులో 0.72 కిలో మీటరు నుండి 9.60 కిలో మీటరు వరకు గల రీచిలో త్రవ్వకం చాలా వరకు పూర్తి కావచ్చింది. కాలువపై క్రాస్ మేసనరీ, క్రాస్ డ్రెయినేజి పనులు కూడ జరుగుతున్నాయి.

బి. రాష్ట్రంలో మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టు కోసం మొత్తం మీద చేసే కేటాయింపుల ఆధారంగా, ఈ ప్రాజెక్టుకు ఏటా నిధులు కేటాయించడం జరుగుతున్నది. 7వ ప్రణాళికలో పూర్తి అయ్యేటట్లు చూడడానికి వీలుగా

ఈ ప్రాజెక్టును నెదర్లాండ్సు సహాయ కార్యక్రమంలో చేర్చాలని ఉద్దేశించడమైనది.

శ్రీ కె. రామమోహనరావు :— నా నియోజకవర్గం పీపురు పల్లిలోని శివరాం హొందూరు మండలాలకు మద్దువలస రిజర్వాయర్ ఛానెల్‌ను ఎక్స్‌టెన్షన్ చేసే ప్రతిపాదన ఉందా ?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :—ఈ మద్దువలస రిజర్వాయర్ కింద ఈ ఛానల్ ఎక్స్‌టెన్షన్ చేసి ఫర్దర్‌గా 50, 000 ఎకరములకు సాగునీటిని యివ్వాలని యిప్పుడు ప్రతిపాదనలో ఉంది. ఈ శివరాం హొందూరు మండలాలు కూడా దీనిలో చేర్చడానికి పరిశీలన చేస్తాము.

## Vattivagu Project

290—

*2624-Q.—Sri S. Venugopalachary (Nirmal) :— Will the Minister for Major and Medium Irregation be pleased to state:

a) the original and revised estimates and the amount spent so far on the Vattivagu Medium Irrigation Project in the Asifabad taluq of Adilabad District:

b) the completed ayacut developed so far; and

c) the reasons for not completing the Project and when it would be completed ?

మధ్య తరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి)

ఎ. 30-4-1977 తేదీగల ఎం.ఎస్. నెం. 365 జి.ఓ. లో ప్రాజెక్టు తొలి అంచనాకు 540 లక్షల రూపాయల మొత్తం మంజూరు అయింది. 1980-81 ప్రామాణిక షెడ్యూలు రేట్ల ప్రకారం ప్రాజెక్టు సవరించిన అంచనా రు. 1873,45 లక్షలు. 1985, డిసెంబరు చివరి వరకు ఆ ప్రాజెక్టుపై అయిన సంచిత వ్యయం రు. 626.15 లక్షలు.

బి. వట్టివాగు ప్రాజెక్టు 24 వేల 5 వందల ఎకరాల ఆయకట్టుకు నీటిపారుదల సౌకర్యం కలుగ చేస్తుందని ఉద్దేశం. కాగా ఆ ప్రాజెక్టు క్రింద ఇప్పటి వరకు సేద్యపు నీటి సదుపాయం ఇంకా కల్పించలేదు.

సి. 1981 సెప్టెంబరులో సవరించిన అంచనాల ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ఇంకా సుమారు ఒక వేయి రెండు వందల నలభై ఏడు

లక్షల రూపాయల మొత్తం కావలసివుంది. నెదర్లాండు నుంచి విదేశీ ఆర్థిక సహాయం పొంది 7వ పంచవర్ష ప్రణాళికలో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేయడం జరుగుతున్నది.

శ్రీ యస్. వేణుగోపాలచారి :— అధ్యక్షా, అసలే అదిలాబాదు జిల్లా వెనుకబడిన ప్రాంతము. ఈ ప్రాజెక్టు గురించి ఏమాత్రము పట్టించుకోకుండా ఉన్నటువంటి దుస్థితి. పాపనాలా స్వర్ణపేట ఇరిగేషను స్కీమ్సు కూడా అదే విధంగానే ఉన్నాయి. చాలా కాలము మా జిల్లా వారే ఇరిగేషను శాఖామాత్యులుగా ఉన్నారు. అయినా ఈ ప్రాజెక్టుల దుస్థితి అట్లానే ఉంది. 1975 నుంచి ఈ వట్టివాగు ప్రాజెక్టు సుమారు 11 సంవత్సరాలైనా పూర్తి కాకుండా ఉన్నది. దీనికి వెంటనే నిధులు సమకూర్చి పూర్తి చేసి ఆయకట్టు పెంచాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— గత ప్రభుత్వాలు 35 లక్షలు 50 లక్షలు రూపాయలు మించకుండా ప్రాజెక్టుకు ఎలాకేట్ చేస్తూ ఉంటే 1983-84 సంవత్సరానికి కేటాయిస్తూ ప్రతి సంవత్సరము పెంచుతూ వచ్చారు. దాదాపు 125 లక్షలు రూపాయలు ఈ ప్రాజెక్టుకు ఎలాకేట్ చేయడం జరిగింది. వీలైనంత త్వరలో నెదర్లాండు నుండి విదేశీ ఆర్థిక సహాయం అందినట్లయితే ఈ సాగునీటిని అందచేసేందుకు ప్రయత్నం చేస్తాము.

.... ...

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Irregularities in Cooperaive Central Bank, Waragal

290—A.

SNQ.-No. 4502-C :— Sarvasri A. Chandulal (Mulug), S. Venugopalachari, S. V. Chinna Appala Naidu (Bobbili) and B. Rajaiah (Saluru) .— Will the Minister for Co-operation be pleased to state·

a) The income and expenditure of Co-operative Central Bank, warangal from 1982 to 1985;

(b) whether it is a fact that heavy expenditure was incurred by the Co-operative Central Bank, warangal and that number of the irregularities were pointed out by the audit party? If so, action taken on the audit objections;

(c) whether any representations were made to Government about the irregularities of this Central Bank in 1984 if so action taken thereon;

(d) whether it is also a fact that expenditure incurred was not approved by the General Body, if so, the reasons there for ?

సహకారశాఖా మంత్రి (శ్రీ పై. రామకృష్ణుడు) :—

ఎ) 1982-83 నుండి 1984-85 సహకార సంవత్సరం వరకు వరంగల్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆదాయ, వ్యయాల వివరాలు ఇలా వున్నాయి :—

| | | |
|---|---|---|
| 1982-83లో | ఆదాయం రూ.1.95 కోట్లు | వ్యయం రూ.2.52 కోట్లు |
| 1983-84లో | ఆదాయం రూ.2.23 కోట్లు | వ్యయం రూ.2.04 కోట్లు |
| 1984-85లో | ఆదాయం రూ.2.33 కోట్లు | వ్యయం రూ. 3.36కోట్లు |

బి) అవునండీ.

1984-85 సంవత్సరం ఆడిటు నివేదికలో పెక్కు అవకతవకలు, పెద్ద మొత్తాలలో వ్యయం జరిగినట్లు బయట పడింది. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద సహకార సంఘాల రిజిష్ట్రారు 9-1-1986న ఆ బ్యాంకు వ్యవహారాలను గురించి విచారణకు ఉత్తరువు చేశారు. కరీంనగరులోని ప్రాంతీయ జాయింటు రిజిష్ట్రారు విచారణ జరుపుతున్నారు.

సి) అవునండీ.

ఆ బ్యాంకులో 1984లోను, 1985 లోను కూడా కొన్ని అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వానికి విన్నపాలు అందాయి. వాటిని గురించి విచారణ కూడా జరిపించడం మయింది. దాని ప్రకారం సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద రిజిష్ట్రారు 9-1-1986న చట్టబద్ధమైన విచారణ జరపడానికి కూడా ఉత్తరువు చేశారు. ఆవిచారణ ఫలితాల ఆధారంగా చట్టబద్ధంగా అవసరమైన చర్య ప్రారంభించడానికి వీలవుతుంది.

డి) అవునండీ.

31-12-1985న జరిగిన వరంగల్లు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సర్వసభ్య సమావేశం, సహకార సంఘాల కమీషనరు, సహకార సంఘాల రిజిష్ట్రారు తనిఖీ చేసేంత వరకు 1984-85 సంవత్సరం బడ్జెటుకు మించి జరిగిన వ్యయాన్ని ఆమోదించే విషయాన్ని ఆపివేసింది

శ్రీ యన్. వేణుగోపాలాచారి :— పర్సనల్ ఎసిస్టెన్సు రాకముందు విలేజ్ ఎసిస్టెంట్స్ శక్రటరీస్ చేసినటువంటి కుంభకోణం విషయం ఇది. వరంగల్లు జిల్లా కో ఆపరేటివ్ సొసైటి వారు ప్రచురించిన పుస్తకములో వారు కొన్ని విషయాలు పొందుపరిచారు. ప్రింటింగు విషయం తీసుకుని చూస్తే దాని గురించి ఒక లక్ష రూపాయలు 1984-85 సంవత్సరానికి కేటాయిస్తే రెండు లక్షల ముప్పైవేల తొమ్మిది వందల యాభై ఒక రూపాయి యాభై పైసలు ఖర్చు పెట్టారు. రిజిష్ట్రారుగారు అబ్జక్షను చేసినా వారు రెండు లక్షల రూపాయలకు పైగ ఖర్చు పెట్టడానికి కారణాలు ఏమిటి? అంతేకాదు, స్టడీ టూరుకు యాక్చువల్ బడ్జెట్ 50 వేలు రూపాయలుంటే 7 వేల మూడు వందల ముప్పైనాలుగు అంటే సుమారు ఏడు రెట్లు ఖర్చు పెట్టారు. రిజిస్ట్రారు గారు ఎప్రూవ్ చేసినారా లేదా మంత్రిగారు సవివరంగా చెప్పలేదు. దీని గురించి మంత్రిగారు క్లారిఫై చేయాలి. మిస్‌లేనియస్ అని వేరే ఖర్చులు గురించి పొందుపరుచుకుంటూ ఉంటాము. దాంట్లోకూడా 75 వేలు రూపాయలు కేటాయించితే దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. రిజిష్ట్రారుకు తెలియకుండా అక్కడున్నటువంటి డి.సి.ఒ. జనరల్ మేనేజరు దీనికి ముఖ్య కారకులు. నేను బోర్డు ఆఫ్ డైరెక్టర్సును చూసినప్పుడు నాన్ అఫిషియల్స్ కన్‌సర్న్ కాకున్నా కుంభకోణం జరిగింది. దీని మీద సమగ్రమైన విచారణ త్వరగా జరపాలి. స్టడీటూరు ఎప్రూవ్ అయినదీ లేనిది మంత్రిగారు తెలియపరచాలి.

శ్రీ వై. రామకృష్ణుడు :— రిపోర్టులో క్లియరుగా చెప్పడం జరిగింది. 1982 సంవత్సరము నుంచి 1985 వరకు దాంట్లో ఉన్న అఫిషియల్స్‌గాని-నాన్ అఫిషియల్స్ గాని-అవకతవక జరిగినట్లు ఆడిట్ రిపోర్టులో క్లియరుగా చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు వేణుగోపాలాచారిగారు చెప్పినది చాలా వరకు వాస్తవమని మనవిచేస్తున్నాను. నేను అదేవిధంగా రిపోర్టు చెప్పడం జరిగింది. స్టడీటూరు మూడు రాష్ట్రాలు రిజిష్ట్రారు పర్మిషను లేకుండా తిరిగారు. కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది-వహికల్స్ అనుకున్న దాని కన్నా సర్పంచ్‌లు ఉపయోగించడం, జీప్స్ హైర్ చేయడం జరిగింది. ఓవరుటైము ఎలవెన్సులు, ఇన్సెంటివ్స్ విషయంలో క్లియరుగా జరిగింది. కేసు బయటపెట్టడం జరిగింది. ఈ ప్రశ్న ఎసెంబ్లీలోకి రాకపూర్వమే పోలీసు డిపార్టుమెంటుకు హేండోవరు చేయడం జరిగింది. రిపోర్టు అందిన వెంటనే అందరి మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీ యన్. వేణుగోపాలాచారి :— అప్పటివరకు డి సి ఒ మీద యాక్షను తీసుకుంటారా?

శ్రీ వై. రామకృష్ణుడు :— దీనికి డి సి ఒ కు సంబధం లేదు. జనరల్ మేనేజరు, ప్రెసిడెంట్‌కు సంబంధం ఉంది.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— అదివరకే ఆయన అక్కడ అక్రమాలు చేసినటు వంటి ఆయననే పర్సనల్ ఇన్‌చార్జిగా వేస్తే మరల ఆయన యిక్కడ మొదలుపెట్టినారు. హేండులూము సొసైటీస్‌కు రెండు లక్షల రూపాయలు డిస్ట్రిబ్యూట్ చేశారు. గత రెండు మూడు మాసాలలో మిస్‌ఎప్రోప్రియేషను జరుగుతూ ఉంది. అవిచ్ఛిన్నంగా జరుగుతున్నది. కరీంనగరు జిల్లాలో ఆయన యిష్టము వచ్చినట్లు చేసి యిక్కడకు వచ్చి అదే పని చేస్తున్నాడు. ఈ బ్యాంకును ముంచే పరిస్థితి ఉంది. కాబట్టి ఆ పర్సనల్ ఇన్‌చార్జిని మార్చి వేసి ఆయన మీరు యిదివరలోను, ఇప్పుడూ ఉన్నటువంటి దాని మీరవిచారణ జరుపుతారా?

శ్రీ వై. రామకృష్ణుడు—పర్సన్ ఇంచార్జిగా వరంగల్ జిల్లా కలెక్టరున్నారు. జనరల్‌మేనేజరు గురించి కూడా లాస్ట్‌టైం అసెంబ్లీలో అనేక విధాలుగా చర్చలురావడం జరిగింది. అది కూడా ఎంక్వయిరీ చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి— కరీంనగర్‌లో అవకతవకలు జరిగితే వరంగల్‌కు మార్చినారు. అక్కడ కూడా ఇదే పరిస్థితి జరిగింది దయచేసి వారిని ఇట్లాంటి బ్యాంకులు లేని చోటకు మార్చండి.

శ్రీ వై. రామకృష్ణుడు—తప్పకుండా పరిశీలన చేస్తాను.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు—ఈ విషయంలో కూడా సి.బి.సి.ఐ.డి. చేత ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు. కరీంనగరులో జరిగిన 2 కోట్ల కుంభకోణంలో సి.బి.సి.ఐ.డి. చేత ఎంక్వయిరీకి ఆర్డరు వేసినకూడా ఇంతవరకు ఏమీ అమలుకాలేదు. పోలీసు డిపార్టుమెంటువారు ఏమంటున్నారంటే మాకు సంబంధంలేదు, అసెంబ్లీలో ఎందుకు అంటున్నారో మాకు తెలియదు; అని చెబుతున్నారు. రాఘవరెడ్డిగారు ఏ వ్యక్తి నయితే అన్నారో, వారిని కరీంనగరునుండి వరంగల్‌కువేశారు. అక్కడ అతని ఇంటిపై ఇన్‌కంటాక్స్ ఆఫీసరు రెయిడ్‌చేసి, లక్షల రూపాయలు పట్టుకొన్నారు. ఈ విధంగా అతనిని మార్చితే లాభం లేదు. వెంటనే అతన్ని జైలులో పెట్టాలి; లేదా తీసివేయడమో చేయాలి. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరికి ఆర్డరు వేశామని అసెంబ్లీలో చెప్పినంత మాత్రాన సరిపోదు. అతనిపై ఎలాటి చర్యగాని రికార్డ్సు సీజ్ చేయడంగాని జరుగలేదు. పోలీసు వారు మాకు సంబంధం లేదనిఅంటున్నారు. వేరే డిపార్టుమెంటుకు అప్పజెప్పాలని అంటున్నారు. ఇది కన్‌ఫ్యూజన్‌గా వుంది. ఎం.డి. కొమురయ్యను వెంటనే సస్పెండు చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇంతకు ముందు కేసులో కూడా సి.బి.సి.ఐ.డి కి ఒకటి రెఫర్ చేయడం జరిగింది. అవాళ అస్యూరెన్స్ యిచ్చిన వెంటనే, అసెంబ్లీ రెండవ రోజున ఫైల్‌ను పంపడం, వారు ఏదో ఇన్‌ఫర్మేషన్ అడిగితే అది కూడా

వెంటనే ఫర్నిష్ చేయడం జరిగింది. ఇది అసెంబ్లిలో రాకముందే సి బి సి ఐ డి కి ఎంక్వయిరి చేస్తారు. అతని బదిలీకి సంబంధించి తప్పకుండా అది ఆలోచన చేస్తాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— ఏ ఆఫీసరయితే బాధ్యుడో అతని ఇంటిపై వరంగల్లులో అధికారులు రెయిడ్ చేసి, లక్షల రూపాయలు పట్టుకొన్నారు. వరంగల్లులో ఆ వ్యక్తి క్షేమంగా వుంటున్నాడు. అతనిమీద ఏమీ చర్య తీసుకొన్నారు ?

శ్రీ వై. రామకృష్ణుడు :— దీనిలో రెస్పాన్సిబిలిటీ ఎవరిమీద వుందో క్లియర్‌గా తెలిస్తేనే, ఎంక్వయిరి అయిన తరువాత, ఆ వ్యక్తిమీద బాధ్యతవుంది. అతనే బాధ్యుడని తెలిస్తే, తప్పకుండా అతన్ని సస్పెండు గాని లేదా రిమూ చేయడంగాని యాక్ట్ ప్రకారం చర్య తీసుకోడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ ఓ. రాజయ్య :— ప్రభుత్వము మారటోరియం పెట్టిన తరువాత ప్రభుత్వపరంగా, సహకార సంస్థలద్వారా అప్పులు యిప్పించినప్పుడు, ఈవాళ కోపరేటివ్ సంస్థలు ఎటువంటి పరిస్థితికి దిగజారినవో మనకందరకు తెలుసు, గ్రామాలలో అప్పులకు తిరిగే పరిస్థితి చూస్తే, ఈ రోజు దరఖాస్తు పెట్టుకుంటే మూడు నాలుగు నెలల వరకు చెప్పులు అరిగే వరకు తిరిగినా ఫలితం దక్కని పరిస్థితి ఏర్పడింది అక్కడ. అటువంటి దాన్ని గమనిస్తూ ఈరోజు సహకార సంస్థ వరంగల్లులో, సెంట్రల్ గవర్నమెంటు వ్యవహారం చూస్తే కోటి 40 లక్షల రూపాయలు నష్టము వచ్చింది. ఎందుకు నష్టము వచ్చింది ? ప్రతి సంవత్సరం లాభాల్లో నడిచే సంస్థ అది. ఈసారి ఇంత నష్టము రావడానికి దీని వెనుక ఎవరి ఎవరి హస్తం వుందో తెలుసుకోవలెను. ఈ సందర్భంగా కొన్ని ప్రశ్నలు వేస్తున్నాను.

1. ఒకవైపు బ్యాంకునుండి దొంగిలించిన విషయం వాస్తవమా ? 2. రెండు సంవత్సరాలయినప్పటికీ ఎలాటి ఆచూకి దొరకకపోవడం కారణం ఏమిటి ? ఏమి చర్య తీసుకొన్నారు ? 3. కలెక్షన్స్ సమయంలో ఎన్ని జీపులు ఎంగేజ్ చేశారు ? ఇందులో కిరాయివి ఎన్ని ? బ్యాంకు జీపులు ఎన్ని ? పద్ధతిప్రకారం ఎన్ని జీపులు తీసుకోవాలి? దీనికయిన ఖర్చు ఎంత ? ఎపాయింట్‌మెంట్స్ విషయంలో ఏ నిష్పత్తి ప్రకారం ఎపాయింట్ చేస్తున్నారు ? ఇంతవరకు చేసిన ఒక ఎపాయింట్‌మెంట్ లిస్టును యివ్వాలని మనవి చేస్తున్నాను ? ప్రతి బ్యాంకు లాభాలతో నడుస్తున్నది. 1983-84లో కోటి 40 లక్షలు నష్టము రావడానికి కారణం ఏమిటి ? ఆడిట్ రిపోర్టు ప్రకారం ఎలాటి చర్యలు వారిమీద తీసుకొన్నారు ? ఏ పద్ధతి ప్రకారం 16 మందిని డెయిలి వెజస్ క్రింద ఎపాయింట్ చేశారు ? ఓవర్‌టైం పేమెంట్ ఎవరెవరికిచ్చారు ? ఆ వివరాలు కావాలి. ఇంతనష్టము జరిగిన దీనిమీద సమగ్రమైన దర్యాప్తు చేయుటకు హౌస్ కమిటిని వేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :— ఇంతకు ముందే క్లియర్‌గా చెప్పాను. స్టడి టూర్స్‌లోగాని, దానికంటె ఎక్కువగా వెహికల్స్ యూజ్ చేయడంలోగాని, కొన్ని వేలు దుర్వినియోగం జరిగింది. ఓవర్ టైం ఎలావెన్స్ కావాలని తీసుకొన్నట్లు ఆడిట్‌లో కన బడుతున్నది. అదేవిధంగా ఇన్సెంటివ్ కూడా ఎక్కువ యివ్వడం జరిగింది. ఏది ఏమైనా ఆడిట్ రిపోర్టులో ఇవన్నీ క్లియర్‌గా పాయింటవుట్ చేశారు. ఇర్రెగ్యులారిటీస్ వున్నందువల్లనే, సి.బి.సి ఐ.డి. కి రెఫర్ చేయడం జరిగింది. అందువల్ల రిపోర్టు వచ్చిన తరువాత బాధ్యులైన వారిమీద చర్య తీసుకొంటాము.

శ్రీ ఎం. నరసింహారెడ్డి (శ్యాంపేట్) :— ఇప్పుడున్న జనరల్ మేనేజరుగారు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో పనిచేశారు, అప్పుడే ఆ బ్యాంకు పరిస్థితి చాలా అధ్వాన్నమైన-పరిస్థితిలోవుండే, దాని తరువాత కూడా ఏమంతగా మెరుగు పడలేదు. కరీంనగరులో అవకతవకలు చేసిన మనిషిని వరంగల్లుకు పంపడం, అక్కడ కొన్ని లక్షలు తిన్న తరువాత మరల అతన్ని వరంగల్లుకు వేయడం అదియూ సస్పెండు కూడా చేయకుండా పంపారు. ఎందుకు ఇతనిని బదిలీ చేయలేదు ? బ్యాంకులో ఇతనికి 18 మందివరకు బంధువులున్నారు. వీరు అసెంబ్లీచుట్టూ తిరుగుతూ పైరవీలు చేస్తున్నారు. రోజూ ఇతను వరంగల్ నుండి కరీంనగరుకు వస్తారు. ఇతనిని వేరే దూరప్రదేశానికి బదిలి చేస్తారా ?

శ్రీ వై. రామకృష్ణుడు—ఒక ఆఫీసరును ఒక చోట నుండి మరొకచోట బదిలి చేయాలంటే మూడు సంవత్సరాలు ఒకచోట వున్నారు కాబట్టి బదిలి చేయడం జరిగింది. అయితే ఇక్కడకు వచ్చిన తరువాత కూడా అవకతవకలు జరిగాయని సమాచారం వచ్చింది. ఇవన్నీ ఎంక్వైయిరీ చేశాము. దాన్ని తప్పకుండా పరిశీలన చేస్తాము.

మిష్టర్ స్పీకర్—వరంగల్ నుండి హనుమకొండ బదిలి ఏమిటి?

## Allegations Against the Ex-Chairman Co-operative Spinning Mills, Nellore.

290—B.

SNQ. No. 4496-P :— Sarvasri K. V. Subba Reddy (Nellore) B. Sundararami Reddy (Atmakur) V. Rambhupal Chowdary, Y. S. Rajasekhara Reddy (Pulivendula) A. Ramarayana Reddy (Rapur) and P. Janardhana Reddy (Khairatabad):— Will the Minister for Home be pleased to state:

(a) whether it is a fact that one Sri T. K. Kondandaram, Ex-Chairman of Co-opearative Spinning Mills, Nellore has collected huge amount from weavers and other weaker sections misusing the name of President of India for construction of houses to weaker sections;

(b) whether it is also a fact that the said person released a Press Note saying that the President of India visiting Nellore in March, 1986 for the said purpose;

(c) whether it is also a fact that he has collected Rs. 100/-as share capital from each without any receipt for sanction of loan upto Rs. 5,000/- to each individual;

(d) if so, whether this matter has been brought to the notice of the Government by local M. L. A. : and

(e) if so, the action taken by the Government in this regard ?

హోంశాఖామంత్రి (శ్రీవసంత నాగేశ్వరరావు) :—

ఎ) అవునండి.

బి) అవునండి.

సి) అవునండి.

డి) 1-3-1986 న జరిగిన జిల్లాపరిషత్తు, జిల్లాప్రణాళిక మండలి సమావేశంలో శ్రీ కె.వి. సుబ్బారెడ్డిగారు ఈ విషయాన్ని నెల్లూరు కలెక్టరు దృష్టికి తెచ్చారు.

ఇ) ఈ విషయాన్ని నెల్లూరు కలెక్టరు దృష్టికి తీసుకు వచ్చినప్పుడు, ఆయన రుణాలు మెదలైన వాటి మంజూరు విషయంలో ప్రైవేటు సంస్థల మాటలు విని మోస పోవద్దని ఒక ప్రత్యేక ప్రకటన చేశారు. 5-3-1986న కలెక్టరు చేసిన ఈ ప్రకటన ఆధారంగా, నెల్లూరు 4 టౌను పోలీసు స్టేషనులో ఐ.పి.సి. 420 సెక్షను క్రింద నేరం 169/86గా ఒక కేసును నమోదుచేశారు 6-3-1986న శ్రీ టి.కె. కోదండరామ్, శ్రీతోనెపర్తి దీనదయాళ్, శ్రీ తోనెపర్తి కేశవ శ్రీనివాసులు, శ్రీ ఓరూరి దశరధ రామయ్య అనే నలుగురు వ్యక్తులను అరెస్టుచేసి, జుడీషియలు కష్టడీకి పంపడం జరిగింది. బ్యాంకుల నుండి పైకాలను తీసుకొనడానికి శ్రీ కోదండరామ్‌ను అనుమతించి వద్దని

బ్యాంకు అధికార వర్గాలకు ఆదేశాలు జారీ చేయవలసిందని కోరుతూ కోర్టుకు లేఖలు వ్రాయడం జరిగింది.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి—ముఖ్యంగా పేద ప్రజలను ప్రలోభాలకు గురిచేసి, వందల రూపాయలు రసీదు లేకుండా తీసుకొని, అందుకుగాను 5 వేల రూపాయలు అప్పు ఇప్పిస్తామని చెప్పి, అదేవిధంగా ఏవర్సు పేరుతో వారికి ఇండ్లు కట్టిస్తామని, సెంట్రల్ బ్యాంకులో ఫండ్సు వున్నాయని మోసంచేసి, అనేక మందిని 20 పాయింట్సు ప్రోగ్రాం క్రింద, 10 పాయింట్ల ప్రోగాం క్రింద పేద ప్రజలను ఆదుకొంటామని చెబుతూ, ఉచితంగా 5 వేల రూపాయలు ఇప్పిస్తామని, రసీదులు లేకుండా డబ్బు తీసుకొని, వాటిని బ్యాంకులో డిపాజిట్ చేస్తామని చెప్పి, లక్షల రూపాయలు వసూలు చేశారు. ఏ ప్రెసిడెంటు పేరుతోనో, లేకపోతే రాజీవ్‌గాంధీగారి పేరుతోనో వారి పేర్లు చెప్పి, వారి ఫోటోలు పెట్టి, పేద ప్రజలను మోసం చేస్తున్నారు. అయన డాక్టరు అనే పేరుతో లోను తీసుకునే రెండు లక్షల రూపాయలతో కారు కొన్నాడు. ఆ కారు సీజ్ చేయబడి ఉంది. ఇవన్నీ కూలంకషంగా పరిశీలించి ప్రజలు మోసపోకుండా బ్యాంకులు కూడా మోసపోకుండా చూడాలి. 20 పాయింట్ల ప్రోగ్రాము. 10 పాయింట్ల ప్రోగాములలో బ్యాంకులు ఇచ్చే రుణాలు, ఎస్.సి.బి.సి. సెల్ మైనారిటీ సెల్ ఇటువంటి సంస్థలు ఇచ్చే రుణాలను ఇప్పిస్తానని వాటిని అడ్డుపెట్టుకుని ఏ పది మందికో 20 మందికో పేదవారికి ఇప్పించి చేస్తున్నాడు. పేద ప్రజలందరికు ఇది ఒక పెద్ద ప్రవాహంలాగ ఉంది. గోలగా ఉంది, మాకు లోన్సు వస్తాయి సర్టిఫికెట్లు ఇవ్వండి అని మా దగ్గరకు వచ్చినవారికి మేము అవి చెల్లవు అని చెబితే మాకు లోన్సు వస్తుంటే మీకు ఏమీ? అని మా మీద ఎదుర్కొంటు న్నారు. కాబట్టి మోసపోయిన వారికి రక్షించాలి, ఇకమీదట ఇట్లా మోసం చేయ డానికి లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాము. 10-00 a.m.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— సుబ్బారెడ్డిగారు చెప్పినది యదార్థం. ఈ కోదండరామయ్య హైదరాబాదులో ఉండేవారు. ఆయన తమ్ముడు దీనదయాళ్ కూడా ఉండేవారు. అప్పటి చీఫ్ మినిష్టరు అంజయ్యగారు ఈయనవి నెల్లూరు కోపరేటివ్ స్పిన్నింగు మిల్‌కి ఛైర్మన్‌గా వేయడం జరిగింది. అప్పటనుంచి ఆయన అక్కడ స్థిరపడి ఈ మోసాలు దౌర్జన్యాలు చేయడం జరుగుతూ ఉంది. ఆయన పేర ఇండియన్ బ్యాంకులో 50 వేల రూపాయలు 2 వేలు రూపాయలు బ్యాంక్ ఆఫ్ బరోడాలోను ఉన్నాయి. ఆయన దగ్గర 20 వేలు రూపాయలు ఉంటే వాటిని సీజ్ చేయడం జరి గింది. రాష్ట్రపతిగారు రాజీవ్‌గాంధీగారు పర్యటన చేస్తారని చెబుతూ ఆయన వారితో దిగిన ఫోటోలను అక్కడ చూపెట్టడం జరిగింది, వాటిని కూడా సీజ్ చేయడం జరిగింది. అతని కారుని పట్టుకున్నాము. బ్యాంకులలో ఉన్న డబ్బును విత్‌డ్రా చేయకుండా ఏర్పాట్లు చేయడం ఆయనమీద చీటింగ్ కేసుపెట్టి ఆయనకున్న

లావాదేవిలపైన అంక్షలు పెట్టి అతని ద్వారా ప్రజలు మోసపోకుండా సకల చర్యలు తీసుకోడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ బి. సుందరరామిరెడ్డి :— ఆయన స్పిన్నింగు మిల్సులో చైర్మన్‌గా పని చేసి వీవర్సులో కొంత నమ్మకం ఏర్పాటు చేసుకుని వీవర్సు పేరుతో ఒక సంస్థను కాన్‌స్టిట్యూట్ చేసిచాల మందిని మెంబర్సుగా చేర్పించాడు. వారుకట్టిన డబ్బు వాపసు చేయించడానికి ప్రభుత్వము ఏమైన చర్య తీసుకుంటున్నారా? అతనిని బెయిలుమీద రిలిజు చేసినారు. అట్లాకాకుండా ఇటువంటిది మరల రిపీట్ కాకుండా ఉండడానికి ఏమైన గట్టి చర్యలు తీసుకుంటారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆయన పేరుతో బ్యాంకులలో ఉన్నడబ్బు డ్రా చేసుకోడానికి వీలులేకుండా చర్య తీసుకున్నాము. ఆయన కారుకి తీసుకున్న లోను కూడా చెల్లించలేదని బ్యాంకునుంచి వచ్చింది. ఇది కె.వి. సుబ్బారెడ్డిగారికి కూడా తెలుసు. వారే ఆ రోజూన జిల్లా ప్లానింగుబోర్డు మీటింగులో దీనిని లేవనెత్తారు. ఇవి అన్ని ఆధారము చేసుకుని అతను ప్రజలను ఇంకా మోసము చేయకుండా అతనిపైన గట్టి చర్య తీసుకుంటున్నాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—ఆయన ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పేరు, రాజీవ్ గాంధీ పేరు ఉపయోగించుకొని ఫోటోలు చూపి మోసంచేశాడు. కాబట్టి ఐ.సి.సి.420 సెక్షన్ క్రింద కాకుండా నాసా క్రింద అరుస్టుచేసి ఇటువంటివి పునరావృతం కాకుండా అతనిపైన కఠినమైన చర్య తీసుకుంటారా?

శ్రీ పి.జనార్థనరెడ్డి :— నాసా క్రింద అరెస్టు చేస్తే రెండు మూడుసంవత్సరాలైన జైలులో ఉంటాడు. 420 క్రింద బుక్‌చేస్తే కేసు పోవచ్చు, ఆయన వసూలు చేసిన షేర్ కేపిటల్ ఎంత? ఎంతమంది దగ్గర నూరురూపాయలు చొప్పున వసూలు చేశాడు? వారిపేర్లు మంత్రిగారి దగ్గర ఉన్నాయా? ఆ కేపిటల్ ప్రభుత్వం వారికి రిటర్ను చేస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు .— ఇంకా ఎంక్వయిరీ జరుగుతోంది. ఎంతమంది దగ్గర వసూలు చేశాడో తెలియదు. ఆయన ఇంటిపైన దాడిచేసినప్పుడు 1600 అప్లికేషన్సు దొరికాయి కాబట్టి 1600 మంది దగ్గర వసూలుచేసి ఉండవచ్చు. ఇన్‌వెస్టిగేషన్ జరుగుతోంది.

Swindling of Money by the Executive Officer Sri Kanakadurga Temple, Vijayawada

290-C.

SNQ. No. 4504-T:— Sarvasri T. Setharam, M. Narasimhulu (Alair), P. Chandrasekhar, D. Rajasekhar, (Kankipadu),

Narasimha Reddy (Musheerabad), D. Sripada Rao and C. Ananda Rao (Karimnagar):— Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) whether it has been brought to the notice of the Government that the Executive Officer of Sri Kanaka Durga Temple, Vijayawada has swindled 50 lakhs of rupees ;

(b) whether it is a fact that no action was taken on the said Executive officer so far;

(c) will the Government Order for an enquiry on the said Executive Officer atleast now;

(d) if not, the reasons therefor ?

దేవదాయ గృహనిర్మాణ శాఖమంత్రి (శ్రీ ఎన్. యతి రాజారావు)

ఎ. లేదండీ.

బి. సి. కొన్ని ఫిర్యాదులు అందినమీదట, విజయవాడలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి శ్రీ ఎం. నరసింహరావు కొన్ని అక్రమాలకు, అవకతవకలకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలపై సవివరమైన విచారణ జరిపేందుకు ప్రభుత్వం. 3-12-1985 తేదీనాటి రెవిన్యూ (దేవాదాయాలు I) శాఖ నెం. 1666 ఉత్తరువు ద్వారా జాయింటు కమీషనరును విచారణాధికారిగా నియమించింది. విచారణ అధికారి నివేదిక అందవలసి ఉంది.

డి. ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. సీతారాం :— అసలు మంత్రిగారు దీనిని చాల సులువుగా చక్కగా ముచ్చటగా మూడు ముక్కలలో చెప్పేశారు. కాని అక్కడ కొన్ని లక్షలకు సంబంధి నటువంటి కుంభకోణం జరిగింది. ఆతను ఈవేళే కాదు ఇంతకు ముందు కాకినాడ డి.సి. గా ఉన్నప్పుడు కూడా అక్కడ పెట్రోలు కుంభకోణముతోను ఇంకా 300 చార్జీలు ఆయన మీద పెట్టడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి భక్తులు ధర్మకర్తలు అందరు కూడా ఈయనమీద రిప్రజెంటేషనులు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. ఇంతకుముందు ఎండోమెంట్సు మినిష్టరుగా ఉన్న అప్పలనాయుడుగారు ఎంక్వయిరీ ఆర్డర్ చేశారు. సస్పెన్షన్ ఆర్డర్సు కూడా వేశారు. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు వేశారు.

కాని తరువాత ఎబేయన్సులో పెట్టడం జరిగింది. జస్టిస్ రఘువీర్ చేత ఎంక్వయిరీ జరిపించిన తరువాత వెంటనే డిసిప్లినరీ ఏక్షను తీసుకోమని స్పష్టమైన డైరెక్షన్ను ఇచ్చినప్పటికి ఆ అధికారిని ట్రాన్సఫర్ చేయడంగాని సస్పెండు చేయడంగాని ఇంతవరకు జరగలేదు. ప్రతి దినపత్రికలోను జ్యోతిలోను, ప్రభలోను, విజయవాడ ప్రజలలో కొన్నాళ్లు ఒక పెద్ద సంచలనం చేసి నటువంటి ఈ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వ్యవహారం వచ్చింది. ఆ డిప్యూటి కమిషనర్ మీద కొంతమంది భక్తులు కంటెంప్ట్ ఆఫ్ కోర్టు క్రింద ప్రోసికూషన్ కేసులు తిరిగి ఫైల్ చేసారు. దేవస్థానమునకు సంబంధించిన కొన్ని లక్షల రూపాయలు డిపాజీటు చేసే వైజాగ్ వైశ్యా బ్యాంకులో స్వంత బావమరిదికి ఉద్యోగం వేయించుకున్నారు. అంతేకాకుండా భక్తులు యిచ్చిన వెండి బంగారం, బ్లాక్ పీసులు యివన్నీ కూడా యింతవరకూ దేవస్థానం ఖాతాలో జమ చూపలేదు. తరువాత ఆ డిప్యూటి కమిషనర్‌కు క్వార్టర్సు ఉండగా మరల వేరొక క్వార్టర్సు అధునాతనంగా కట్టి సబ్‌మిట్ చేయడంలేదు. ఈ విషయాలన్నీ అక్కడ దేవాలయంలోని ధర్మకర్తలకు, ప్రజలకు భక్తులకు అందరికి తెలుసు. ఈ విషయాలన్నీ కూడా మేము మంత్రి గారికి తెలియజేయడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— క్వశ్చన్ అవర్‌లో ఉపన్యాసములు యివ్వడం ఏమిటి ?

శ్రీ ఎ. సీతారాం :— నేను వాస్తవ విషయాలు చెబుతున్నాను. విషయాలన్నీ మభ్యపెట్టి అధికారులు మంత్రిగారికి తప్పుడు సమాచారం యిచ్చారు. కాబట్టి వెంటనే ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును సస్పెండు చేయడానికి వెంటనే యీ సభలోనే మంత్రిగారు ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :— మొదటి ప్రశ్నలోనే నన్ను అడిగింది ఏమిటంటే ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు 50 లక్షల రూపాయలు దేవస్థానం డబ్బు దుర్వినియోగం చేసారాలేదా ? అని అడిగారు. దానికి నేను చెప్పిన సమాధానం లేదని చెప్పాను. మిగతా విషయాలేమీ కాదనలేదు. ఎలిగేషన్స్ 9, 000 రూపాయలకు మిగతా విషయాల మీద కూడా విచారణ చేస్తున్నామని చెప్పడం జరిగింది. ఆయన డిప్యూటి కమిషనర్ గా ఉన్నప్పుడు ఆరోపణలతో యీ ప్రశ్న రాలేదు. దుర్గామల్లీశ్వర స్వామి వారి దేవాలయం కార్యనిర్వాహణాధికారిగా ఉన్నప్పుడు యీ ప్రశ్న వచ్చింది. దానికి సంబంధించిన విషయాలన్నీ కూడా నా వద్ద ఇన్‌ఫర్‌మేషన్ ఉంది. 29-12-1982 నుంచి ఆయన పనిచేస్తున్నారు. తరువాత ఆర్. లక్ష్మణరావు అనే అక్కడ ఉన్న రిజిష్టరు ప్రాక్టిషనర్ కోర్టుకు వెళ్ళారు. అది కాదనడంలేదు. ఈయనను ట్రాన్స్‌ఫర్ 1-12-1984 నాడు చేయడం జరిగింది. 17-12-1984 నాడు కోర్టు వారు దానిని ఎబెయన్స్‌లో పెట్టడం జరిగింది. ఎందుకంటే 5-12-1984 నాడు ట్రస్టు బోర్డువారు ఒక రిజల్యూషన్ పాస్ చేసి ఈ కార్యనిర్వాహణ అధికారిని అక్కడనే ఉంచమని కోరడం

జరిగింది. ట్రస్టు బోర్డువారు ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని పాస్‌చేసి పంపించారు. అది వచ్చి 3 సంవత్సరాలు అయింది. కాకపోతే ఎలిగేషన్స్ గురించి జాయింటు కమీషనర్ ఎండోమెంట్సు విచారణ చేస్తున్నారు. దానికి ముందు 50 లక్షల రూపాయలు మనకి సంబంధించినదికాదు. కేవలం మూడు ఉన్నాయి. 93, 000 రూపాయలు చెక్ విషయం ఒకటి ఉండే అది నిజంకాదని ఆ డబ్బు ఆయన తీసుకోలేదని విచారణలో తేలింది. రెండవది 35 వేల రూపాయలు పెట్టి తన క్వార్టర్సును బాగు చేయించుకున్నాడనే ఎలిగేషన్. తరువాత దేవాలయంలోని ఉద్యోగస్థులను ఇర్రెగ్యులర్‌గా సస్పెండ్ చేసారనేది. తరువాత కొంతమంది ఎంప్లాయీస్‌ను ఇర్రెగ్యులర్‌గా ఎంప్లాయస్‌గా తీసుకున్నారని యీ విధంగా 14 ఎలిగేషన్స్ ఆ కార్యనిర్వహణ అధికారిమీద పెట్టబడ్డాయి. ఆ చార్జీలలో మూడు చార్జీలు మాత్రం మనకి సంబంధించిన చార్జీలు. అవి 93, 000 రూపాయలు, 9, 000 రూపాయలు, 35, 000 రూపాయలు ఆ విధంగా ఉన్నాయి. వీటిమీద విచారణ జరిపి తరువాత చర్య తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. కమిషనర్ మురళీధరరావుగారు యిచ్చిన రిపోర్టు యింకా ప్రభుత్వానికి రావలసి ఉంది. ఈ విషయంలో నేను దాచుకోవలసింది ఏమీలేదు. డిప్యూటి కమిషనర్‌గా డిప్యూటి కమిషనర్‌గా ఎలిగేషన్స్‌కు సంబంధించినంతవరకూ యీ ప్రశ్న ద్వారా వస్తే ఆ విషయంలో కూడా నేను సమాధానం చెప్పి ఉండేవాడిని.

మిస్టర్ స్పీకర్ :— హైకోర్టువారు యీ విషయంలో ఏమీ డైరెక్షన్ ఇచ్చారు?

శ్రీ ఎన్. యతిరాజారావు :— హైకోర్టు డైరెక్షన్ యీ విధంగా ఉంది. "........ It is for the Government continue or not to continue the Executive officer, Sri Kanaka Durga Temple, Vijayawada." But the Court decided that the issues are not justifiable.

మిస్టర్ స్పీకర్ :— కాబట్టి యిపుడు ధర్మకర్తలవారు పాస్‌చేసిన రిజల్యూషన్ విషయం యిక్కడ అవసరం అనుకుంటాను

శ్రీ ఎన్. యతిరాజారావు :— ట్రస్టీవారు రిజల్యూషన్ చేసి 3 సంవత్సరాలు అయింది. వారు యీ మార్చివరకూ ఉంచమన్నారు. ఇప్పుడు మార్చి తరువాత ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. 3 సంవత్సరాలు తరువాత ప్రతీ ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేయాలనే విధంగా యిక్కడ ప్రశ్న ఉత్పన్నంకాదు. ఎంక్వయిరీ జరుగుతున్నది. దాని ప్రకారంగానే ఆయనను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము.

శ్రీ ఎం. నర్సింహులు :— ఇప్పుడు యీ దుర్గామల్లేశ్వర దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జాకెట్టు గుడ్డలు దేవికి భక్తులు యిచ్చినవి సహితం స్వాహా చేసారు. తరువాత యీ క్వార్టర్సు కట్టేటప్పుడు బాగు చేయించేటపుడు కూడా కాంట్రాక్టర్లు

యివ్వడానికి టెండర్సును పిలువకుండానే చేయడం జరిగింది. బంగారు, వెండినగలు యింతవరకూ జమకాలేదు. ఇటువంటి పరిస్థితులలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? వారిని సస్పెండు చేసి వారిమీద ఎంక్వైరీ చేయించాలి

శ్రీ ఎన్. యతిరాజారావు :— అక్కడ ఉన్న ట్రస్టుబోర్డువారు కూడా గౌరవనీయులైన సభ్యులు, వారు రిజల్యూషన్ పాస్‌చేసిన తరువాత ఆయనమీద ఉన్న ఆరోపణలు నిజం అవునా కాదా అనేది చూడాలి. ఈ వివాదం హైకోర్టువరకూ వెళ్లింది. నేను అది కాదనడంలేదు. యివన్నీ కూడా విచారణలో తేలిక తరువాత వారిమీద చర్య తీసుకుంటాము. ఇప్పుడు ట్రాన్సఫర్ చేస్తున్నాము. ఇంతకన్నా మించినేను ఏమి చెప్పలేను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— డిప్యూటీ కమీషనర్‌మీద జాయింటు కమీషనర్ ఎంక్వయిరీ చేస్తే ఎట్లాగు?

(జవాబులేదు)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— మంత్రిగారు ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుమీద చార్జీలు ఉన్నాయన్నారు. కాని విచారణ చేసి వాటి విషయంలో ఏమి జరిగింది చెప్పలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :— 14 చార్జెస్ ఉన్నాయి. అందులో మూడు డబ్బుకు సంబంధించిన చార్జీలు విచారణ జరుగుతున్నది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఏమైనా ఫైనాన్షియల్ చార్జెస్ 14 అయితే సస్పెండు చేస్తారా? అక్కడ న్యాయం జరగడంలేదు. ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును సస్పెండు చేస్తేనే న్యాయం జరుగుతుంది ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కాకినాడలో డిప్యూటీ కమీషనర్‌గా పనిచేసినపుడు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ కూడా యీ విధంగానే అవుతోంది. కాబట్టి వెంటనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును సస్పెండుచేసి ఎంక్వయిరీ చేయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :— మార్చి పూర్తి అయిపోయింది కాబట్టి తప్పని సరిగా ట్రాన్స్‌ఫర్ చేయించి వెంటనే విచారణ చేయిస్తానని మనవిచేస్తున్నాను.

(అంతరాయము)

Sri D. Sripada Rao :— Sir, in this august House, the Hon'ble Minister has said that out of the 14 allegations, three have been proved ...

Mr. Speaker :— Three are concerning to financial implications. మూడు ప్రశ్నలు ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ వున్నవి వున్నాయన్నారు. కాని పురోసీడ్ అవ్వ చెప్పరేము.

శ్రీ డి. శ్రీ పాదరావు :— ఒకరు సమాధానం చెప్పి మంత్రులను సమాధానం చెప్పకుండా చేస్తున్నారు.

If he feels that transfer is punishment, we cannot say anything. Let him tell whether the culprit would be suspended. తప్పుచేసిన వారిపై విచారణ పెండింగులో ఉంచి ఆతనిని మూడు సంవత్సరాలనుంచి ట్రాన్స్‌ఫర్ చేయకుండా అక్కడే వుంచితే ప్రభుత్వమే తప్పుచేసినట్టు కనపడుతోంది. అతనిపై ఆరోపణలు వున్నప్పుడు వెంటనే సస్పెండు చేస్తామని లేదా ట్రాన్స్‌ఫర్ చేస్తామని చెప్పాలి. అంతేకాని 3 సంవత్సరాలు అయిపోయింది. ఫైనాన్షియల్ ఇయర్ అయిపోలే ట్రాన్స్‌ఫర్ చేస్తామని చెప్పకుండా స్పెసిఫిక్‌గా సమాధానం చెపితే మరో ప్రశ్న తీసుకోవచ్చుకదా. Let him answer Sir.

శ్రీ ఎన్. యతిరాజారావు :— అతనిపై ఎలిగేషన్స్ మాత్రం వచ్చాయి. అతనిపై ప్రైమాఫేసి కేసు వుందని ఇంతవరకూ నాకు రిపోర్టు రాలేదు. అలాంటప్పుడు ఏ గ్రౌండ్స్ లేకుండా అతనిని సస్పెండ్‌చేస్తే కోర్టులో ఛాలెంజ్ చేసే అవకాశం వుంటుంది, అందువల్ల అతనిపై 15 రోజుల లోపల విచారణ చేసి రిపోర్టు సబ్మిట్ చేయవలసిందని ఆర్డర్లు ఇస్తాను. ఇక ట్రాన్స్‌ఫర్ గురించి సమస్యేలేదు. వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయిస్తాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఆయన ఇదివరకు డిప్యూటి కమిషనర్‌గా పని చేశారు. అందువల్ల ఆయనపై అధికారి అయిన జాయింట్ కమిషనర్‌తో ఎంక్వయిర్ చేయిస్తే సరిపోదు. అందువల్ల ఏ.సి.బి. చేతకాని, లేదా కనీసం కమిషనర్‌చే గాని ఎంక్వయిరి చేయించాలి. ముందు అతనిని అక్కడినుంచి తప్పించాలి. ఆయన ఇది వరకు వున్నచోట గుడినే మేశారు, ప్రసాదాలు మేశారు. ఇక్కడ చీరెలు, రవికె కూడా సరిపోవడంలేదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :— సి.బి.సి.ఐ.డి.కి అప్పగించడానికి నాకు అభ్యంతరంలేదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— అభ్యంతరంలేదు. అనడం ఏమిటి? చేస్తామని అనండి.

శ్రీ ఎన్. యతిరాజారావు :— తప్పనిసరిగా చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— సస్పెండ్‌చేయడానికి స్పెసిఫిక్ గ్రౌండ్సు వుండాలని మంత్రిగారు అంటున్నారు. ఈనాడు సభలో యునానిమస్‌గా ఎలిగేషన్స్ చేయబడ్డాయి. కాబట్టి ఇదే గ్రౌండ్‌గా తీసుకోవచ్చు. మాకు కూడా పర్సనల్‌గా తెలుసు. దాని గురించి నేను మంత్రిగారికి రిప్రజెంట్‌చేస్తే పరిశీలిస్తానని హామీ కూడా ఇచ్చారు. డబ్బు ఇవ్వడానికి సంబంధించినవే కాకుండా వేరే ఎలిగేషన్స్ కూడా వున్నాయి. అక్కడ ప్రసాదాలు తీసుకొని విషయంలోగాని, దర్శనం విషయంలో గాని, అన్ని విషయాలలోనూ దేవుడి తరువాత రెండవ వ్యక్తిగా అతను భావిస్తున్నాడు అని స్పష్టంగా ప్రవర్తిస్తున్నాడని విజయవాడలోని అనేకమంది ప్రముఖులు అంటున్నారు. అలాంటప్పుడు అతనిని సస్పెండ్ చేయడానికి మీకు అధికారం లేకపోతే, ధైర్యం లేకపోతే అది చాలా బాధాకరమైన విషయం. వేరే గ్రౌండ్స్ అవసరం లేదు. ఈ సభలో అందరూ చేసిన అభియోగాలను దృష్టిలో ఉంచుకొని తక్షణం సస్పెన్షన్‌కు ఆర్డర్ ఇవ్వవచ్చు.

శ్రీ ఎన్. యతిరాజారావు :— అధ్యక్షా, మీరు రూలింగ్ ఇవ్వాలి, స్పెసిఫిక్ గ్రౌండ్స్‌వుంటే సస్పెండ్ చేయడానికి అభ్యంతరంలేదు.

మిస్టర్ స్పీకర్ (గౌరవ సభ్యులను ఉద్దేశించి) :— మొదటిది ట్రాన్స్‌ఫర్ విషయం, అది మినిస్టరుగారు చేస్తానన్నారు. ఇక రెండవది సస్పెన్షన్ విషయం. మంత్రిగారు 15 రోజులలోగా ఎంక్వయిరీ రిపోర్టు తెప్పించి ఏమైనా గ్రౌండ్స్‌వుంటే సస్పెండ్ చేస్తామని హామి ఇచ్చారు. సస్పెండ్ చేయడానికి గ్రౌండ్స్ వుండాలి కదా ?

శ్రీ డి. రాజశేఖర్ :— పెద్ద ఆయన గురించి నిర్ణయం చేయండన్నారు. మొట్టమొదట తెలియదు ఆ విధంగా తీర్మానం చేసివుండవచ్చుకాని తరువాత పెద్దవారు కూడా అతనిని ట్రాన్స్‌ఫర్ చేయాలని రెకమండ్ చేసారు. కనకదుర్గ దేవాలయంలో కొన్ని హోస్టులువుంటే అతను వాటినికూడా అమ్ముకోవడం జరిగింది. దానిగురించి మంత్రిగారికి ఒక లెటర్‌కూడా వ్రాశాను. అతనిని ట్రాన్స్‌ఫర్‌చేస్తే మరొక చోటికి వెళ్ళినా అట్లాగే ప్రవర్తిస్తాడు. అందువల్ల ట్రాన్స్‌ఫర్ కాకుండా సస్పెండ్ చేయమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు :— ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ ఈవేళ సాయంత్రానికి పంపిస్తాను, దీని గురించి ఇబ్బందిలేదు. సస్పెండ్ చేయడానికి వ్యవధి ఇవ్వండి. 15 రోజులలోగా రిపోర్టు తెప్పించి చర్య తీసుకుంటానని చెపుతుంటే దానికి కూడా ఒప్పుకోకపోతే ఎట్లా ? చర్య తీసుకొనడానికి బేస్ వుండాలి కదా ?

I must have a base to take action. How can I take action w thout any bese ?

శ్రీ వి. మోహనరంగారావు (విజయవాడ - తూర్పు) :— ఆయనపై విచారణ జరపడానికి ఎంక్వయిరీ ఆఫీసరును వేశాటు ఎంక్వయిరి పెండింగులో వుండగా సస్పెండ్ చేయటం ధర్మంకాదు. ఆయనను సమర్థించాలని మా ఉద్దేశంకాదు. రిపోర్టు వచ్చాక అతను తప్పు చేశాడో లేదో తెలుస్తుంది, అప్పుడు శిక్షించండి.

(అంతరాయము)

ఒక అధికారిని రక్షించవలసిన అవసరం మాకు లేదు. రిపోర్టు వచ్చాక చర్య తీసుకోవాలని కాని ఇప్పుడు సస్పెండ్ చేయడం పద్ధతి కాదని మనవి చేస్తున్నాను.

(ఈ సందర్భంలో సర్వశ్రీ దేవినేని రాజశేఖర్, యం. నరసింహులు, ఎస్. వేణుగోపాలచారి, టి. సీతారాం మొదలైన గౌరవ సభ్యులు అభ్యంతరం తెలిపి అతనిని సస్పెండ్ చేయాలని కోరారు)

Mr. Speaker :— I request all the Members to maintain decorum of the Huose

శ్రీ డి. రాజశేఖర్ :— అతను కరప్ట్ అని మినిష్టరుగారు కూడా చెప్పారు. 10-30 a.m. అలాంటప్పుడు అతనిని సస్పెండ్ చేయాలి.

Mr. Speaker :— The members must maintain decorum of the House. The Sentiments have been expressed. Do you want me to carry on the Business or adjourn it. Allegations were there-the Minister has answerd. what more is wanted? మీరూ మీ సెంటిమెంట్స్ ఎక్స్ప్రెస్ చేయవచ్చు. అందుకు ఒక పద్ధతి వుంటుంది. లాజికల్ కన్‌క్లూజన్‌కు పోవద్దు.

శ్రీ ఎస్. యతిరాజారావు :— ఇందులో రెండు భాగాలు వున్నాయి. అతను కాకినాడలో డిప్యూటీ కమీషనర్‌గా వున్నప్పుడు చేసిన అక్రమాల సంగతి ఒకటి. రెండవది కనకదుర్గ మల్లేశ్వర దేవాలయం అధికారిగా వుండి చేస్తున్న అక్రమాల గురించినది. మొదటివిషయంలో కమిషనర్‌గారు రిపోర్టు పంపించారు, దానిని నేను ఇంకా పరిశీలించలేదు. పరిశీలించాక ప్రైమాఫెసి కేసు వుంటే సస్పెండ్ చేయడానికి అభ్యంతరం లేదు, సస్పెండ్ చేస్తాము.

(అంతరాయము)

శ్రీ డి. రాజశేఖర్ :— ఆయనను సస్పెండ్ చేసి ఎంక్వయిరీ చేయించండి

(అంతరాయము. శ్రీ టి. సీతారాం తదితర గౌరవ సభ్యులు లేచి నిలబడి స్పీకర్‌గారి అనుమతిని కోరారు)

Mr. Speaker :— The Minister has already answered.

శ్రీ టి. సీతారాం :— మంత్రిగారు ఫైనాన్షియల్ మేటర్‌కు సంబంధించిన ఎలిగేషన్స్ ఏమీలేవన్నారు.

మిస్టర్ స్పీకర్:— వారు చెప్పింది మీరు ఫాలో కాలేదు. సస్పెండ్ చేయడానికి గ్రౌండ్ ఉండాలి. కాబట్టి రిపోర్టు వచ్చిన దాన్నిబట్టి సస్పెండ్ చేస్తామన్నారు. ఏమీ ఆధారం లేకుండా సస్పెండ్‌చేస్తే అతను కోర్టుకుపోతాడు, ఇబ్బంది వస్తుందని అన్నారు.

శ్రీ యస్. యతిరాజారావు :— ఎలిగేషన్స్‌లో మూడు ఎలిగేషన్స్‌లో మాత్రం ఫైనాన్షియల్ మేటర్‌కు సంబంధించినవని నేను చెప్పాను.

(అంతరాయము)

Sri T. Sitaram :— What is wrong in suspending the Officer?

Mr. Speaker (శ్రీ టి. సీతారాంగారిని ఉద్దేశించి) :— Why all the discussion Whatever Information was there, Minister has anwered. మీరు అడిగినదానికి సమధానం వచ్చింది. ఇంకాఏమి కావాలో చెప్పండి.

శ్రీ టి. సీతారాం :— సస్పెండ్ చేసి ఎంక్వయిరీ పెట్టించడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఎన్. యతిరాజారావు :— ఇందులో రెండు భాగాలున్నాయని చెప్పాను. అతను కాకినాడలో డిప్యూటీ కమీషనర్‌గా వున్నప్పుడు చేసిన పనులగురించి ఎంక్వయిరీ రిపోర్టు వచ్చింది. అది పెండింగులో వుంది, దాన్ని పరిశీలించాక ప్రైమాఫెసి కేసు వుంటే సస్పెండ్ చేయడానికి అభ్యంతరం లేదని చెప్పాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి :— అధ్యక్షా, 1986 జనవరిలో బద్రీనారాయణ అనే ఎడిషనల్ టౌన్ ప్లానర్ ఇంటిపై ఏ.సి.బి. వారు దాడి జరిపి లక్షలాది రూపాయలను స్వాధీనం చేసుకొన్నారు. అతనిని సస్పెండ్ చేయమని ఏ.సి.బి. వారు కోరినా ప్రభుత్వం అతనిని ఇంతవరకూ సస్పెండ్ చేయలేదు. నేను దీనిగురించి రూల్ 304 క్రింద నోటీసు ఇచ్చాను. అలాంటి అవినీతి పరుడైన అధికారిపై ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోలేదు ?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— కరీంనగర్‌లో ఐదుగురు హరిజనులను దహనం చేయడంపై కమిషన్ ఆఫ్ ఎంక్వయిరి రిపోర్టు ఇవ్వడం జరిగింది. అందులో

అక్కడి ఏ.సి.పి. తదితరులపై క్లియరు ఎలిగేషన్స్ ఉన్నాయి కాబట్టి వారిపై చర్య తీసుకోవాలని ఇక్కడ చర్చించడం జరిగింది. ఈ రోజు నుంచే తగిన చర్య తీసుకుంటామని ఐదు రోజుల క్రిందం మంత్రిగారు ఇక్కడ చెప్పారు. అప్పుడు మీరు కూడా వున్నారు. రికార్డ్సు చూడండి. అయిదు రోజులు అయిపోయినా ఏ చర్యా తీసుకోలేదు. నేను ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడంలేదు. వెంటనే చర్య తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారు జి.ఓ. కాపీలు సభ ముగిసేలోపల సభా సమక్షంలో పెడతామన్నారు. ఒక కాలేజీ లెక్చరర్ల సమస్య విషయంలో శివ తేదీలోగా ఒక ప్రకటన చేస్తామన్నారు. తమరు కూడా డైరెక్షన్ ఇచ్చారు. కాని ఇంతవరకూ వారిని పిలిచినట్టులేదు, మాట్లాడినట్టులేదు. హౌస్‌కు ఇచ్చిన అస్యూరెన్స్ అట్లాగేపోతే ఎలా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఈ రోజు ఎజెండాలో ప్లేసింగ్ ఆన్ ది టేబుల్ అంశం క్రింద ఇది వుంది !

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కరీంనగర్‌లో ఐదుగురు హరిజనులను దహనం చేసిన విషయం చర్చకు వచ్చినప్పుడు చర్య తీసుకొమ్మని తమరుకూడా డైరెక్షన్ ఇచ్చారు. కాని ఐదు రోజులు గడిచిపోయినా చర్య తీసుకోలేదు కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీ రిపోర్టు సభ ముందు పెట్టారు. బాధ్యులైనవారిపై చర్య తీసుకొమ్మని రిపోర్టులో చెప్పినా చర్య తీసుకోకపోతే రాష్ట్రంలోని హరిజనులకు ప్రభుత్వంపై నమ్మకంపోయే అవకాశం ఉంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. లా సెక్రటరీగారు, ఛీఫ్ సెక్రటరిగారు చూశాక కేసు, ముఖ్యమంత్రిగారు చూసి చర్య తీసుకొంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— జడ్జిగారు ఎంక్వయిరీ చేసిన తరువాత లా సెక్రటరీగారికిగాని, ఇంకెవరికిగాని అధికారంలేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అప్పటి ముఖ్యమంత్రిగారు. అప్పటి ఛీఫ్ సెక్రటరీగారు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అయ్యేంతవరకూ దీనిపై చర్య తీసుకోవద్దని వ్రాశారు. దానిపై నివేదిక ఇవ్వవలసిందిగా కోరాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ క్లియర్‌గా ఒక ఆర్డర్ పాస్ చేసిన తరువాత మళ్లా ఏమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు వ్రాశారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— మీరు డైరక్షన్ ఇవ్వండి అధ్యక్షా.

Mr. Speaker:— I will not interfere, and will not entertain such things in future.

శ్రీ ఎ. నరేంద్ర :— నేను తమరిని నిన్న అడిగితే మీటర్‌ఫ్యాక్టరీకి సంబంధించినది ఈవేళ ఎజెండాలో పెట్టిస్తాము అన్నారు అది ఎజెండాలో రాలేదు. నిన్న సభలో మంత్రిగారు చాగల్లు షుగరు ఫ్యాక్టరీ డైరక్టర్సు లిస్టు ఈరోజు టేబుల్ మీద పెడతామని హామీ ఇచ్చారు. నా టేబుల్ మీద అయితే లేదు. మీటరు ఫ్యాక్టరీకి సంబంధించి 304 క్రింద ఈ రోజు ఇస్తామని హామి ఇచ్చారు. నిన్న ప్రొద్దున్న ఎనౌన్సు చేశారు.

మిస్టర్ స్పీకర్ :— ఎజెండా ఆల్‌రెడీ ప్రిపేర్డ్. మూడవ తేదీకి అన్నాను.

శ్రీ పి. వెంకటపతి :— ఈ కాలేజీ లెక్చరర్సు విషయమై ఎడ్యుకేషన్ మినిస్టరుగారు చెపుతాము అన్నారు.

Mr. Speaker :— I will ask him

ఎక్సైజ్ శాఖమంత్రి (శ్రీ ఎమ్. పద్మనాభం) :— నరేంద్రగారు అడిగిన విషయం నేను ఒకటి రెండు రోజులలో వారికి అందజేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— సభకు సంబంధము లేదా?

Mr. Speaker:— Tomorrow you may place on the Table.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— మంత్రుల టెలిఫోన్ నెంబర్సు మారిపోయాయి. ఒక ఫ్రెష్ టెలిఫోన్ నెంబర్సు లిస్ట్ సప్లయి చేయండి.

మిస్టర్ స్పీకర్ :— అది సెక్రటరీ గారికి చెపితే పోతుంది. సెక్రటరీగారు ఒక అప్ టు డేట్ లిస్టు ఇవ్వండి.

## MATTERS UNDER RULE 304

re : Investigation by C.B.C.I.D. into double murder case of Manchikallu Village of Guntur District.

శ్రీ ఎన్. కృష్ణమూర్తి (మాచెర్ల):— అధ్యక్షా, మే 12, 1986న మంచికల్లు డబుల్ మర్డరు కేసులో సిబిసిఐడి వారి రిపోర్టుప్రకారం డి.ఎస్.పిని, సి.ఐని, హెడ్‌కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేయమని రికమెండ్ చేశారు. కాని సి.ఐని హెడ్ కానిస్టేబుల్‌నుమాత్రమే

re : Investigation by C.B.,C.I.D. into double murder case of Monchikallu village of Guntur District.

సస్పెండ్ చేశారు. డి.ఎస్.పిని ఇంతవరకు సస్పెండ్ చేయలేదు. దీనికి కారణం ఏమిటో అర్థంకావడం లేదు. ఈ డి.ఎస్.పి గారు వచ్చిన తరువాత మాచెర్ల, గురజాల తాలూకాలలో 40 మర్డర్స్ జరిగాయి. దీనికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు. గుంటూరు ఎస్.పి. డిఐ.జి గారు కూడా ఈయనను ట్రాన్స్‌ఫరు చేయమని చెప్పినా కూడా ఈ సత్తెనపల్లి డి.ఎస్.పి గారిని ఇంతవరకు ట్రాన్స్‌ఫరు చేయలేదు, ఇంతవరకు ఆయన మీద ఏ మాత్రమూ చర్య తీసుకోలేదు. దీనికి కారణం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, గుంటూరుజిల్లా, గురజాల తాలూకా, మంచికల్లు గ్రామం దగ్గర 12-5-1985న రెండు హత్యలు జరిగిన మాట వాస్తవమే, ఇదే సందర్భములో అదే గ్రామములో మళ్ళీ 16-11-85న కూడా ఒక హత్య జరిగింది. ఆ గ్రామములోని రెండు వర్గాల మధ్య తగాదాల వల్ల ఈ హత్యలకు దారితీసాయి. హత్యలకు సంబంధించిన సందర్భములో పోలీసు అధికారులు హెడ్ కానిస్టేబుల్ నుంచి డి.ఎస్.పి దాకా వారు తమ విధి సక్రమంగా నిర్వహించారా లేదా అనే దాని మీద ఈ రెండు హత్యలకు సంబంధించి ప్రభుత్వమే సి.బి సి ఐ.డి.ని ఎంక్వైయిరీ చేయమని చెప్పడం, సి.బి.సి.ఐ.డి. వారు ఎంక్వైయిరీ చేసి ఈ కేసుకు సంబంధించిన వారిపైన ఛార్జిషీట్ కూడా వారే కోర్టులో పెట్టారు. అక్కడి సి.ఐ, ఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్— ఈ ముగ్గురిని సస్పెండ్ చేయడం జరిగింది, అంతేగాకుండా సి.బి సి.ఐ.డి రిపోర్టుమీద డి.ఎస్.పి. మీద ఏమి చర్య తీసుకున్నారని కృష్ణమూర్తిగారు అడిగారు. దీనిపైన గౌరవసభ్యులకు తమ ద్వారా హామీ ఇస్తున్నాను. ఒక పోలీసు ఉన్నతాధికారిచేత, అక్కడ కేసుకు సంబంధించిన మెరిట్స్ పైన కోర్టులో సి.బి.సి.ఐ.డి వారు కోర్టులో ఛార్జిషీట్ పెట్టారు కనుక మెరిట్స్ మీద మాట్లాడితే సబ్‌జుడిస్ అవుతుంది కాబట్టి దాని లోకి పోకుండా, అక్కడి పోలీసు అధికారులు, హెడ్ కానిస్టేబుల్ నుంచి డి.ఎస్.పి.దాకా చేసినటువంటి అవకతవకల విషయం పైన ఒక డి.ఐ.జి రేంక్ అధికారిచేత దర్యాప్తు జరిపించి చర్య తీసుకుంటామని తమ ద్వారా హామీ ఇస్తున్నాము.

శ్రీ మహమ్మద్ జానీ:— మంచికల్లు గ్రామములో 12-5-1985న నరిసిరెడ్డి, చల్లా లక్ష్మయ్య అనే ఇద్దరు తమ పొలాల్లో పనిచేసుకుంటూ ఉంటే ఈ ఎర్రపనేని లక్ష్మయ్య దాదాపు 100 మందితో తన నాయకత్వంతో పొలములో పని చేస్తున్న వారిపై మారణాయుధాలతో, బాంబులతో, కత్తులతో, కర్రలతో, బరిసెలతో దాడి చేసి వారిని

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

దారుణంగా పొలంప రోజే చంపడం అనేది జరిగింది. జరిగిన ఈ సంఘటనను క్షణ నిముషాంలోనే మంచికల్లు గ్రామములో ఉన్న హెడ్ కానిస్టేబుల్‌కు ఇలా జరిగిందని ప్రజలు చెప్పారు. వెంటనే పొలములో ఆ సంఘటన జరిగిన చోటికి హెడ్ కానిస్టేబుల్ వెళ్ళి మరణవాంగ్మూలము ఖచ్చితముగా తీసుకోవడం అనేది జరిగింది. ఈ విషయం పై అధికారులకు తెలియజేయడం అనేది జరిగింది. ఆ ఏరియాకు సంబంధించి ఉన్న సత్తెనపల్లి డి ఎస్ పి కావాలని ముద్దాయిలను రక్షించాలనే దురుద్దేశముతో హెడ్ కానిస్టేబుల్‌ని బెదిరించి అక్కడ ఉన్న ఎస్.ఐ కావాలని చెప్పి డిక్టేట్ చేస్తే వ్రాసినదేకాని ఇది మరణ వాంగ్మూలం కాదని చెప్పేసి ఆయన తన రిపోర్టును సవరించుకోవడం జరిగింది. ఈ డి.ఎస్ పి ఈ విధంగా ముద్దాయిలకు రక్షణ చేసే కార్యక్రమంలో భాగంగా తుమ్మలపల్లిలో రెండు హత్యలు, పులిపాకలో ఒక హత్య, కాకాలపాడులో ఒక హత్య, దానిలాంలో ఒక హత్య, పోతగణేశ్‌పాడులో ఒక హత్య మొత్తం వరుసగా హత్యలపరంపర జరుగుతూ ఉంది. ఇలాంటి డి.ఎస్.పి మీద ప్రభుత్వం మంచి ఉద్దేశముతో సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ పెట్టడం జరిగింది. సి.బి సి.ఐ.డి ఒక నివేదికను కూడా ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. దానిలో నిర్దుష్టముగా, సమగ్రంగా, సంపూర్ణముగా ఈ డి.ఎస్.పి., ఏకపక్షముగా వ్యవహరించడం జరిగిందని కూడా చెప్పడంజరిగింది. అయితే ప్రభుత్వం నేటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. పైగా ఎస్.పి., డి.ఐ జిలు కూడా ఈ డి.ఎస్.పి ఏకపక్షముగా వ్యవహరిస్తున్నాడని ప్రభుత్వానికి నివేదిక పంపడం కూడా జరిగింది. దురదృష్టవశాత్తు న్యాయం పక్షాన పనిచేస్తున్న ఎస్ పి. సత్యనారాయణగారిని ఈ ప్రభుత్వం ఏకపక్షముగా ట్రాన్స్‌ఫర్ చేసింది తప్ప ఏకపక్షముగా వ్యవహరిస్తూ ప్రభుత్వాన్ని, ప్రజలను మోసం చేస్తున్న డి.ఎస్.పిని అక్కడ పెట్టడం జరిగింది. ఇంత అన్యాయంగా, అవినీతిపరుడుగా ఉన్న డి.ఎస్.పి.ని సస్పెండ్ చేసి అతనిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ముఖ్యమంత్రిగారినుంచి కావాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఇందులో సి.బి.సి.ఐ.డి.వారి నివేదికలో డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరి జరిపించి, చర్య తీసుకోవాలని చెప్పారు. దానికి నేను హామీ ఇచ్చాను. డి.ఐ.జి. ర్యాంకు అధికారితో ఎంక్వయిరీ జరిపి, ఎవరి తప్పు అయితే వారిపైన చర్య తీసుకుంటాము.

గౌరవసభ్యుడు :— అధ్యక్షా, మంచికల్లు జంట హత్యలకు సంబంధించి సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చారు. వారి రిపోర్టు ఆధారంగానే సర్కిల్ ఇన్స్‌పెక్టరుని, హెడ్

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

కానిస్టేబుల్‌ని సస్పెండ్ చేశారు. డి.ఎస్.పి.ని చేయమని చెప్పినా, చేయలేదు సి.బి.సి.ఐ.డి. రిపోర్టుని మంత్రిగారు చదువుతారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అది చదవడానికి వీలులేదు. మాకు ఇచ్చిన రిపోర్టు అది. డి.ఎస్.పి ని సస్పెండ్ చేయాలని సి.బి.సి.ఐ.డి. రిపోర్టులోలేదు ఉన్నతాధికారితో ఎంక్వయిరీ జరపించి, తప్పకుండా డి.ఎస్.పి.ది తప్పు అని తేలితే చర్య తీసుకుంటాము.

గౌరవసభ్యుడు :— సి.బి.సి.ఐ.డి.అన్నది కూడా ప్రభుత్వంలో భాగమే. పోలీసు కంటే వారు బాగా దర్యాప్తు చేస్తారని వారికి అప్పగించారు. వారి రిపోర్టుని అమలు చేయమన్నారు. హెడ్ కానిస్టేబుల్‌ని, సర్కిల్ ఇన్స్‌పెక్టరుని సస్పెండ్ చేశారు. డి.ఎస్.పి.ని ఎందుకు చేయలేదు? రెండు సంవత్సరాలలో 42 హత్యలు జరిగాయి.

శ్రీ ఎ ధర్మారావు (దుగ్గిరాల) :— అధ్యక్షా, ఈ జంట హత్యలు జరిగిన తరువాత సబ్ఇన్స్‌పెక్టరు మరణ వాంఙ్మూలం తీసుకోవడంలో కరెక్టు రిపోర్టు చేశారు అని సి.బి.సి.ఐ.డి.లో తేలింది. దానిని తప్పు రిపోర్టు అని, ఆ సబ్ ఇన్స్‌పెక్టరుని సస్పెండు చేయడమూ, ఆ తర్వాత మరొక రిపోర్టుని ఒక దానిని డి.ఎస్.పి. సబ్మిట్ చేయడం జరిగింది. దాని వల్ల ఇనిషియల్ స్టేజిలో కేసు డామేజ్ అయింది. చివరకు ఎక్స్‌పర్ట్ వద్దకు పంపి వేలిముద్రలు తనఖీ చేసిన తరువాత, సబ్ఇన్స్‌పెక్టర్ చేసినదే కరెక్టు అని, డి.ఎస్.పి. చేసినది తప్పు అని తేలింది. సి.బి.సి.ఐ.డి. దానిని అంగీకరించి, చార్జిషీటు దాఖలు చేశారు. ఆ ప్రకారం న్యాయంచేయడానికి ప్రయత్నం చేసిన ఎస్.ఐని. నానాబాధలూ పెట్టారు. డెలిబరేట్‌గా తప్పుచేసిన డి.ఎస్.పి.ని చర్య తీసుకోకుండా, కనీసం బదిలీ అయినా చేయకుండా ఉండడం శోచనీయం ఆ జిల్లా ఎస్.పి. ఈ కేసుని దర్యాప్తు చేసిన సి.బి.సి.ఐ.డి. కూడా డి.ఎస్.పి సి.ఐ.హెచ్.సి ముగ్గురు కలసి ఫ్రాడ్ చేశారని. ఎస్.ఐ. న్యాయం చేశాడని అన్నారు. సి.బి.సి.ఐ.డి.వారు, స్పెసిఫిక్‌గా డి.ఎస్.పిని సస్పెండ్ చేయాలి అనకపోయినా అతనిది తప్పని, దారుణమైన చర్య అని స్పష్టంచేశారు. అయినప్పటికి కనీసం ట్రాన్స్‌ఫర్ అయినా చేయకుండా ఉన్నారు. అతని హయాంలో ఎన్నో హత్యలు జరిగాయి. అటువంటప్పుడు అదే డి.ఎస్.పి.ని అక్కడ ఉంచడం న్యాయం కాదు. కనీసం ట్రాన్స్‌ఫర్ చేస్తారా?

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

మిస్టర్ స్పీకర్ :— ధర్మారావుగారు, మీరు లాయర్ కనుక చెబుతున్నాను. డి.ఎస్.పి. సూపర్వైజింగ్ ఆఫీసర్.

శ్రీ. వి. ధర్మారావు :— అధ్యక్షా, ఆ డి.ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ :— రిపోర్టులో వెలితే అతని మీద చర్య తీసుకుంటారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు పాయింట్ ఏమంటే సి బి.సి.ఐ.కి మీద ప్రభుత్వానికి నమ్మకం ఉందా అనేది మా ఉద్దేశం. వారి రిపోర్టు ప్రకారం వారు రికమండ్ చేస్తే ట్రాన్స్‌ఫర్ చేయలేదు. ప్రభుత్వానికి డి.ఎస్ పి. మీద అంత ప్రేమ చూపవలసిన అవసరం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :— రిపోర్టులో లేదుకదా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ధర్మారావు చెప్పారు. కోర్టులో చార్జి షీటు పెట్టారు. కనుక అది సబ్‌జుడిస్. సి బి.సి.ఐ.డి. చెప్పిన దానిలో డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిపి, చర్య తీసుకోమన్నారే కాని అంతకు మించి చెప్పలేదు. వెంటనే ఎంక్వయిరీ చేయించి. తప్పకుండా ఎవరిది తప్పయితే వారిమీదచర్య తీసికుంటామని స్పష్టంగా నేను హామీ ఇచ్చాను. సి.బి.సి.ఐ.డి. ఎక్వైయిరి చేయాలని ప్రభుత్వమే నిర్ణయించి వేసింది. వాస్తవాన్ని బయటపెట్టడం కోసమే వేశాము. డి.ఐ.జి. స్థాయి అధికారితో ఎంక్వైయిరీ చేయించి. ఆ రిపోర్టు మేరకు చర్య తీసుకుంటాము. ఇందులో సందేహపడవలసిన అవసరంలేదు. ఎవరినీ కాపాడవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— మంత్రిగారు డి.ఐ.జి.తో ఎంక్వయిరీ జరిపేముందు ఆ డి.ఎస్పి.ని అక్కడ ఉంచితే న్యాయం జరగదు. న్యాయంగా విచారణ జరపాలి అంటే ట్రాన్స్‌ఫర్ చేయండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఎంక్వయిరీ అంటే పేపర్, లాప్సెస్....

(ఇంటరప్షన్)

గౌరవసభ్యులు లాప్సెస్ ఉన్నాయి అన్నారు. అవి దృష్టిలో పెట్టుకునే ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ట్రాన్స్‌ఫర్ కోరకు ఎంక్వయిరీ అవసరంలేదు.

re : Investigation by C.B., C I D. into double murder case of Manchikallu village of Guntur District.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు ఖచ్చితంగా ఎట్టి పరిస్థితులలో, ఏది ఏమైనా, ఆరు నూరైనా, నూరు ఆరైనా ఆ డి.ఎస్.పిని ప్రొటెక్ట్ చేయాలని ఖచ్చితమైన నిర్ణయంలో ఉన్నారు. ఆ డి.ఎస్.పి. మంత్రిగారికి బంధువో, ముఖ్యుడో, స్నేహితుడో నాకు తెలియదు. సర్కిల్ ఇన్స్పెక్టరుని, హెడ్ కానిస్టేబుల్‌ని సస్పెండ్ చేశారు న్యాయంగా పని చేయాలి అనుకుంటే ఇన్స్పెక్టరుని సబ్ ఇన్స్పెక్టరుని కానిస్టేబుల్స్ అందరిని తీసేసారు. అసలు ఈ డి.ఎస్.పి వల్ల ఎన్ని నష్టాలు వచ్చాయో, ఎన్ని అరాచకాలు జరిగాయో ? రెండు నెలల కాలంలో ఈ పర్టిక్యులర్ డి.ఎస్ పి.కు సంబంధించిన డివిజనులో కనీసం అరడజను హత్యలకు తక్కువ లేకుండా జరిగాయి. సి,బి.సి.ఐ.డి. ఎంక్వైయిరీ చేసి, అతడిని ట్రాన్స్ఫర్ చేయాలని అంది. ఇంటెలిజన్స్ ఐ.జి, చెప్పారు. ఎస్.పి. చెప్పారు. డి.ఐ.జి. చెప్పారు. వారంత చెప్పినా చేయలేదు. అంటే ట్రాన్స్ఫర్ చేయడమంటే మంత్రిగారి దృష్టిలో పనిష్ మెంటేమో నాకు తెలియదు. కాని అతడిని అక్కడే ఉంచి, ఎంక్వైయిరీ చేయిస్తారుంట. అంటే ఖచ్చితంగా వారి మాట వింటారు అనుకున్న డి.ఐ.జి, అధికారినో, ఐ.జి.నో పంపి ఈ పర్టిక్యులర్ డి.ఎస్.పి. పూర్తిగా "ప్రత్తి విత్తనం" లాంటి వాడు అతను చాలా మంచివాడు అని సర్టిఫికెట్ ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారా ? లేకపోతే మామూలుగా పాడిందే పాటరా పాచిపళ్ళ దాసరి, అనే ప్రకారం తమ పార్టీ వారికి ఒకలా కాంగ్రెసు వారికి ఒకలాచేస్తూ ఈ ప్రభుత్వాన్ని నడుపుతారా ? తమకు బుద్ధి పుట్టిన రీతిలో లా అండ్ ఆర్డర్‌ని అడ్మినిస్టర్ చేస్తామని అనుకుంటున్నారా ? దయచేసి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :— ఎడ్జెక్టివ్‌లను ఉపయోగించే బదులు, పాయింట్‌కి రండి.

All such expressions will not help strengtehn your case. Why do you use all the 'Adjectives'? You may speak to the point, What is the good of blaming the Government, every time you speak. I have observed every time you would question Governmetn's competency

Dr. Y.S. Rajshekhar Reddy :— If the Government does such things with ulterior motive, it is for people's representative to bring this to the notice of the House.

Mr. Speaker :— Please speak to the point.

re: Investigation by C.B., C.I.D. into double murber case of Manchikallu village of Guntur District.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— తాను చెప్పిన డి.ఐ.జి. అట, తాను చెప్పిన ఐ.జి.ట. ఇంకొక డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆ డి.ఎస్.పి. నాకు బంధువు కాదు కాని రాజశేఖరరెడ్డి గారికి సన్నిహితుడేమో నాకు తెలియదు. ఆయన పాత కల్చర్ మాకు అలవాటు చేయాలి అనుకుంటే ఇప్పుడప్పుడే మాకు అబ్బేదికాదు. మా వరకూ మేము సిన్సియరుగానే ఉన్నాము. సి.బి.సి.ఐ.డి.ని వేమే వేశాము. జనరల్‌గా పోలీసు అధికార్లు మంచే చేస్తారని అనుకుంటాను. తప్పు చేసిన వారిని శిక్షించిన సందర్భాలు న్నాయి. నా ధోరణి మంచి చేస్తే సమర్థించడమూ, తప్పు చేస్తే తొలగించడము. రాజశేఖరరెడ్డి గారికి హామీ ఇస్తున్నాను. ఈ డి.ఎస్.పి. తప్పు చేస్తే రక్షించవలసిన ఖర్గతికి నేను దిగజారలేదు. సి.బి.సి.ఐ.డి.నే చెప్పింది. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరి చేయాలన్నారు. దానిలో ప్రతి వితనమో, పుచ్చు విత్తనమో, ఏమో తేలతాడో నాకు తెలియదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఎంక్వయిరీ చేసి, అతడని ట్రాన్స్‌ఫర్ చేయాలని చెబుతూ, ఈయన మీద అనుమానం ఉన్నట్లు చెప్పారు. డి.ఐ.జి. ఐ.జి. అతడిని ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. ప్రభుత్వానికి, మంత్రిగారికి సంబంధంలేదు అన్నారు. చాలా సంతోషము. ఆ సంబంధం లేదు అనేది రుజువు కావాలంటే అతడిని ట్రాన్స్‌ఫర్ చేయాలి. ప్రభుత్వం దీనిని ప్రెస్టేజ్ ఇస్యూగా తీసుకోకుండా అతనిని ట్రాన్స్‌ఫర్ చేసి, ఎంక్వయిరీ చేస్తే పోయేది ఏమీలేదు.

11-00 a.m. శ్రీ వసంత నాగేశ్వరరావు :— బాగారెడ్డిగారు చెప్పిన దానిని నేను రెస్పెక్టు ఇస్తున్నాను. నేను ఒక్కటే చెబుతున్నాను. అర్థం చేసుకోండి. న్యాయం చేస్తాను అని అస్యూరెన్సు ఇస్తున్నాను. ఎంక్వయిరీ రిపోర్టులో వచ్చేదానిని తుచ తప్పకుండా అమలుచేస్తాను. ప్లీజ్ నాకు ఆ అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షను)

శ్రీ ఎం. బాగారెడ్డి :— చాలా సంతోషం. నేను అంటే చాలా రెస్పెక్టు ఉందని గౌరవ మంత్రిగారు అన్నారు. నేను మాత్రం పనిష్‌మెంటు ఇవ్వమని అనడం లేదు. చాలా పెద్ద పెద్ద ఆఫీసర్సును ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాము. ఇంతా, అంతా అని కాదు 1 శాతమో, రెండు శాతమో ఇన్‌వాల్వ్‌మెంటు ఉందని రిపోర్టుల ద్వారా మీరు చెప్పిన

మాటలవల్ల తెలుస్తున్నది. అటువంటి దానికి ట్రాన్స్‌ఫర్ చేస్తే పనిష్‌మెంటు కాదు. పోలీసు ఆఫీసర్సును ఇంత షీల్డ్ చేయవలసిన అవసరం ఏముంది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ట్రాన్స్‌ఫరు పనిష్‌మెంటు కాదు సర్. అతను గిల్టీ అని తెలిస్తే పనిష్‌మెంటు ఇద్దాము. ఆదేనేను అనేది.

డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— అతను మీ బంధువా? హితుడా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— మీకు స్నేహితుడేమో మరి నాకు తెలియదు.

(ఇంటరప్షను)

Dr. Y S. :— Rajasekhara Reddy :— You are trying to protect him.......

Mr. Speaker :— Don't discuss among yourselves. You have to address me and through me the House. Somehow, we are losing the decorum of the House.

శ్రీ ఎం. బాగారెడ్డి :— తమరు మా రెస్క్యూకి రావాలి.

Mr. Speaker :— I have already suggested. Several times I have been coming.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ట్రాన్స్‌ఫరుకు ఎందుకు ఇంత పట్టం పట్టాలి మంత్రిగారు?

శ్రీమసాలఈరన్న (ఆలూరు) :— అధ్యక్షా, తమరు కూడా న్యాయవాదులే. 5, 6 నెలల లోపల ఇన్ని హత్యలు జరిగాయి అంటే, డిఎస్.పి జోక్యం ఉందని సభ వారందరూ మనవి చేశారు. మంత్రిగారు ఒప్పుకొన్నారు. కనీసం ట్రాన్స్‌ఫరు చేసయినా విచారణ చేయిస్తే బాగుంటుంది. మీకు కూడా బాగా అనుభవం ఉంది. క్రిమినల్ కేసులు చేపట్టే లాయరుగా ఉద్యోగం చేసారు. తమరు దయచేసి మంత్రిగారికి మీరే ఆర్డరు ఇవ్వాలి. అందుకే మిమ్మలను అడుగుతున్నాను. ప్రతి ఒక్క దానికి మంత్రిగారు ఏమి చెబుతారు? ఈ ప్రభుత్వం ముందాడితే వెనుకాడదు, వెనుకాడితే ముందాడదు. అట్లా కాకుండా దయచేసి న్యాయం చేయండి. అతనిని బదిలీ చేయండి. మీ సొమ్ము ఏమీ పోదు కదా? ఒక్క ఇంకే గదా ఖర్చు అయ్యేది. అట్లా అయితేనే న్యాయం జరుగుతుంది.

re : Investigation by C.B., C I.D. into double murder case of Manchikallu village ot Guntur District.

మిస్టర్ స్పీకర్ :- సామూహికంగా ఒక్కసారే ఆన్సర్ ఇస్తారు. మంత్రిగారు, ఐదర్ స్పెన్షన్ ఆర్ ట్రాన్స్‌ఫరు.

డా. వి. వెంకటేశ్వరరావు (హనుమకొండ) :- అధ్యక్షా, డి.ఎస్.పి. టెర్రి టోరియల్ జ్యూరిస్‌డిక్షన్‌తో మర్డర్సు జరిగాయన్న విషయం మంత్రిగారి స్టేటుమెంటుతో స్పష్టం అవుతోంది. సి.బి సి.ఐడి రిపోర్టుతో 4 ఆఫీసర్సు మీద యాక్షన్ తీసుకోవడానికి స్పష్టమయిన రికమెండేషన్ ఉంది. వారు ఇచ్చిన రిపోర్టుతో ముగ్గురు ఆఫీసర్సును మాత్రమే రిపోర్టుకు అనుగుణంగా సస్పెండు చేయడం జరిగింది. డి.ఎస్.పి ఎడల ప్రత్యేకంగా పక్షపాత వైఖరి అవలంభించడం వల్ల రాజ్యాంగ తంత్రంలో రాజకీయ కుతంత్రం ఉన్నట్లు అర్థమవుతోంది. దయచేసి ప్రభుత్వ పరంగా ఎప్పుడయితే సి.బి.సి. ఐ.డి ఎంక్వయిరీ చేయడానికి అంగీకరించారో, వారి నుంచి రిపోర్టు తెప్పించారో, వారు ఇచ్చిన రిపోర్టును గౌరవించి శాంతిభద్రతలు కాపాడడానికి ప్రత్యేక ధర్మంగా, విద్యుక్త ధర్మంగా గుర్తించి మీ ద్వారా మంత్రిగారు ఈ డి.ఎస్ పిని కనీసం డి.ఐ.జి రిపోర్టు వచ్చేలోగా వారిని ట్రాన్స్ఫరు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. దయచేసి మీరు సభ్యుల అభిప్రాయాన్ని అంగీకరించండి మన్నించండి. మీ పార్టీవాళ్ళు కూడా ట్రాన్స్‌ఫరు చేయడం సమంజసం అనే అభిప్రాయంతో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ :- వాళ్ళేమో చెప్పలేదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు :- చెప్పకనే చెబుతున్నారు.

**I appeal to the Chair kindly to prevail upon the Hon' ble Minister to take appropriate action.**

మిస్టర్ స్పీకరు :- మంత్రిగారూ చెప్పండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :- అధ్యక్షా, నేను ఇందాకనే ఫుల్‌స్టాప్ చెప్పాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :- అధ్యక్షా, తమరు ఇంత ఉదారంగా ఈ క్వెశ్చన్ కొరకు సమయం ఇచ్చారూ అంటే దానిలో అర్థం బహుశా మంత్రిగారు అర్థం చేసుకొన్నారు అనుకొంటున్నాను. ఎప్పుడయినా మన ప్రిస్టేజ్ పెరగాలంటే కేవలం ఆఫీసర్సును ప్రొటెక్టు చేయడం వల్లనే పెరగదు. తప్పు చేసినప్పుడు పనిష్‌మెంటు కూడా ఇవ్వవలసి ఉంటుంది. ఇది పనిష్‌మెంటు కాదు. పనిష్‌మెంటు ఇవ్వాలని మేము చెప్పడం

re : Investigation by C.B , C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

లేదు. ట్రాన్స్‌ఫరు పనిష్‌మెంటు కాదు. మంత్రిగారు రియలైజ్ చేయాలి. స్పీకరుగారు కూడా ఇంత టైము ఎందుకు ఇచ్చారన్నది రియలైజ్ కావాలని చెబుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు:— అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులు బాగారెడ్డిగారికి, ఇతరులకు కూడా నేను ఒక సూచన చేస్తున్నాను వారు రూల్ 304 క్రింద ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చు. ప్రభుత్వానికి ఇందులో చెప్పవచ్చు మంత్రిగారు అన్సరు చేసిన తరువాత, వారు కోరిన రీతిగానే ఆన్సరు చెప్పాలని పట్టుబట్టడం ఉందే, అది బాగా కనపడడంలేదు. నేను ఒక్కటే చెబుతున్నాను. రాగద్వేషాలకు అతీతంగా డి.ఐ.జితో ఎంక్వయిరీ చేయించి, ఆన్ ఫాక్ట్స్ నేను చర్యతీసుకొంటాను అని అనేకసార్లు అస్యూరెన్సు ఇచ్చాను. దీనితో ఇంకా ఎక్కువగా గానీ, భిన్నంగా గానీ చెప్పదలచుకోలేదు.

(ఇంటరప్షను)

**Dr. Y.S. Rajasekhara Reddy** :— Transfer is not at all a punishment.

Sri M. Baga Reddy :— Somehow this is not fair on the part of the Home Minister.

(ఇంటరప్షను)

మిస్టర్ స్పీకరు:— ఇంత టైము ఇచ్చినా సంతృప్తి లేకపోతే ఎలా? అరగంట పైనే అయిపోయింది. వేరే బిజినెస్ లేదా? You cannot compel. As of right you cannot ask.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :— అధ్యక్షా, సరయిన జవాబు రాలేదు.

Mr. Speaker :— The Minister need not reply in the fashion in which you require.

(ఇంటరప్షను)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు సరిగా సమాధానం చెప్పడంలేదు. మీరే సరిగా సమాధానం చెప్పించాలి.

re Investigation by C B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

మిస్టర్ స్పీకరు :— విషయాలన్నీ సక్రమంగా చెప్పడం జరిగింది. You leave the administrative actions to the Government. You can not dictate here in the House.

(ఇంటరప్షను)

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :— కనక దుర్గా టెంపుల్ విషయంతో పాలక వర్గం అంగీకరించింది. దీనికి చేయడానికి ఏమిటి?

మిస్టర్ స్పీకరు :— అది వేరు. మూడు సంవత్సరములు అయిపోయింది. అదివరకే ట్రాన్సఫరు ఆర్డర్సు ఇస్యూ చేయడం జరిగింది. ప్లీజు రిజన్ టుమి. మార్చి అయిపోయింది కదా. Now that March is over, immediately he was transferred. Next, matters under Rule 304.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ఇక్కడ ప్రివిలేజు ఇన్వాల్వ్ అయింది. The House is being fed with wrong information by the Minister. మేము ఖచ్చితంగా చెబుతున్నాము. This DSP is at fault He has to be transferred. స్పెసిఫిక్ రికమెండేషను పంపించారని చెబుతున్నాము. అట్లాగే ఈ స్పెసిఫిక్ డి. ఐ. జి. విజయరామారావుగారు అనుకొంటున్నాను. He has specifically enquired into the case and has come out with a positive recommendation to transfer the concerned DSP. మరిమంత్రిగారేమో ఆ రిపోర్టుతో అటువంటిదేమీ లేదు అని అర్థం వచ్చేటట్లు ఇక్కడ చెబుతున్నారు. He is trying to mislead the House.

Mr. Speaker :— (To Dr. Y. S. Rajasekhara Reddy) you should know. You are an experienced legislator and also former Minister. They are all privilege documents. You cannot compel him to disclose them here. How do you base on that? Please tell me. No. privilege is involved.

(Interruptions)

Your information may be hundred percent true. I am not challenging or questioning your statement.How can you base any privilege

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

on the ground that some report is with the Government. That is in-between the Government and the Department.

Dr. Y. S. Rajasekhara Reddy :— Is it a fact or not ? If it is a fact.......సార్ మాకు వున్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం చెబుతున్నాము.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం):— తమరు ప్రివిలైజ్డ్ డాక్యుమెంట్ అన్నారు. మెంబర్స్ అందరూ ధైర్యంగా సి.ఓ.సి.ఐ.డి. రిపోర్టులో క్లియర్‌గా డి.ఎస్.పి,సి. ట్రాన్స్‌ఫర్ చేయమని చెప్పి వున్నది అన్నారు. అలాంటప్పుడు సభకు ఆ డాక్యుమెంటును చూపించే అవకాశం లేకపోయినా తమకు చూపించవచ్చుగదా.

మిస్టర్ స్పీకర్ :— ప్రభాకరరావుగారు నేను ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను ఫాలో అయితే ఈ క్వశ్చన్ అరైజ్ కాదు.

What I have said is, you are not going to basc any privilege motion on the ground that there is some report with the Government.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ప్రివిలైజ్ విషయం మాట్లాడడం లేదు, if it is a secret document. డాక్యుమెంట్స్ స్పీకర్ దగ్గర పెట్టడంలో తప్పు ఏమీ లేదుగదా.

(ఇంటరప్షన్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— రాజశేఖరరెడ్డిగారు అన్న మాట సి,బి.సి.ఐ డి. వారేమో ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిపించమని ఆదేశించారు. నేను వెంటనే డి,ఐ.జి.ని చేయడానికి ఆదేశం ఇచ్చాననే విషయం చెప్పాను. అనేక విషయాలు వారు సూచించారు. కాని నేను డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ తరువాత యాక్షన్ తీసుకొంటానని అంటున్నాను.

(ఇంటరప్షన్)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— ఇప్పుడు డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

చేయించాలని అడగడం బాగానే వుంది. పోనీ ఆ డాక్యుమెంట్స్ సంగతి చెప్పి చూడ వచ్చుగదా. దీనిలో అభ్యంతరం ఏమి వుంటుందండి.

(ఇంటరప్షన్)

(కాంగ్రెస్ పక్షంపైపు నుండి కొందరు ఏదో మాట్లాడారు)

Mr. Speaker :— I am not going to give any chance. Do you compel me to do it ? Matters under Rule 304.

శ్రీ పి. జైపాల్ (పరకాల):—అధ్యక్షా, మన రాష్ట్రంలోని ఈ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌యొక్క వుద్దేశ్యం దాదాపు రాష్ట్రంలోని ఒక కోటి మంది హరిజనుల ఆస్థిపాస్తులను మెరుగుపరచడం ....

(ఇంటరప్షను)

శ్రీ ఎ· నరేంద్ర :— హౌజ్ శాంతంగా వుంటేనే బాగుంటుంది. ఇలా గందరగోళంగా వుంటే ఎవరు మాట్లాడి ఏమి ప్రయోజనం.

మిస్టర్ స్పీకరు :— హౌజ్‌ను మనం కంట్రోల్ చేయడం జరుగుతుంది. అందుకే మాట్లాడమని అంటున్నాను. జైపాల్‌గారు మాట్లాడండి.

శ్రీ డాక్టరు వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— మంత్రిగారు కావలసి మిస్‌లీడ్ చేస్తున్నారు. ఇదెక్కడి న్యాయమండి.

(ఇంటరప్షన్)

మిష్టర్ స్పీకరు :— బాగారెడ్డిగారు మీరు కొంచెము కంట్రోల్ చేయాలి.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఒక్క మాట చెప్పితే క్లోజు చేయిస్తాము, మంత్రి గారు ఇప్పుడే చెప్పారు. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేయించమని సి.బి.సి.ఐ.డి. వాళ్ళు వ్రాసారని ....

మిస్టర్ స్పీకరు :— అందరు మాట్లాడినట్లు మీరు కూడ ఆవేశపడితే ఎలా?

శ్రీ ఎం బాగారెడ్డి :— సి.బి.సిఐ.డి. రిపోర్టు డిపార్టుమెంటల్ చేయమని వ్రాసినారన్నారు. అందులో ఈయనను ట్రాన్స్‌పరు చేయమని వ్రాయలేదా ? మంత్రి గారు ఆ సంగతి చెబితే బాగుంటుంది.

re : Investigation by C.B. C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

శ్రీ వసంత నాగేశ్వరరావు — అది కాదు అధ్యక్షా. సి.బి.సి.ఐ.డి. రిపోర్టులో చాలా విషయాలు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తారు. అందులో మా ఎంక్వయిరీ చేసే అధికారంపైన, డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేసి యాక్షన్ తీసుకోమని కూడా వాళ్ళు సజెస్ట్ చేసారు. నేను డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిపిన తరువాత యాక్షన్ తీసుకొంటాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :—స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను. ట్రాన్స్‌ఫర్ చేయమని వ్రాయలేదా ?

(ఇంటరప్షన్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరపమని వ్రాసారు. డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ జరిపిన తరువాతనే యాక్షన్ తీసుకొంటాము.

(ఇంటరప్షన్)

(రాజశేఖర రెడ్డిగారు తమ సీటు వదిలి ఏదో ఆవేశముగా మాట్లాడుతూ కొంచెము ముందుకు వచ్చినారు)

Mr. Speaker. (To Dr. Y.S. Rajasekhar Reddy) Go to your seat.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా. మీరు మా రెస్క్యూకు రావాలి. పర్టిక్యులర్‌గా వారు చెప్పారు కాబట్టి నేను పర్టిక్యులర్‌గా-ఉపన్యాసం ఇవ్వదలచుకోలేదు. అందులో ఒక పాయింట్ వారు చెప్పారు. ఇప్పుడు మంత్రిగారేమో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ జరిగింది రిపోర్టు వచ్చిందని చెప్పారు. డిపారుమెంటల్ ఎంక్వయిరీ చేయమని చెప్పారు. అదే రిపోర్టులో డి.ఎస్.పి.ని ట్రాన్స్‌ఫర్ చేయమని వ్రాసినారా, వ్రాయలేదా ? ఆ మాట మంత్రిగారిని చెప్పమనండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అదికాదు అధ్యక్షా, కానిస్టేబుల్ దగ్గర నుంచి డి.ఎస్.పి. దాక అందరు అధికారులపైన వాళ్ళయొక్క ఒపీనియన్ ఇస్తూ ఈ అధికారుల యొక్క లాప్సెస్‌పైన ఎంక్వయిరీ జరిపించండని ఇచ్చారు. వారు చెప్పిన దానిలో నెల్లూరు ఎస్.పి. గారితో ఎంక్వయిరీ జరిపించమని అన్నారు. ఇంకా వున్న తాధికారితో డి.ఐ.జి.తో చేయిస్తామని చెప్పాను. డి.ఐ.జి.తో ఎంక్వయిరీ చేయించి అందులో బాధ్యులు అయిన వారిని ట్రాన్స్‌ఫరు చేయడమో సస్పెండ్ చేయడమో, డిస్‌మిస్ చేయడమో తరువాత జరుగుతుంది.

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా క్వెశ్చన్ అడుగుతున్నాను. రిపోర్టు వచ్చింది. ఎంక్వయిరీ చేయమని అన్నారు. ఆ రిపోర్టులో ఇది నిజం, మాది ఎవ్వరితో ఇంటిలో కూర్చొని మాట్లాడేదికాదు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో శాసన సభలో మాట్లాడుతున్నాము. మాకు అడిగే అధికారం వున్నది. వారికి సమాధానం చెప్పే బాధ్యత వున్నది. గౌరవనీయ మంత్రిగారికి మీ ద్వారా మనవి చేసేది ఏమిటంటే ఆ రిపోర్టులో ట్రాన్స్‌ఫర్ చేయమని వున్నదా, లేదా ?

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :— సార్. సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ...

మిస్టరు స్పీకర్ :— రాజు ఈజ్ వెరీ యాంక్షస్. చెప్పండి రాజుగారు.

శ్రీ ఎస్. విజయరామరాజు :— సార్ సి.బి.సి.ఐ.డి. వాళ్ళు నలుగురు ఆఫీసర్ల మీద........

Mr. Speaker :— I am not allowing you to discuss on the subject.

Sri S. Vijayarama Raju — Let me explain.

Mr. Speaker :— Under what rule? అంతే తప్పితే మీరు ఏదో మాట్లాడాలి అనుకొని, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని మాట్లాడితే మొత్తం సభలో I cannot enforce discipline, I am not allowing you to seek clarification.

Sri S. Vijayaramaraju :— You have allowed me and you are denying. తమరు మాట్లాడమని చెప్పి మరల తమరే వెనక్కు తీసుకోవడం బాగాలేదు

Mr. Speaker :— I am not going to allow auy deviation in the House. If you are able to make out a point that there is a point of order, I will allow you.

Sri S. Vijayarama Raju :— The Minister is deluding the House.

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu Village of Guntur District.

Mr. Speaker :— I am n t allowing you to go into the merits of the case. If there is any deviation from the Rules or the Constitution I will permit you. You can say anything on that count. సభ జరగడంలో ఏదయినా మీకు అవకతవకలు వుంటేనే పాయింట్ ఆఫ్ ఆర్డరు రెయిజ్ చేయాలి తప్పితే ఇష్టం వచ్చినప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయడం అనే పద్ధతితో మాట్లాడడం, హాకోవడం మంచిది కాదు.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, నాకు కన్‌ఫ్యూజన్ కలుగుతున్నది. ఒక డి.యస్.పి. పర్యవేక్షణలో 40 మంది చనిపోయారంటే, ఆయన పాపులేషన్ కంట్రోల్ మెజర్‌గా యీ విధంగా వేస్తున్నారా? ఆయనను యింకా కంటిన్యూ వేయడమేమిటి....

శ్రీ ఎం. బాగారెడ్డి :— మిస్టర్ స్పీకరు, అసలు యీ సమస్యను నేను లేవదీసే వాడిని కాదు. నేను అడిగి వుండేవాడిని కాదు. మంత్రిగారు చెబుతూ-సి బి.సి.ఐ.డి. రిపోర్టు వచ్చింది. ఆ రిపోర్టులో యిలా వ్రాశారు-అన్నారు. వారు ఆ విధంగా చెప్పినందువల్లనే నేను అడిగాను. ఆయనే ఆ రిపోర్టు రిఫర్ చేశారు. ఆ రిపోర్టులో వీరిని ట్రాన్స్‌ఫరు చెయ్యమని వుందా, లేదా? ఆయన రిపోర్టు సంగతి చెప్పకపోతే, నేను అడిగే వాడినికాదు. నేను అడగడం న్యాయమా, కాదా? తమరు అనుమతించడంలో అభ్యంతరమేమీ లేదుకదా ....

మిస్టర్ స్పీకర్ :— మీరు అడిగినందుకు నాకేమీ అభ్యంతరంలేదు, అయితే— Can a Member insist the Minister to disclose the contents of the report ?

శ్రీ ఎం. బాగారెడ్డి :— డెఫనెట్‌లీ, మంత్రిగారు డిస్‌క్లోజ్ చేయకపోతే మేము అడిగేవారంకాదు. ఆయనకు ఫేవరబుల్‌గా వున్నది డిస్‌క్లోజ్ చేసి, ఫేవరబుల్‌గా లేనిది చెప్పకపోవడం మాత్రం సరికాదు. ఆయన అందులో ఖచ్చితంగా 'లేదు' అని చెబితే మేము కూర్చుంటాము. లేక, తమరు మమ్మల్ని మీకు అడిగే అధికారం 'లేదు' అని అన్నా కూడా కూర్చుంటాము.

Mr. Speaker :— I never said that. You have every right to ask. I have already stated so.

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

(ఈ సమయంలో డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి తమ స్థానంలో నుండి బోడి సమాధానం చెప్పడం తమాషా కాదని అంటూ యింకా మాట్లాడడం ప్రారంభించారు)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను....

(ఇంటరప్షన్—డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి మాట్లాడుతూనే వున్నారు)

ప్రభుత్వాన్ని నడపడం కూడా తమాషాకాదు.

(ఇంటరప్షన్)

Mr. Speaker :— (To Dr. Y. S. Rajasekhar Reddy) Why do you use 'tamasha' and all those things ? Is it proper to say 'tamasha' ? You have to use proper words, You are not expected to use any word you like. I have already directed. The Minister will reply. But he will not reply if you use such language. You cannot use any language you like.

(డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి తమ స్థానంలో నుండి మాట్లాడుతూనే వున్నారు)

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— అధ్యక్షా, ఏమిటో, ఏమిటో అనుకునే యిటువంటి భాష ప్రయోగిస్తూ యీ సభలో మాట్లాడుకుంటూ వుంటే-యింక మనం సభకు రావడం ఎందుకు?. ..

(ఇంటరప్షన్)

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను సమాధానం చెప్పను. అతను బోడీ సమాధానం అని, తమాషా కాదని యిష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారు .... ఆయన దానిని విత్‌డ్రా చేసుకుంటేతప్ప నేను సమాధానం యివ్వను....

(ఇంటరప్షన్)

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా, హౌస్ టైము వేస్ట్ చేస్తున్నారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇది చాలా సీరియస్ విషయం. బోడి సమాధానం అన్నాడు. తమాషా అన్నాడు, ఆయన దానికి క్షమాపణ చెప్పందే నేను సమాధానం చెప్పను.

re : Investigation by C.B.,C.I.D. into double murder case of Monchikallu village of Guntur District.

శ్రీ మహమ్మదు రజబ్ అలి([illegible]నగర్) :—అధ్యక్షా, నేను మనవిచేసేదేమంటే- సమస్య ఏదైనప్పటికి, అసెంబ్లీలో ఒకరి నొకరం సంబోధించుకునేటప్పుడు పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉపయోగించడం చాలా అవసరం, ప్రజాస్వామ్యంలో యిది పాటించవలసిన అవసరం ఎంతైనా వుంది. అంతకుమించి, దురుసుగా సభ్యులు ఒకరిపట్ల మరొకరు వ్యవహరించడం, మాట్లాడడం వినడానికి మంచిగా వుండదు. అది సరికాదు. అది ఎవరైనప్పటికి, ఆలాగే, వారు నేను చెప్పను అని ధిక్కరించడం కూడా మంచిది కాదు ......

శ్రీ వసంత నాగేశ్వరరావు :— బోడి సమాధానం, తమాషా అన్నారు. అది వారు విత్‌డ్రా చేసుకోవాలి, అంతవరకు నేను సమాధానం చెప్పను

(డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి తమ స్థానం నుంచే మాట్లాడడం ప్రారంభించారు. అదే సమయంలో శ్రీ ఎన్. నరసింహారెడ్డిగారు కూడా మాట్లాడడానికి ప్రయత్నించారు)

శ్రీ మహమ్మద్ రజబ్ అలి :— కఠిన పదజాలం ఉపయోగించడం మంచిది కాదు. పరిధులు దాటి మాట్లాడడం మంచిది కాదని మనవిజేస్తున్నాను

మిస్టరు స్పీకరు :— నేను పదే పదే మొదటి నుండి అదే విషయం చెప్పడం జరుగుతున్నది... ...

శ్రీ ఎం. బాగారెడ్డి :— నేను అక్కడనే కూర్చున్నాను, విన్నాను తమాషా అని వాడాడు అంతేగాని........

Mr. Speaker :— If it is there on record, I will take necessary action and see that they are expunged.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇప్పుడు మంత్రిగారు-నేను సమాధానం చెప్పను అని [illegible] అనడం న్యాయం కాదు, అత్తగారింట్లో అల్లుడు అలిగినట్లుగా కాదు, ఇది శాసనసభ ..

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను స్పోర్టివ్‌గా తీసుకుంటానో, లేదో మీకు తెలుసు. ఇంతసేపటి నుండి సమాధానం చెబుతూ వుంటే, బోడి సమాధానమని, తమాషా అని.... మాట్లాడుతున్నారు ... అని రికార్డు నుండి తొలగించాలి.

(డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి తమ స్థానం నుండి లేచి ముందుకు వచ్చి మాట్లాడడం ప్రారంభించారు)

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

Mr Speaker :— Every time leaving your seat is also not good. Once for all, you have to put a stop to this type of attitude. మీరు మంచిగా మాట్లాడుతూ వుంటే మీరు చెప్పే విషయానికి సీరియస్‌నెస్ వుంటుంది. లేకపోతే, దానిలో సీరియస్‌నెస్ తగ్గిపోతుంది, తమా చెయ్యడం అనేది అన్ పార్లమెంటరీ అని నేను రూలింగ్ యిస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు మాకు కావలసింది ఒక్కటే, ఆ రిపోర్టు లో ఒక భాగం వారు చెప్పారు. ఎంక్వయిరీ విషయం. అల్లాగే, అందులో ఆయనను ట్రాన్స్‌ఫరుచెయ్యమని చెప్పలేదు. రికమెండ్ చెయ్యలేదు-అని ఆ ఒక్క మాట వారు చెపితే సరిపోతుంది. లేక, ట్రాన్స్‌ఫరుచెయ్యమన్నారా ? అది కూడా చబితే సరిపోతుంది. నిజానికి, ఆ రిపోర్టులోని వివరాలు అడిగే అధికారం మాకు లేదు. అయితే, మంత్రిగారే చెప్పారు. రిపోర్టును కోట్ చేసి ఒక భాగం చెప్పారు- అది వారికి ఫేవరబుల్‌గా వుండే భాగం. ఫేవరబుల్‌గా వుండే భాగం నుంచి చెప్పి, ఫేవరబుల్‌గా లేని భాగం చెప్పను-అంటే, తమరు మాకెస్క్యూకు రావాలి. వుంటే వున్నదని చెప్పమనండి, లేక పోతే లేదని చెప్పమనండి. అంతే.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఆ పోర్షన్ పాలసీ, యీ పోర్షన్ పాలసీ కాదు అని కాదు.... ....

Mr. Speaker .— Certain Government policies need not be disclosed in the House.

(Interruptions)

You can also say the same thing in a better way.

శ్రీ ఎం. బాగారెడ్డి :— మీరు చెప్పే దానిని నేను అంగీకరిస్తున్నాను....

శ్రీ నాయని నరసింహారెడ్డి :— బాగారెడ్డిగారు పదిసార్లు అడిగారు. అందులో ఆయనను ట్రాన్స్‌ఫర్ చెయ్యమని రికమెండ్ చేశారా ? లేదా ? అని పదిసార్లు వారు అడిగారు. దానిని మంత్రిగారు దాట వేస్తున్నారు. మీరు సపోర్టు చేస్తున్నారు, ఇంకేమి చెయ్యాలి ?

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఆవేశంలో ఏదో మాట్లాడుతున్నారు. నేను సమర్థిం చడమేమిటి ? నేనేమీ సపోర్టు చెయ్యడం లేదు.........Suddenly you get up and say that I am supporting. I am coming to your rescue.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— మంత్రిగారు రిపోర్టు కోట్ చేశారు

శ్రీ ఎం. బాగారెడ్డి :— మేము ఆ రిపోర్టు గురించి మాట్లాడటంలేదు. మంత్రి గారే ఆ రిపోర్టులో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయాలని రికమెండ్ చేసినట్లు చెప్పారు. అదే రికమెండేషన్‌లో, నేమ్ రిపోర్టులో ఆయనను ట్రాన్స్‌ఫర్ చేయవలసినదని వున్నదా? అసలు రిపోర్టు సంగతి చెప్పకపోతే మేము అడిగేవారము కాము. కాని మంత్రిగారు రిపోర్టు సంగతి చెప్పారు. రిపోర్టులో కొంత భాగం చెప్పి కొంత భాగం చెప్పకపోవడం ఏమిటి ? లేదని చెప్పినా, వుందని చెప్పినా కూడా సంతోష పడతాము. ఏదో ఒకటి చెప్పాలి కదా ? 11-30 a.m.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను తమకు మొదటే మనవి చేశాను. ఈ ప్రభుత్వానికి ఏవరు దాసులైనా రక్షించవలసిన అవసరం లేదని. ఆ సందర్భంలో సి.బి.సి.ఐ.డి చేత ఎంక్వయిరీ చేయించాము. నలుగురు అధికారులపైన డిపార్టుమెంటల్ ఎంక్వయిరి చేయండి అన్నారు. ప్రభుత్వం సకాలంలో ఏ చర్యలు తీసుకోవాలో అది తీసుకుంటాము. సి.బి.సి.ఐ.డి. ఏమి చెప్పిందో అది మేము చెప్పవలసిన అవసరం లేదు. కాని సి.బి.సి.ఐ.డి. చెప్పిందని ఎందుకు అన్నానంటే బెనిఫిట్ సైడ్‌లో చెప్ప లేదు. ఉన్నతాధికారులపై విచారణ జరిపించండి అని సూచన చేసింది కదా అని ఒక గౌరవసభ్యులు అన్నారు కాబట్టి అది చెప్పాను. అయితే చెస్తారా చెయరా అంటే ప్రభుత్వం విచారణ చేయించిన తరవాత దోషులని తేలితే చర్య తీసుకుంటామని చెప్పాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— వుంటే వున్నదని, లేకపోతే లేదని చెప్పవచ్చుకదా. ఇందులో దాచవలసినది ఏమి వున్నది ?

శ్రీ ఎన్.టి. రామారావు :— అధ్యక్షా, ఒక ఆఫీసర్‌ను రక్షించడం ధ్యేయం కాదు. సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేసినప్పుడు వారు చెప్పిన దానిలో ఒకనోట్ వుంది. దాని ప్రకారం ఆఫీసరును ట్రాన్స్‌ఫర్ చేస్తాము. దానిలో ఏమీ లేదు.

re : Investigation by C.B., C.I.D. into double murber case of Manchikallu village of Guntur District.

గౌ. సభ్యుడు :— థ్యాంక్యూ.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— కమిషనరు ఆఫ్ ఎంక్వైయిరిలో ఒక హైకోర్టు జడ్జిగారు క్లియరుగా ఒక ఆఫీసరు మీద ఎలిగేషన్స్ పెట్టినప్పుడు దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

మిస్టరు స్పీకర్ :— రహీంగారిది.

శ్రీ ఎన్. టి. రామారావు :— దానికి దీనికి సంబంధం లేదు. ఇప్పుడున్న పరిస్థితులలో సమాధానం చెప్పలేను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— అయిదుగురి సజీవ దహనం గురించి తమరు అయిదు రోజుల తరువాత........

మిస్టర్ స్పీకర్ :— ఇట్ ఈజ్ నాట్ బిఫోర్ ది హౌస్.

(శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు ఇంటరప్షన్.)

Please resume your seat. I am requesting you to resume your seat.

Sri Ch. Vidyasagar Rao :— I never bisobeyed the orders of the Chair.... ...

Mr. Speaker :— I will not allow anything which is not in the Agenda. It is against the conventions of the Assembly.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్) :— ముఖ్యమంత్రిగారు ఇక్కడే వున్నారు....

Mr. Speaker :— He is not supposed to give any answer. I am not permitting you. It is not in the Agenda. No. I am not allowing you.

(Sri B. Bal Reddy Interruption)

I request you to resume your seat. I will not say anything to Chief Minister or anybody.

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :— అధ్యక్షా, మీరు ముఖ్యమంత్రిగారిచే సమాధానం చెప్పించలేరా ? హరిజనులకు అన్యాయం జరిగిందని........

Mr. Speaker :— Rule 33 sub-rule (2) "Save as otherwise provided in these rules no business not included in the list of business for the day shall be transacted........"

Sri Ch Vidyasagar Rao :— But Hon'ble Speaker Sir, you have allowed my question in the morning.

Mr. Speaker :— Again you are misusing the permission given by the Speaker.

Sri Ch. Vidyasagar Rao :— I am not misusing........

Mr. Speaker :— Rules do not provide.

Sri B. Bal Reddy :— (Interruptions)

Mr. Speaker :— I have to take other steps. Vidyasagar Rao garu you resume your seat.

(Interruptions)

If you want to create something in the House, then I will say .......

శ్రీ బి. బాల్ రెడ్డి :— ఏమి చేస్తారు ?

Mr. Speaker :— I am naming you and I will take steps.

Sri B. Bal Reddy :— (Interruption)

Mr. Speaker :— Please, you respect the House, Vidyasagar Rao garu, in this way we will not be doing anything in the House. I will go by the rules. You don't control your people. What is this ?

re : Investigation by C.B., C.I.D. into double murder case of Manchikallu village of Guntur District.

Sri Ch. Vidyasagar Rao :— You are not respecting us. There is no respect for our group. You give us......... I am not speaking in the interests of the Government; I am not speaking in the interests of my party.

శ్రీ ఎం. బాగారెడ్డి :— తమరు చెప్పిన మాట వాస్తవం అధ్యక్షా, ఎజెండాలో లేదు, అయినా ఒక ముఖ్య విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పదలచుకుంటే చెబితే బాగుంటుంది కదా.

Mr. Speaker :— Let him move the motion. For that there is a method.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు :— అయిదు రోజుల తరువాత ఏమి చర్యలు తీసుకోబోతున్నామో చెబుతా మని హోమ్ మంత్రిగారు అన్నారు..........

మిస్టర్ స్పీకర్ :— ఈ రోజు చెప్పనక్కరలేదు. రేపు కూడా చెప్పవచ్చు If Mr. Vidyasagar Rao gives a notice, I will post it tomorrow.

Sri Ch. Vidyasagar Rao :— It is none of my business.

Sri Ch. Rajeswara Rao :— Both ways, it is permissible. He will draw your attention.

Mr. Speaker :— I will ask him to answer tomorrow.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ముఖ్యమంత్రిగారు లేరనే సమస్య రేపు రావచ్చు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే సరిపోతుంది.

Mr. Spreaker :— Mr. Vidyasagar :— are we to abide by certain rules and conditions or not ? If every member wants to speak in the name of the party or anything, is it proper for you ?

Sri Ch. Vidyasagar Rao :— (Interruption)

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP.

Mr. Speaker :— Is it not unfair on your part to compel Speaker to do it which the rules do not permit ? Once I have taken a decision on your request, is it not your duty to resume your seat ? In insisting like this, how far you are Justified?

Sri Ch. V. Vidyasagar Rao :— (Interruption)

Mr. Speaker :— I have aleady directed. His answer will come tomorrow. Please sit down.

(Interruptions)

I hope, the respective leaders will controll their members. Now, I am going to the next item.

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP.

శ్రీ వి. జయపాల్ :— అధ్యక్షా, రాష్ట్రంలోని లక్షలాది చర్మకారుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి లిడ్‌క్యాప్ సంస్థ స్థాపించబడింది. దీనిని ఆజమాయిషి చేయడానికి ఒక చైర్మన్, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు వున్నారు. కాని కొంతమంది అనధికారుల, అధికారులఅక్రమాలవల్ల ఆ సంస్థ నష్టానికి గురిఅయింది.వీటిగురించి పత్రికలలో వచ్చినా ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోలేదు. నష్టానికి కారణం అయినవారిలో ముఖ్యంగా వెంకటేశ్వర్లు, కంపెనీ మేనేజరు,ఆనందరావు సేల్సుమేనేజరు,రాధాకృష్ణమూర్తి ఎకౌంట్సు ఆఫీసరు, భాస్కరరావు, అడిషనల్ ఆఫీసరు, దేవానందరావు ప్రొడక్షన్ ఆఫీసరు వున్నారు ఈసంస్థలో వున్న అవకతవకలను పరిశీలించడానికి ఎం.ఆర్. పాయ్‌తో ఒక కమిటిని వేశారు. వారు ఒక రిపోర్టు ఇచ్చారు. వారు తమ రిపోర్టులో కంపెనీ మేనేజరుగా వున్న వెంకటేశ్వర్లును మార్చి వారి స్థానంలో టెక్నికల్ క్వాలిఫికేషన్ గల ఆఫీసరును వేయాలని రికమెండ్ చేశారు. వనజాక్షిగారి రిపోర్టులో కూడా ఆఫీసర్సు నష్టానికిబాధ్యులు అని తెలపడం జరిగింది. ఈ సంస్థ సక్రమంగా నడపాలంటే ఆఫీసర్సును మార్చవలసి అవసరం ఉంది. ఇందులో జరిగిన అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించడానికి ఒకహౌస్ కమిటిని చేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :— అధ్యక్షా, దీనికి సంబంధించిన మంత్రిగారు సభలోలేరు. దీన్నికి సమాధానం ఎవరు చెబుతారు?

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఇందుకు సంబంధించిన మంత్రి సభలో లేకపోతే ఎలా? ఇంత నిర్లక్ష్యం చూపితేఎలా?

:: సభలోకి మంత్రి ఎస్. రామచంద్రారెడ్డిగారు ప్రవేశించారు.::

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, రాష్ట్రంలో తోళ్ళ పరిశ్రమ అభివృద్ధి ఒక సంస్థను 1973 లో స్థాపించారు. రాష్ట్రంలోని చర్మకారుల ఆర్థిక పరిస్థితిని బాగు చేయడానికి ఈ లిడ్ క్యాప్ సంస్థను అనాడు 3 కోట్ల పెట్టుబడితో ప్రారంభించారు. కాని ఆ మూడు కోట్ల రూపాయలను అధికారులు, అనధికారులు మింగేశారు. అధ్యక్షా, దాని చరిత్ర అంతా పూర్తిగా నాకుతెలుసు, చెప్పాలంటే అయిదు గంటలు పడుతుంది, ఇప్పుడు అంత సమయం లేదు కనుక క్లుప్తంగా చెబుతాను. ఈ సంస్థలో మూడు కోట్ల రూపాయల కుంభకోణం వుంది. దీనిని గురించి నేను కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు ఎసంబ్లి దృష్టికి తీసుకువచ్చాను. అని వార్యపరిస్థితులలో అప్పటిప్రభుత్వం ఎమ్. ఆర్. పాయిగారితో ఒక కమిటి వేసి విచారణ జరిపించింది. వారిని 14-12-1982 నాడు జి.వో. నెం 756 ననుసరించి నియమించడం జరిగింది. వారు విచారణ జరిపి స్పష్టంగా తమ రిపోర్టులో కొన్ని విషయాలను తెలియచేశారు. వాటిగురించి క్లుప్తంగా వివరిస్తాను. వారి రిపోర్టులో పేజి 19 లో ఒకటిరెండు పేరాలు చూస్తే లక్షా 74 వేలు కాజేసినట్లు వుంది. వీరయ్య లక్షా 74వేలు, శ్రీమన్నారాయణ, ఆనందరావు లక్షా 80వేలు కాజేశారు. అలాగే 8 వ పేజీలో మరికొన్ని పేర్లు ఇచ్చారు. రిపోర్టులో మూడవపేజీలో తయారయిన చర్మం విషయం, ఉత్పత్తి విషయం ఉదాహరణకు ట్యానరీస్‌కు సంబంధించిన కొనుగోలు విషయం దర్యాప్తు శాఖకు అప్పగించాము. అనివుంది. ఈ విషయం అవినీతి నిరోధక శాఖకు అప్పగించడం జరిగిందంటే ఆ శాఖ దేనిని విచారించలేదు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు పాటించలేదు. రెండవది, ఉత్పత్తి యూనిట్ను గురించి వ్రాశారు. దానిలోకూడ, లిడ్‌క్యాప్ వారితో సంప్రదించి ప్రభుత్వం యీ విషయాన్ని పరిశీలిస్తుందినేది ప్రభుత్వ నిర్ణయం అని. లిడ్‌క్యాప్‌లో మొత్తం స్వాహా అయింది. కాజేశారని అధికారులందరి మీద వివరాలు సేకరిస్తే ప్రభుత్వం వారితో సంప్రదించి విచారిస్తుందట. ప్రభుత్వ వ్యవహారం యిట్లావుంది. లిడ్‌క్యాప్‌లో ఎన్నో అవకతవకలుఉన్నవి. అధికారులు అడ్వాన్సులు తీసు కున్నారు. వెంకటేశ్వరరావుఅనే అధికారి 40వేల రూపాయలు అడ్వాన్సు తీసుకొని ఇప్ప టికి లెక్కలు చూపించడంలేదు. 1974లో తీసుకున్నాడు, ఇప్పటికి లెక్కలులేవు. అదే విధంగా కొనుగోలులో,రాకపోకల విషయంలో మోటారు రిపేర్లు విషయంలో చూడండి. చైర్మన్‌గారి రాకపోకలకు రెండు నెలల్లో 50 వేల రూపాయలు పెట్రోలు క్రింద

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP.

ఉపయోగించారు. రెండు నెలల్లో మోటారు రిపేర్లుకు 25 వేల రూపాయలు ఉపయోగించారు. కాబట్టి ఎన్నో అవకతవకలు వున్నవి. మూడుకోట్ల దుర్వినియోగం జరిగింది. ఈ ప్రభుత్వం దుర్వినియోగం అరికడుతామని చెప్తున్నది. ఎక్కడైనా దుర్వినియోగం జరిగితే వెంటనే చర్య తీసుకుంటామని బహిరంగంగా ముఖ్యమంత్రిగారు ప్రకటిస్తున్నారు. కాబట్టి వెంటనే మంత్రిగారు సభా కమిటీని వేసి సంపూర్ణంగా పరిశీలించేందుకు అంగీకరిస్తారా? అంగీకరించుమని కోరుతున్నాను. అధ్యక్షా, మీ దృష్టికి యింకా వివరాలు తేవాలంటే చాలా వున్నవి. పాయ్‌గారి కమీషను రిపోర్టు సుమారు 121 పేజీలు వుంది. మొత్తం చదవాలంటే ఒకరోజు పడుతుంది. అందుకని మంత్రిగారు వెంటనే సభాకమిటీకి అంగీకరిస్తే బాగుంటుంది. సభా కమిటీని వేసేవారు మీరు, అంగీకరించేవారు, వారు దానికి అంగీకరించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జానార్థనరెడ్డి :— అధ్యక్షా, లిడ్‌క్యాప్ 1978లో ఏర్పాటు అయింది. చర్మకారులకు సహాయం చేయడానికి వారికి అవసరమైన సౌకర్యాలు చేకూర్చడానికి అది ఏర్పాటు చేయబడింది. కాని కొంత మంది ఆ సంస్థతో సంబంధం లేనివారు, చర్మకారుల అభివృద్ధి కోరనివారు వున్నందున అక్కడ చాలా నష్టం జరిగింది. పెద్దలు విశల్ రెడ్డిగారు చెప్పినట్లుగా యింతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విచారణ సంఘం ద్వారా విచారించడం జరిగింది. 1958 నుండి యిప్పటివరకు కూడ ఎన్నో అవకతవకలు జరిగాయి... ఆఫిషియల్స్ గాని నాన్‌ఆఫిషియల్స్ గాని డబ్బును చాలా వృథా చేశారు. అక్కడి నిజాలు బయటపడాలంటే ఒక హౌస్ కమిటీని వేసి విచారణ చేయించడం బాగుంటుంది. అందుకని హవుజ్ కమిటీద్వారా విచారణ జరిపించాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

డా. ఎస్ చంద్రమౌళి (చీరాల) :— అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు చాలా మంచి చెప్పారు, చర్మకారుల సంక్షేమంకొరకు మూడు కోట్ల రూపాయలతో 1978 లో యీ సంస్థ ఏర్పాటు అయింది. దురదృష్టవశాత్తు అది ఆరంభం అయిన నాటినుండి దాని ఫండ్స్ దుర్వినియోగం జరుగుతూ వచ్చింది. కాంగ్రెస్ పరిపాలనలో జరిగిన విషయం వున్నది. 82 లో దాని మీద చాలా వివాదం జరిగిన తరువాత ఫ్రాడ్ బయటకు వచ్చింది. దాని గురించి హవుజు కమిటీని వేయాలన్నారు. కాని యం. ఆర్. పాయ్‌గారి చేత విచారణ జరిపించి ఒక రిపోర్టును సబ్మిట్ చేయుమన్నారు. 83 జూలైలో పాయ్‌గారు రిపోర్టును సబ్మిట్ చేశారు. వారికి ముఖ్యంగా 5 టర్మ్స్ ఆఫ్ రెఫరెన్సు యిచ్చారు. మిస్అప్రోప్రియేషను జరిగింది. లాసెస్ వున్నవి. యిర్రెగ్యులర్ ఎంప్లాయ్‌మెంటు, షార్టేజ్ ఆఫ్

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP.

ఫినిష్డ్ గూడ్స్—వాటిని లెక్కపై చేస్తూ ఏ విధంగా బాగుచేస్తే చర్మకారుల సంక్షేమం కొరకు ఉపయోగపడుతుందో పరిశీలించి రిపోర్టు యివ్వమని పాయ్‌గారికి చెప్పడం జరిగింది. వారు రిపోర్టు యిచ్చారు. అది బహుశః ప్రభుత్వం వద్ద వున్నట్లుంది. అక్కడ 1974-75 వరకు కూడ ఆడిటు జరుగలేదు. 1984 – 85 లో తెలుగుదేశము ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవసభ్యులు వివేకానందగారిని దానికి చైర్మన్‌గా వేయడం జరిగింది. ఆయన వచ్చిన తరువాత, అంతకు ముందు రెండు లక్షల నష్టములో వున్నటువంటి దానిని బాగు చేసి, రు. 87 లక్షలకు టర్నోవరును తీసుకువచ్చి 1984-85లో అది లాభం గడించేట్లు చేశారు. 1985-86లో టర్నోవరు కోటి 86 లక్షలకు పెరిగింది. దానిని వారు ఆ విధంగా బాగు చేస్తూ వుంటే లేకపోతే అపోహలు కల్పిస్తున్నారు. ఇదివరకున్న సంబంధిత అధికారులమీద ఏమి చర్య తీసుకున్నారు, పాయ్‌గారు యిచ్చిన నివేదికలోని సూచనలను ప్రభుత్వం అమలులో పెడుతుందా? దాని మీద విచారణ చేయాలి. తెలుగుదేశం ప్రభుత్వము విత్ క్లీన్ హ్యాండ్స్ అడ్మినిస్ట్రేషను చేస్తుందనేది నిరూపించుకోవలసిన అవసరం వుంది గాబట్టి దాని మీద హవుజు కమిటీని వేయాలని కోరుతున్నాను.

**శ్రీ సి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాద్)** :— అధ్యక్షా, 1973లో స్టేటు అడ్వైజరీ బోర్డును రద్దు చేసి చర్మకారుల ఆర్థిక పరిస్థితిని బాగుపర్చాలనే వుద్దేశముతో లిడ్‌క్యాప్‌ను స్థాపించడం జరిగింది. దానికి పెట్టిన మూలధనం 2 కోట్ల 60 లక్షలు దుర్వినియోగం జరిగినట్లుగా తేలుస్తున్నది. రు. 2 కోట్ల 60 లక్షం దుర్వినియోగ ముతో అధికారుల, అనధికారుల యొక్క ప్రమేయం వుంది. వారి ప్రమేయముతోనే జరిగింది కాబట్టి హవుజు కమిటి ద్వారా ఆ విషయాన్ని తేల్చాలని మనవి చేస్తున్నాను. ఎందుకంటే పాయ్‌గారు కూడ తమ రిపోర్టులో నిర్దుష్టమైనటువంటి నిర్ణయాలు, వివరాలు యిచ్చారు, ఆ వివరాలు చూస్తే లిడ్‌క్యాప్‌లో ఎంత పెద్ద కుంభకోణం జరిగిందో తెలుస్తుంది. అందుకని దాని మీద తప్పనిసరిగా హవుజు కమిటీని వేయాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఒక విషయం దృష్టికి తీసుకువస్తున్నాను. చర్మకారుల ఆర్థిక పరిస్థితిని బాగుపరిచి వారిని బాగుచేయాలనే వుద్దేశముతో ప్రభుత్వం అంత మూల ధనం పెట్టి ఆ సంస్థలో అంత డబ్బు దుర్వినియోగం చేస్తే యీ శాసనసభ చూస్తూ వూరుకోదు. అటువంటి అవినీతి అధికారులపైన అనధికారులపైన చర్య తీసుకుంటుందని నిరూపించే గురుతరమైన బాధ్యత మన మీద వుంది. అంతేకాదు, మన రాష్ట్రములో లభించే ముడి సరుకులను శుద్ధిచేసి బయటి దేశాలకు పంపిస్తే విదేశీ మారక ద్రవ్యం దొరికే అవకాశంవుంది. ఆ అవకాశం కూడ అధికారుల నిర్లక్ష్యంవల్ల పోతున్నదని మనవి చేస్తున్నాను.

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP

చిన్నతరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ. ఎస్. రామచంద్రారెడ్డి):— అధ్యక్షా, 12 Noon
చాలామంది గౌరవసభ్యులు చెప్పిన ప్రకారంగా ఈ లిడ్‌క్యాప్‌లోని రు. 3 కోట్ల మూలధనం అవినీతి క్రింద దుర్వినియోగం కాలేదు. ఈ సంస్థ నష్టాలతో నడుస్తున్న మాట వాస్తవం. ఈ విషయంలో గతంలో శ్రీ ఎమ్. ఆర్. పాయ్, రిటైర్డు ఐఎయస్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేయించడం, ఆ ఎంక్వయిరీ రిపోర్టు సభాసమక్షంలో ఉంచడం జరిగింది. చర్మాలు కొనుగోలు విషయంలో పాయ్ కమిషను సూచనల ప్రకారం ప్రభుత్వం ఎసిబిని విచారణ చేయాలని ఆదేశించడం జరిగింది. అది కొనసాగుతున్నది. ఇదికాకుండా ఫిబ్రవరి 1984 లో కొంతమంది శాసనసభులు ఈ లిడ్‌క్యాప్‌లోని అవకతవకల గురించి విచారణ చేయాలని కోరడం జరిగింది. దానినిబట్టి ఎసిబివారు రెండవసారి ఎంక్వయిరీ చేస్తున్నారు. లిడ్‌క్యాప్ సంస్థలో అనుకున్న ఆశయాలు సిద్ధించకపోవ కారణంగా డాక్టరు శాంతప్పగారి ఆధ్వర్యంలో ఎక్స్‌పర్టు కమిటి కాన్‌స్టిట్యూట్ చేయడం జరిగింది. అందులో వస్తున్న నష్టాలను నివారించడానికి, ఇన్‌స్టాల్ కెపాసిటీ యుటిలైజు చేసుకొనడానికి, కమ్యూనల్ రిజర్వేషన్సు పాటించకుండా ఉండడం గురించి వారు చెప్పారు. ఏ కారణాల వల్ల అయితే ఈ సంస్థ నష్టాలకు గురికాబడిందో ఆ నష్టాలను పూర్తి చేసి క్రమశిక్షణ పాటించేట్లు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది. మార్కెటింగు కొనుగోలు విషయంలో కాని సేల్సు సెంటర్సులో ఉన్నటువంటి స్టాక్సు పెరిగిపోవడం గురించి కాని ఇంకా అనేక విషయాల గురించి ఎసిబి దర్యాప్తు జరుగుతున్నది. శాంతప్పగారు చైర్మన్‌గా ఉన్న ఎక్స్‌పర్టు కమిటి పూర్తి నివేదిక సమర్పించలేదు. తద్వారా ఈ కార్యక్రమాలన్ని సంతృప్తికరమైన వాతావరణంలో పరిష్కరించడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ కమిషను రిపోర్టులో కూడా అనధికారులవల్ల ఆర్థిక ఇబ్బందులు, ఆర్థిక అవకతవకలు జరుగలేదనే విషయాన్ని తెలియజేసింది. రు. 7.65 లక్షలు అన్ ఆథరైజుగా మిస్ యుటిలైజు చేసినట్లు రుజువు అయింది. 3 లక్షల రూపాయలు డీలర్సు నుంచి వసూలు చేయవలసిఉంది. 10.8 లక్షల రూపాయలు దుర్వినియోగమైన మాట వాస్తవమే. అందులో 16 మంది ఉద్యోగులనుంచి లక్ష రూపాయలు వసూలుచేయడం జరిగింది. ఇంకో ఇద్దరు ఉద్యోగులు డబ్బు చెల్లించడానికి ముందుకు వచ్చారు. ఆ ఇద్దరు ఇండస్ట్రీస్ అండ్ కామర్సువారు. వారు గవర్నమెంటుకు సంబంధించిన ఎంప్లాయీస్ కావడంవల్ల వారినుంచి డబ్బు రాబట్టడానికి సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కమీషనరు, ఇండస్ట్రీస్‌కు మనం ఆదేశాలు ఇవ్వడం, ఆయన ఇనీషియేట్ చేయడం జరుగుతున్నది. లిడ్‌క్యాప్‌లో

పనిచేస్తున్న 5 మంది ఉద్యోగుల విషయంలో విచారణ జరుగుతున్నది. 23 మ ది రాజీనామా సమర్పించారు. లిడ్‌క్యాప్ ఆమోదించకుండానే కొంతమంది రాజీనామాలు సమర్పించారు. కొంతమంది అబ్‌స్కాండు అయినారు. దీనిపైన విచారణ కార్యక్రమాలు కొనసాగించి నిందితులు, సంబంధితులపైన చట్టరీత్యా తగు చర్య తీసుకొనడ ఈ సంస్థను లాభసాటి సంస్థగా చేయుటకు కావలసిన కార్యక్రమం రూపొందించడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా. ఇది 3 కోట్ల రూపాయల కుంభకోణం. ఇది చాలా గందరగోళంగా ఉంది. గౌరవసభ్యులు చాలామంది సభా కమిటీని వేయాలని అన్నారు. అసలు దీనిలో చాలా విషయాలు ఉన్నాయి. లిడ్‌కాప్ అనే సంస్థలో హరిజనులు, హరిజనేతలకు ఒక పద్ధతి, ప్రకారం కొనసాగడంలేదు. హరిజనులకు ఒకపద్ధతి, హరిజనేతరులకు ఒక పద్ధతి అవలంభించడం జరుగుతున్నది. కాంగ్రెస్-ఐవారి హయాములో దుర్వినియోగం జరిగింది. పెద్ద మొత్తాలలో దుర్వినియోగం చేయడం జరిగిందని అందరూ అభిప్రాయ పడుతున్నారు కమిటీ కూడా అభిప్రాయ పడింది. అప్పుడు రాజనరసింహగారు చైర్మన్‌గా ఉన్నారు. తరువాత శ్రీ నారాయణ గారు చైర్మన్‌గా ఉండిరి. అప్పుడు ఆ చైర్మన్ పదవిని దుర్వినియోగం చేయడం వల్ల పాయ్‌గారు కమీషను వేయడం జరిగింది. పాయ్‌గారి రిపోర్టులోచాలా అవకతవకలు బైటకు వచ్చాయి. కాంగ్రెస్‌వారు అవినీతి, లంచగొండితనంతో ప్రవర్తించారు కనుక వారు నామరూపాలు లేకుండా పతనం అయిపోయారు ఆంధ్రప్రదేశ్‌లో వారికి స్థానం లేకుండా పోయింది. ఆవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్-ఐ ప్రభుత్వం సమాప్తం అయింది. తరువాత తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. క్లీన్ అడ్మినిస్ట్రేషను ఇస్తామని అన్నారు. సరైన న్యాయ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులుగా ఉన్నవారిని ఆ లిడ్‌కాప్ సంస్థకు చైర్మన్‌గా వేసారు. వేసిన తరువాత ఆ చైర్మన్‌గారికి 9 మాసాల టైము దొరికింది. ఆ 9 మాసాలలో ఎంత అవినీతి జరిగిందో చెబుతాను. ఆ చైర్మన్‌గారి మీద దాదాపు 30, 40 ఎలిగేషన్సు ఉన్నాయి. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 5-4-1984లో ఒక జి.ఓ తీసారు. చైర్మన్‌గా ఉన్నటువంటి వ్యక్తులు ఏ వసతులు కలుగ జేసుకోవాలి, చైర్మన్‌కు జీతం ఎంత ఉండాలి, కారుకు పెట్రోలు ఎంత వాడాలి అని జీ.ఓ. తీసారు, ఆ జీ.ఓ కాపీ నా దగ్గర ఉంది, అది మీకు పంపిస్తాను. 15 క్లాజులు పెట్టి ఆ జి. ఓ తీసారు. నెలకు పెట్రోలుకు 1000 రూపాయలు ఖర్చు చేసుకోవాలి అని ఉంది. దానిని ఉల్లంఘించారు ఆ పి. ను ఉల్లంఘించి దాదాపు 30 వేల రూపాయల వరకు పెట్రోలుకు ఖర్చు

re: Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP

చేసారు. దావా ఆటోమొబైల్ అనే టుకంపెనీ పెట్రోలు బంకు ఖాతాలో అవి చెల్లించడం జరిగింది. అవి ఏ నిబంధన ప్రకారం చెల్లించారో తెలియదు. చైర్మన్‌గా ఉన్నవారు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడికైనా కారుకు పోవాలని అంటే కిలో మీటరుకు రు. 1-50 పైసలు ఖర్చు పెట్టుకొనడానికి జి. ఓ ప్రకారం అనుమతి ఉంది. ఆ విధంగా కాకుండా కొన్ని వేల రూపాయలు దానికి హెచ్చించడం జరిగింది. ఆ జి. ఓను పట్టించుకోకుండా ఈ విధంగా దుర్వినియోగం చేయడం జరిగింది. క్లీన్ గవర్నమెంటు అన్నారంటురు. ఈ జి.ఓ లో ఎక్కడా ఫ్లయిట్‌లో పోయే అవకాశం చైర్మన్‌కు లేదు. కాని మద్రాసుకు, ఢిల్లీకి విమానంలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు దానికి చైర్మన్‌గా ఉండి పోయిన సంగతి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈయన చైర్మన్ అయిన వెంటనే ఇంటికోసం జి. ఓలో ప్రొవిజను ఇచ్చారు. ఇల్లు లేకపోతే 2500 రు.లు ఇవ్వవచ్చునని అన్నారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యునిగా ఉండి చైర్మన్‌గా ఉన్నటువంటి వ్యక్తి ఓల్డు ఎమ్. ఎల్.ఎస్ క్వార్టర్సులో 9-ఎ నెంబరులో ఉండేవారు. చైర్మన్‌గా ఇల్లు కావాలని అంటే ఆ ఇంటికి అద్దె అడ్వాన్సుగా ఇవ్వడం జరిగింది. దీనికి ఆడిట్ అబ్జక్షను చేశారు. చైర్మన్‌గారు ఆ ఇంటిలో దిగలేదు. ఓల్డు ఎమ్.ఎల్.ఏస్ క్వార్టర్సులో 9-ఎ నెంబరులో ఉన్నారు. కాని అద్దె ఇంటికి అడ్వాన్సుగా రు. 2 వేలు ఇచ్చారు. దీనిని ఎవరు రీపే చేయాలో అర్థం కాని పరిస్థితి ఉంది అది ఇంకా తేలలేదు. జి. ఓలోని 8వ నిబంధన ప్రకారం ఇంటి దగ్గర ఫోనుకు ఎస్.టి.డి ఉండకూడదు. ఆఫీసులోనే ఎస్.టి.డి కాల్సు చేసుకోవాలని ఆ జి.ఓలో ఉంది. దానిని ఉల్లంఘించి ఇంటి ఫోనునుంచి ట్రంకుకాల్సు చేసారు. ట్రంకుకాల్సుకు రెండు మాసాలకు 2,200 రూపాయలు బిల్లు వచ్చింది. అసలే లిడ్‌క్యాప్ మునిగిపోతున్నది. వనజాక్షిగారు ఎమ్. డిగా ఉన్నప్పుడు కోట్ల రూపాయలు మునిగిపోయింది. ఆమె మీద యాక్షను లేదు. వనజాక్షిగారు ఇప్పుడు మార్క్‌ఫెడ్‌కు వచ్చారు. అదికూడా నష్టాలలోకి వచ్చింది. ఆవిడ ఎక్కడికిపోతే అక్కడ కోట్లరూపాయలు నష్టం వస్తున్నది. వనజాక్షిగారికి మంత్రివర్గంలో ఎవరితోనైనా బంధుత్వం ఉందేమో....

శ్రీ కె. వివేకానంద :— పాయింట్ ఆఫ్ ఆర్డర్-గౌరవ సభ్యులు నరేంద్రగారు కొన్ని ఆరోపణలు చేశారు-బాగానే ఉంది. గౌరవసభ్యుల మీద ఆరోపణ చేసేప్పుడు....

శ్రీ ఎన్. విజయరామరాజు :— అధ్యక్షా, ...

Mr. Speaker :— I am not allowing Mr. Raju. **Wait for my decision. I am asking him what his point of order is. Let him explain it.**

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP.

శ్రీ కె. వివేకానంద (గోపాలపురం) :— గౌరవ సభ్యుల మీద సభలో ఆరోపణ చేసేప్పుడు స్పీకర్ అనుమతి తీసుకోవాలని రూల్ 281 లో ఉంది. ఆ ప్రకారం వారు తమ దగ్గర నుంచి అనుమతి తీసుకోవడం జరిగిందా? గౌరవసభ్యుల మీదచేసే ఆరోపణ వారు రుజువుచేయలేరు అన్నవిషయం స్పష్టం. ఇది ఎవరు ఇచ్చారోతెలుసు. అంతా తప్పు. ఈ ఆరోపణ...

శ్రీ ఏ. నరేంద్ర :— నేను ఒక వ్యక్తి పేరు తీసుకోలేదు-ఈ సభరూలు ఉల్లంఘించడానికి, ఆ సంస్థకు చైర్మన్‌గా ఉన్న వ్యక్తిని మాత్రమే సంబోధిస్తున్నాను. ఒక వ్యక్తి పైన ఆరోపణ చేయడంలేదు. క్లీన్ ప్రభుత్వం అనుకొంటున్నారు—అలాఅని అనేక స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారు. దానిని కాపాడాలని కోరుతున్నాము ఆ చైర్మన్‌కు ఒక కారు ఏడిపి 2741 ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాన్ని విమర్శించాము-కాంగ్రెసుపార్టీ పరిస్థితి బయట ప్రజలముందు పెట్టాము—అందుకే ఆ పార్టీగాలికి పోయింది. మీరు క్లీన్ ప్రభుత్వం అంటున్నారు. ఆ కారును రిపేరు చేయడానికి ప్రభుత్వ షెడ్‌కు పంపారా—లేదు. ప్రయివేటు కార్ఖానాకు పంపారు. 15 వేలరూపాయలు ఒకసారి 20 వేల రూపాయలు ఒకసారి రిపేర్సుకు ఖర్చుచేశారు. తొమ్మిది నెలలో ఎంబాసిడర్ కారుకు ఇన్ని వేల రూపాయలు ఖర్చు చేయడానికి అనుమతి ఎవరిచ్చారు? కారు మీద తెలుగుదేశం చైర్మన్ 50 వేల రూపాయల రిపేర్సు చేశారు—ఎక్కడ క్లీన్ ప్రభుత్వం నడుపుతున్నది? ఈ సంస్థలో చైర్మన్‌గా ఉన్న మీ పార్టీ వ్యక్తి ఇలా చేస్తుంటే-మీరు పరిశుభ్రమైన పరిపాలన ఇస్తామని చెప్పడం న్యాయంకాదు. జీతం రు.1500 తీసుకోవాలని ఉంది. ఆఫీసులో ఒక ఎటెండరు, ఇంటిదగ్గిర ఒక ఎటెండరును పెట్టుకోవాలని ఉంది. ఆఫీసులో ఉన్న వ్యక్తి సంస్థ నియమించిన వ్యక్తి. చైర్మన్ ఇంటికి ఎటెండర్ కావాలంటే— నా దగ్గర మనిషి ఉన్నాడు అని చెప్పి—సంతకాలు లేకుండా, అసలు మనిషే లేకుండానే జీతాలు డ్రా చేస్తున్నారు. రెగ్యులేషన్సు ఉల్లంఘించడం, ఇంటి దగ్గర ఎటెండర్‌ను పెట్టుకోవడం జరిగింది. దానికి లాభం వచ్చిందని కొందరు చెప్పారు. దుర్వినియోగం అనేది జరిగిందా లేదా అని విమర్శించే హక్కు ప్రభుత్వం తరపున నియమించబడిన వ్యక్తులకు లేదు. ఇందులో పెద్ద భాగవతం,తతంగం ఉంది. చాలా ఆరోపణలు ఉన్నాయి కానీ సంక్షిప్తంగా మాత్రమే మీ ముందు పెట్టాను. ఈ అవకతవకలను సమగ్రంగా పరిశీలించడానికి హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :— అధ్యక్షా, కాంగ్రెసు కాలంలో జరిగిన దానికి కమీషన్ వేశారు-కమీషన్ ఎంక్వయిరీ చేసింది-కొంత డబ్బు తేల్చింది అని మంత్రి చెప్పారు.

కొంత వసూలు చేశాము. ఇంకా కొంత ఉంది అని చెప్పారు. అందులో కొందరు ఫ్యాక్టరీకి ఎక్స్‌కాండ్ అవుతున్నవారు ఉన్నారని చెప్పారు. వారికి ఆస్తులు ఉన్నాయా? ఆ తిన్నవారు ఎవరు? ఏరకంగా వారి నుంచి స్వాధీనం చేసుకుంటారు? రాబట్టే అవకాశం ఉందా? ఆ రిపోర్టు వచ్చాక ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుంది-మంత్రి చెప్పాలి. ఆ తరువాత అవకతవకలు జరిగినవి ఉన్నాయి-కనుక హవుజు కమిటీ వేయాలి. మిస్ప్రైర్మన్ మీద వస్తుందని నరేంద్రగారు చెప్పారు. దానిని పాయింటి, స్పోర్టివ్‌గా భావించి, తప్పనిసరిగా హవుజు కమిటీ వేస్తే—మంచి, చెడు సభ ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది. హవుస్ కమిటీకి మంత్రి వప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకు అప్పీల్ చేస్తున్నాను—హవుజు కమిటీ బాధ్యత ఈ సభకు ఉన్న ప్రత్యేక అధికారాన్ని అదేపనిగా ఉపయోగించడం మంచిదికాదు. ఈ హవుస్ కమిటీ వేయగానే పరిస్థితులు బాగుపడతాయా? పాయ్ కమిటీ వేశారు.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇటీవల జరిగిన వాటికి హవుస్ కమిటీ వేయాలని చెప్పాను.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఇదివరకు హవుస్ కమిటీ వేసిన దానికి ఏమి న్యాయం జరగలేదు. మంత్రి సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుని ఈ సంస్థను బాగా సంస్కరించడానికి హామి ఇచ్చారు. ఇదివరకు కూడా ప్రభుత్వం ఇలాంటి హామీలు ఇచ్చింది—కానీ ఏమీ జరగలేదు—వ్యవస్థ కుళ్ళి పోతున్నది. ఏ ప్రభుత్వం కూడా దానిని బాగుచేయలేని పరిస్థితిలో ఉంది. తెలుగుదేశం వచ్చింది-కొత్త ప్రభుత్వం వచ్చింది. సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుని-డబ్బు వచ్చినా రాకపోయినా-ఇలాంటి దుర్వినియోగం చేస్తున్నారు—ఇక ముందు చేస్తే నష్టపోతాము అని డిటరెంట్ పనిష్‌మెంట్ ఉంటే—లిడ్‌క్యాప్ కాదు ఇతర పరిశ్రమలు కూడా బాగుపడతాయి. హవుస్ కమిటీ నేను న్యాయమైనదని భావించడంలేదు. ప్రభుత్వమే హవుస్ కమిటీ చేయవలసిన పనిని, ప్రభుత్వం చేయవలసిన పనిని ద్విగుణీకృతంగాచేసి పరిష్కారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు:— అధ్యక్షా, మా సభ్యులు నరేంద్రగారు 75 వేల రూపాయల కుంభకోణం గురించి చెప్పారు. నేను లక్షల రూపాయల కుంభకోణం గురించి చెపుతాను. 60 వేలరూపాయల పెట్రోలు ఖర్చుపెట్టి కార్లుతిరగటం జరిగింది. ఎన్నికలలో తిరగడానికి వేల రూపాయలు కారుకు ఖర్చుపెట్టారు. జీతాలు అరవై మూడు వేల రూపాయలు. సబ్ స్టాండర్డ్ చర్మాలు, రబ్బరు కొనుగోలు చేసి వారి నుంచి ఎన్నికల

నిధికి 45 వేల రూపాయలు తీసుకున్నారు. ఈ విధంగా రెండు లక్షల రూపాయల ప్రజా దుర్వినియోగం చేశారు. ఇవన్నీ ఈ తెలుగుదేశం చైర్మన్ చేసినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ప్రభుత్వం నియమించిన చైర్మన్ దాదాపు మూడు లక్షలరూపాయలు ప్రభుత్వసొమ్ము తొమ్మిది నెలల్లో దుర్వినియోగం చేశారు.

ప్రభుత్వం యొక్క నాయకులు, చైర్మన్‌గారు కూడా యీ విధంగా చేయడం శోచనీయం. కనుక దీనిమీద వెంటనే ఎంక్వయిరీ కమిటీని వేసి సరియైన నిర్ణయం తీసుకోవాలి. మీరు హవుస్ కమిటీని వేయాలి. హవుస్ కమిటీ ద్వారా దాని నిజానిజాలు తీసుకొని వచ్చి లిడ్ కేప్‌ను పునరుద్ధరించి ఆ చర్మకారుల యొక్క ఖర్మను తీర్చిదిద్దాలని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్) :— అసలు యీ లిడ్‌కేప్ జబ్బు చాలాకాలం నుంచి కొనసాగుతోంది. కాంగ్రెసు వారి కాలంలో ఉండే సాంప్రదాయాన్నే తిరిగి తెలుగుదేశం వచ్చిన తర్వాత ఆ సాంప్రదాయం ప్రకారమే లక్షలు రూపాయలు వాటిని కొనుగోలు చేసేదానిలో అదేవిధంగా బూట్లు చెప్పులు, తదితర లిడ్‌కేప్ ఇండస్ట్రీ ద్వారా తయారయ్యేటువంటి వస్తువులు కొనుగోలు, అమ్మకంలో అనేకమంది అధికారులు అనధికారులు, యీ దుర్వినియోగానికి పాల్పడినారనేది యదార్థం. ఇది యదార్థం అని మంత్రిగారు కూడా ఒప్పుకుంటున్నారు. ఈ విధంగా యెవరయితే లిడ్‌కేప్ ఆస్థిని దుర్వినియోగం చేసినారో దానినిరికవర్ చేయడానికి వారిమీద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవలసిఉంది. అది కాకుండా జబ్బు ఒకటి మందు ఒకటి అన్నట్లు కాకుండా దీనికి ఒక హైపవర్ కమిటీని వేసినారు. ఇప్పుడు యీ లిడ్‌కేప్‌లోని యీ అధికారులే దీనిని దిగమింగితే, అధికారులే దీనిని దుర్వినియోగం చేసి ఆ నిధులు కాజేస్తే, యీనాడు హైదరాబాదు చేనరిని విజయవాడలో ఉండే ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలనడం, యీ విధంగా అమ్మడం ద్వారా యీ లిడ్‌కేప్‌ను బాగుచేస్తామనే ఆలోచన ఉన్నట్లు అర్థం అవుతున్నది. ప్రభుత్వ రంగంలో యీ లిడ్‌కేప్ యే ఉద్దేశ్యంతో యేర్పాటు చేయబడిందో అది దీనికి భిన్నంగా ఉంటుంది. కనుక దానిని అమ్మే ప్రతిపాదన విరమించి దానిలో అవినీతి ఆరోపణలు ఉన్న వారి మీద తగిన చర్యలు తీసుకొని హవుస్ కమిటీని వేయాలనేది మా ఉద్దేశ్యం.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు అధికారు లయినా యీ అవకతవకలలో, యీ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన వ్యక్తుల

re : Misappropriation of funds by the officials and Non-Officials of LIDCAP.

మీద క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకోనడమే కాకుండా డబ్బు వసూలు కావడం అనేది ముఖ్య అంశంకాదు. వారిలో మానసికంగా సంచలనం, భావితరాల వారికి యీ రకమైన ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసే సందర్భంలో నిర్దాక్షిణ్యంగా శిక్షిస్తామనే విషయాన్ని ధృవీకరించడమే కాదు, చట్ట రీత్యా తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకోబడుతున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం అధికారానికి వచ్చేసిన తర్వాత ఒక చైర్మన్‌ను నామినేట్ చేస్తే ఆ చైర్మన్ యేదో అధికార దుర్వినియోగం చేసినట్లు, విలాసాల కోసం విచ్చలవిడిగా ఖర్చుపెట్టినట్లు గౌరవసభ్యులు నరేంద్రగారు చెప్పింది వాస్తవం కాదు. కాంగ్రెసువారు మాదిరి మేము పొరబాట్లు చేస్తున్నామనేది కూడా అర్థం లేదు. గతంలో ఆ పాపాలభైరవులు చేసిన భూపాలనపట్ల విసుగు, విరక్తి చెంది మాకు ప్రజలు పట్టం కట్టినారు. ఈ ప్రభుత్వం కార్యక్రమాలు క్రమశిక్షణతో సమవీక్షణతో నలుగురు అభినందించే విధంగా జరపాలనే తాపత్రయం, తహతహ మాకు బాగా ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు అప్పటి చైర్మన్‌గారు కేవలం రూ. 3,300లు మాత్రమే పెట్రోలు ఖర్చులకుగాను తీసుకున్నారు. రూ.25,000 లు టి ఎ డి.ఏలు కార్పొరేషన్ చైర్మన్‌కు చట్ట రీత్యా అధికార రీత్యా యే రకమైన అర్హతలు ఉన్నాయో వాటిని మాత్రమే ఉపయోగించుకోవడం జరిగింది జీ ఓ లో యిష్యూ చేసిన నిబంధనలను అధిగమించి చేసిన సందర్భాలులేవు. అవి కేవలం అవాస్తవం, అభూతకల్పన మాత్రమే. వీటన్నిటికి మించి అదే చైర్మన్‌గారు, యిప్పటి మేనేజింగ్ డైరెక్టరుగారు యిద్దరూ సంస్థ యొక్క ఆర్థిక వ్యవస్థను సంస్కరించడం కోసం తీసుకున్న చర్యలలో కొన్ని మీకు తెలియచేస్తాను. ప్రతి యూనిట్‌కు విడివిడిగా ఉత్పాదక ప్రమాణాలు తయారు చేసే లక్ష్యాలకు టార్గెట్ కూడా నిర్ణయించడం జరిగింది. క్రొత్త పోస్టులు సృష్టించడానికి, క్రొత్త నియామకాలు చేయడానికి యే విధమైన అవకాశం ఉండకూడదనే నిర్ణయాన్ని వారు తీసుకున్నారు. రాజీనామా కారణంగా, మరియు పదవీ విరమణ కారణంగా యేర్పడిన ఖాళీలు ఖాళీలుగానే ఉంచడం జరిగింది. ఉన్న సిబ్బందితోనే వాటిని నిర్వహించడం జరుగుతోంది క్రమశిక్షణను కఠినంగా ఎన్‌ఫోర్స్ చేయడం కోసం చట్ట విరుద్ధమైన సమ్మె సందర్భంలో 15 రోజుల జీతం కోత విధించడం కూడా జరిగింది. మార్కెటింగు యాక్టివిటీస్ చేయడానికి, పాత ఆర్డరును కొనసాగింపు చేయడం, క్రొత్త ఆర్డరును సంపాదించడం కోసం నిర్విరామ కృషిచేసి ఆర్డరు సంపాదించడం కూడా జరుగుతోంది. ఈ స్వయంకృత కాంప్లెక్స్ హిందూస్తాన్ షిప్‌యార్డ్ వగైరాల నుంచి క్రొత్త ఆర్డర్లు సంపాదించినారు. లిడ్‌కేప్ పరపతి పెంచడం కోసం చర్యలు తీసుకొని, ఫైనాన్షియల్ యినిస్టిట్యూషన్స్ దగ్గరకు కూడా వెళ్ళి వారందరికి నచ్చచెప్పి క్రెడిబిల్టీ,

బారోయింగ్ కెపాసిటీని పెంచడానికి కృషిచేయడం జరిగింది. ఇది కాకుండా నిర్వహణ మూలధనం అవసరాలను యీ నాడుబ్యాంకుల ద్వారా కావలసిన కార్యక్రమాలు తీసుకోవడానికి వారు యింప్రూవ్ మెంటు చూపించినారు. కంట్రోళ్ళను ప్రవేశపెట్టి పనితీరును క్రమబద్ధం చేసినారు. పనితీరు సరిగాలేని కొన్ని షోరూమ్స్‌ను క్లోజ్ చేసి తద్వారా వచ్చే నష్టాన్ని యీ లిడ్‌కేప్ భారం వహించ వలసిన అవసరంలేకుండా చర్య తీసుకున్నారు. ఏది ఏమైనా రూ. 8 కోట్లు యీ సంస్థకు నష్టంవాటిల్లినమాట వాస్తవం కాదు. రూ.10 లక్షలు చిల్లర అందులో రూ.7 లక్షలు అక్కడ పనిచేసే ఉద్యోగులు స్వార్థంకోసం విచ్చలవిడిగా ఉపయోగించుకుంటున్న కారణాన్ని వారిమీద క్రిమినల్, సివిల్ నేరాలు వేసి వారి నుంచి వసూలు చేస్తున్నాము. ఒక లక్షరూపాయలు వసూలు కాబడింది. రూ.3 లక్షలు అడ్వాన్స్ ట్రేడర్స్ నుంచి కూడా రావలసిన అవసరంఉంది. అయినప్పటికీ గౌరవ సభ్యులు చెప్పినట్లు తెలుగుదేశం పార్టీకి జరిగేటటువంటి వ్యవస్థ యొక్క అవస్థను నిర్మూలించడానికి హవుస్ కమిటీని వేయడానికి యే విధమైన ఆక్షేపణ లేదు.

(ఇంటరప్షన్)

నేను చెప్పినాను. జరిగిన అవకతవకలు విచారించడానికి హవుస్ కమిటీని యేర్పాటు చేసి ఆ సంస్థను సంస్కరించడానికి మీరిచ్చే అమూల్యమైన సలహాలను ప్రభుత్వం తప్పకుండా అమలుపరుస్తుంది. హవుస్ కమిటీకి నాకు ఆక్షేపణ లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— మంత్రిగారు సమాధానం చెబుతూ నేను చెప్పింది వాస్తవం కాదన్నారు. చైర్మన్‌గారి మీద నేను చెప్పిన విషయాలు వాస్తవం కాదని అప్పుడే ఎంక్వయిరీలో తేలిందా?

మిస్టర్ స్పీకర్ :— ఆడిట్ రిపోర్టు ఉంటుందికదా.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆడిట్ అబ్జెక్ట్ చేసింది. రూ.2,000లు చైర్మన్‌గారు....

మిస్టర్ స్పీకర్ :— అది హౌస్‌కమిటీలో తేలుతుందికదా.

శ్రీ ఎ. నరేంద్ర :— వారు తెలుసుకొని చెప్పి ఉంటే బాగుండేది. ఇప్పుడు మెస్సర్స్ రాధా ఆటోమోబైల్, లకిడీకాపూల్ దగ్గర ఉన్న పెట్రోలు బంక్‌దగ్గర రెండు రోజులకొకసారి 20 నుంచి 30 లీటర్ల పెట్రోలు....

మిస్టర్ స్పీకర్ :— అది కమిటీలో వస్తుంది కదా.

శ్రీ ఎ. నరేంద్ర :— రూ.3,000 లు ఖర్చు పెట్టినట్లు జీ. ఓ. ఉంది.....

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, యిప్పుడు మనము హౌస్ కమిటీని యేర్పాటు చేస్తున్నాము. రూ. 3999 లు పెట్రోలు క్రింద ఖర్చు కాబడింది. రూ, 27,000లు టి.ఎ.డి.ఏలు క్రింద చట్టరీత్యా జీ. ఓ. ప్రకారం ఖర్చుచేయడం జరిగింది. ఏ పరిస్థితిలోను చట్టాన్ని అతిక్రమించి అవి జరగలేదని యిప్పటికే ధృవీకరిస్తున్నాను. కాని నేను అంటున్నాను తెలుగుదేశం ప్రభుత్వంలో యేర్పాటు చేసిన ఛైర్మన్ అధికార దుర్వినియోగ చేసుకున్నారనేది కేవలం అపోహ, అభూతకల్పన మాత్రమే. అది వాస్తవంకాదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ నాయని నర్సింహారెడ్డి :— మంత్రిగారు హౌస్ కమిటీకి ఒప్పుకున్నారు. కాబట్టి ఇక దీనిమీద చర్చ ముగించడం మంచిది.

## BUSINESS OF THE HOUSE

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, వారి కోరికలకు మద్దతుగా ఈరోజు జర్నలిస్టులు ఎసెంబ్లీ సమావేశానికి రాకుండా బాయ్‌కాట్ చేయడం జరిగింది. అంజయ్యగారు సెంటర్‌లో లేబర్ మినిస్టరుగా వుండగా వారికి హామీలు ఇవ్వడం జరిగింది. జర్నలిస్టులకు తెలుగుదేశం పార్టీ తరఫున సంఘీభావాన్ని తెలియజేస్తున్నాను.

## CALLING ATTENTION MATTERS

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి) :—

ఖమ్మం జిల్లా, గార్ల గ్రామంలో 26-7-85న ఒక ప్రయివేటు వ్యక్తి ఇంట్లో బంగారు నాణాలు ఏవీ దొరకలేదు. కాని గార్ల గ్రామానికి చెందిన లచ్చయ్య కుమారుడు లూపా నర్సయ్యాది అని చెపుతున్న ఒక ఖాళీ స్థలంలో రైల్వే లైనుకోసం కూలీలు తవ్వుతున్నపుడు బంగారు నాణాలు దొరికాయి భారతీయ నిధి నిక్షేపాల చట్టంలోని 3,4 విభాగాలు క్రిందవాటిని రెవిన్యూ మండలి అధికారికి అప్పగించాలి.కాని స్థానిక నాయకులు ఆయనకు అప్పగించకుండా 43, బంగారునాణాలను 3-8-1985న నేరుగా ముఖ్యమంత్రి గారికి అప్పగించారు. దర్యాప్తులో, వారి నుండి మరో 46 బంగారు నాణాలు స్వాధీనం చేసుకున్నారు. ఆ చట్టంలోని 20వ విభాగం క్రింద ఇది నేరం అయినందు వల్ల పోలీసులు కేసు రిజిష్టరు చేసి, 8 మంది వ్యక్తులనుఅరెస్టు చేశారు. పోలీసులు 31-1-86న ఎల్లందు మేజిస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉంది.

ఈ క్రింది 8 మందిని అరెస్టు చేశారు;

| | | |
|---|---|---|
| 1) | రాంపురం నివాసి వీరారెడ్డి కుమారుడు 40 సంవత్సరాల ఎల్కా సూర్యనారాయణరెడ్డి | 23 బంగారు నాణాలు |
| 2) | రాంపురం నివాసి ముత్రాసి కులస్థుడు వీరయ్య కుమారుడు 52 సంవత్సరాల ఓరుమర్తి కిష్టమ్మ | 10 బంగారు నాణాలు. |
| 3) | రాంపురం వాస్తవ్యుడు, కమ్మ కులస్థుడు లక్ష్మయ్య కుమారుడు, 25 సంవత్సరాల తూము సత్యం | 2 బంగారు నాణాలు. |
| 4) | రాంపురం వాస్తవ్యుడు, హరిజన కులస్థుడు మదరయ్య కుమారుడు బసి పొంద బక్కయ్య | 2 బంగారు నాణాలు. |
| 5) | రాంపురం వాస్తవ్యుడు, హరిజన కులస్థుడు కోటయ్య కుమారుడు కొండ్రు బిజం | 2 బంగారు నాణాలు. |
| 6) | రాంపురం వాస్తవ్యుడు, హరిజన కులస్థుడు వీరరామల్లు కుమారుడు 35 సంవత్సరాల పోలెపొంగు నాగులు | 2 బంగారు నాణాలు. |
| 7) | రాంపురం వాస్తవ్యుడు, వెంకట నారాయణరెడ్డి కుమారుడు 35 సంవత్సరాల మైనంపాటి మోహనరెడ్డి (ఒక పాత్రతో) | 2 బంగారు నాణాలు. |
| 8) | తాడి లక్ష్మీనారాయణ, లారీ డ్రైవరు | 2 బంగారు నాణాలు. |
| | | 45 బంగారు నాణాలు |

ఇంతకుముందే దీనికి సంబంధించిన క్వశ్చన్‌కు క్షుణ్ణంగా ఆన్సర్ చేశాను. మళ్ళీ ఇప్పుడు కాల్ ఎటెన్షన్ రూపంలో వచ్చింది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఎనిమిది మాసాల క్రితం ఈ నిక్షేపాలు దొరికినమాట వాస్తవమే. ఇంతకుముందే దీనికి సంబంధించిన ప్రశ్న వచ్చినా సంతృప్తి కరమైన సమాధానం రాలేదు. ఎనిమిది మాసాల క్రితం బంగారు నాణాలు దొరికినప్పుడు తెలుగు దేశం కార్యకర్త అక్కడ మండల్ హెడ్‌క్వార్టర్స్‌వుండగా మండలాధి కారినికాదని డైరెక్టుగా హైదరాబాదు తీసుకువచ్చి ముఖ్యమంత్రిగారికి ఇవ్వడమూ, ముఖ్యమంత్రిగారు తీసుకోవడమూ జరిగింది. నాణాలు తీసుకువచ్చిన వ్యక్తి మధ్యలో కొన్ని కాజేశాడు.

వాటిని ముఖ్యమంత్రి రిసీవ్ చేసుకోవడం అంటే అసలు ఇది తెలిసి జరిగిందా, తెలియక జరిగిందా అని అడుగుతున్నాను. తరువాత ఈ విషయం కలెక్టరుగారికి తెలిసాక అరెస్టుల తంతు ప్రారంభమైంది. దీనిగురించి కలెక్టర్‌పై ప్రెషరైజ్ చేసి కేసును లైటెన్ చేశారు. నాణాలు దొరికిన ప్రాంతం కాకతీయ సామ్రాజ్యపు పరిధిలో వున్న ప్రాంతం.

మిస్టర్ స్పీకర్ :— రూల్స్ ప్రకారం కాల్ ఎటెన్షన్ స్టేట్‌మెంట్ తరువాత ప్రశ్నలు మాత్రమే అడగాలి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— తెలుగుదేశం అని అనగానే ఊరికేనే హర్ట్ కావలసిన అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఏ పదాలు ఉపయోగించినా నాకు అభ్యంతరంలేదు నేను ఇంటర్‌ఫియర్ కాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అక్కడి అధికారులను కాదని డైరెక్టుగా ఇక్కడికి నాణాలను తీసుకురావడం అవివేకం. దీనివల్ల ఎన్ని అపోహలు వచ్చాయంటే పదివేల బంగారు నాణాలు వున్నాయని, అందులో కేవలం 80 నాణాలు బయటకు వచ్చాయనీ, తరువాత అధికారులు తనిఖీచేస్తే మరో వంద నాణాలు బయటకు వచ్చాయనీ ఇలా అనేక రకాల అపోహలు ఉన్నాయి. నిజం ఏమిటో ప్రభుత్వానికి కూడా తెలిసినట్టులేదు. దీనిని సప్రెస్ చేయడానికే ప్రభుత్వం ఆన్సర్ ఇస్తోంది. నిధి నిక్షేపాలు దొరికినప్పుడు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొంటే అపోహలు వుండేవి కావు. ఇంతకు ముందు రెండు, మూడుసార్లు దీనిగురించి అడిగినా సరైన సమాచారం రాలేదని ఆవేదనతో మనవిచేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— తెలుగుదేశం కార్యకర్త కాదు, ఏ పార్టీకి చెందిన వ్యక్తో ముఖ్యమంత్రిగారి వద్దకు రావడం జరిగింది. 43 బంగారు నాణాలు ఇవ్వడం జరిగింది. వాటిని ఖమ్మం ట్రెజరీకి పంపించడం జరిగింది. పోలీసువారు చర్య తీసుకొన్నారు మరో 46 నాణాలు ఈ ఎనిమిది మంది వద్ద బయటపడ్డాయి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అంటే కొన్ని పోయాక కొన్ని ఇక్కడకి వచ్చాయని మీరు కమిట్ అయినట్టే కదా ?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేయడం, వారిపై ఛార్జిషీట్ పెట్టడం జరిగింది.

(అంతరాయము)

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అతను సాధారణమైన కార్యకర్త కాదు. ఆయన ఇంటర్‌ఫియరెన్స్ ఎంతవరకు సమర్థనీయం ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఆయన ఏ పార్టీకి చెందినవాడో నాకు తెలియదు. కాని అతను 43 నాణాలు ముఖ్యమంత్రిగారికి అందజేశాడు. ముఖ్యమంత్రి హెడ్ ఆఫ్ ది స్టేట్ కాబట్టి నిరాకరించకుండా వాటిని తీసుకొని వెంటనే ఖమ్మం ట్రెజరీకి పంపించడం జరిగింది. అంతేకాకుండా పోలీసువారు చర్య తీసుకొన్నాక మరో 46 నాణాలు బయటపడ్డాయి, ఎవరి దగ్గర బయటపడ్డాయో వారి పేర్లు చెప్పాను. వారిని అరెస్టు చేసి వారిపై కేసు పెట్టడం జరిగింది. ఇల్లందు కోర్టులో క్రిమినల్ కేసు నడుస్తోంది. ఇంకా ఏమి కావాలి ?

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— నాణాలు తెచ్చిన కార్యకర్త పోలీసు కేసులో ఉన్నాడా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎల్కా సూర్యనారాయణరెడ్డి అనే అతను ఉన్నాడు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ ;— అక్కడి నుంచి నాణాలు ఎస్.ఐ. రామారావు గారి ఇంటికి తెచ్చింది కాజా రామనాథంగారు. అతనిని కేసులేకుండా మినహాయించారు. ఆయనపై ఛార్జుషీట్ పెట్టలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఎవరు తెచ్చారో ఆ సమాచారం లేదు

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అది మీ సబ్జక్టు కాదు, కాని మీరు జవాబు చెపుతున్నారు. అందువల్ల మీ దగ్గర పూర్తి సమాచారం లేదు. దీనికి ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పవలసి వుండింది.

శ్రీ జి. మల్లేశ్ (అసిఫాబాద్) .— అక్కడ 400 నాణాలు దొరికితే కేవలం 43 నాణాలు మాత్రమే ముఖ్యమంత్రిగారికి తెచ్చి ఇచ్చారని అక్కడి ప్రజలు అనుకొంటున్నారు. అధికారులు, అధికార పార్టీలో వుండే కొద్ది మంది వ్యక్తులు కలిసి ఆ నిధిని కాజేశారు. కొంత మందిపై కేసులు పెట్టడం జరిగిందని మంత్రిగారు చెపుతున్నారు. అలాంటప్పుడు కాజా రామనాథంగారిని కూడా కేసులో ఇన్‌వాల్వ్ చేసి ఆయనపై కూడా విచారణ జరిపి, అన్ని నాణాలను రికవరీ చేసేందుకు చర్యలు తీసుకొంటారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:— ఆ విషయం విచారణ చేయిస్తాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— మండలాధికారిని ధిక్కరించి ఇక్కడికి తీసుకురావడం ఎందుకు జరిగింది? దీనిపై ఏమి చర్య తీసుకొన్నారు?

మిస్టర్ స్పీకర్ :— కొంచెం ఓపికపట్టండి. రూల్ పొజిషన్ చెపుతాను.

Rule 74. (1) A member may with the previous permission of the Speaker call the attention of the Minister to any matter of urgent public importance and the Minister may make a brief statement thereon;

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఇంతకుముందే చెపితే బాగుండేది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— రూల్స్ కొంతమందికి వర్తించి, కొందరికి వర్తించకుండా వుంటే ప్రయోజనంలేదు.

Provided that no member shall be allowed to make a speech while calling the attention of the Minister to any matter of urgent public importance.

(2) There shall be no dedate on such statement at the time it is made but each member in whose name the item stands in the list of business may with the permissson of the Speaker ask a question: .."

నేను దానిని కాదనడంలేదు. కాని వారికి కూడా వర్తిస్తుందా, లేక మా ఒక్కరికేనా ?

మిస్టర్ స్పీకర్ :— అందరికీ.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— అంటే నోరువేసే వారికి అవకాశం లేదా ?

మిస్టర్ స్పీకర్ :— మీకు నోరులేదని ఎవరు అంటారు ?

ఈరోజు క్వశ్చన్ అవర్‌లో చెప్పడం జరిగింది. సభ్యుల ఆవేశాలు చూసి 1,2 నిమిషాలు ఎలా చేయడం జరుగుతోంది. అదికూడా చేయవద్దంటే చేయను మీరు ఇప్పుడు మూడవసారి లేచారు.

(అంతరాయము)

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— మమ్మలను పరీక్షచేయదలచుకొన్నారా మీరు? ఎందుకు ఈ పరీక్షలు ?

మిస్టర్ స్పీకర్ :— ఏం చేయాలో మీరే నాకు సలహా ఇవ్వండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— ఒక్క మాటతో వారు చెబితే సరిపోదు.

మిస్టర్ స్పీకర్ :— క్షుణ్ణంగా చెప్పడం జరిగింది. మూడవసారి కూడా చెప్పడం జరిగింది. ఒక లిమిట్ వుంటుంది. నేను సభను కండక్టు చేయాలా వద్దా ?

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— గంటలకొద్దీ టైం ఇస్తున్నారు. ముఖ్యమైన విషయం వచ్చేసరికి ఏమిటి ఈ లిమిట్?

మిస్టర్ స్పీకర్ :— అలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు మీరు మా రెస్క్యూకు వస్తూన్నారా? దానివల్ల అందరూ నష్టపోతున్నారు. హవుస్‌ను ఎలా నడపాలనే విషయంలో ప్రతి సభ్యుడికీ బాధ్యత ఉంది. వారు వయిలేట్ చేస్తున్నారని మీరు కూడా చేయడం ఏమిటి? సీనియర్ మెంబర్ మీరు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— మండలాధికారి వుండగా ముఖ్యమంత్రిగారికి తెచ్చి ఇవ్వడం తప్పిదంగా ఎంచుతున్నారా లేదా?

శ్రీ నల్లరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మండలాధికారికి ఇవ్వకుండా ముఖ్యమంత్రి గారికి ఇవ్వడం తప్పని ఒప్పుకుంటున్నాను. అందరికన్నా ఏమి చెప్పాలి ?

శ్రీ జి. మల్లేశ్ :— అక్కడ 400 నాణాలు దొరికితే కేవలం 43 నాణాలు మాత్రమే ముఖ్యమంత్రిగారికితెచ్చి ఇచ్చారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నాణాలను తెచ్చి ఇచ్చిన వ్యక్తి మధ్యలో కొన్ని కాజేసాడు. కాబట్టి ఆయనపైకూడా కేసు పెడతారా ? మిగతా నాణాలను రికవరి చేస్తారా ?

నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ముఖ్యమంత్రిగారికి 43 నాణాలు ఇచ్చారు. తరువాత పోలీసులు కఠినమైన చర్యలు తీసుకొన్నాక మరో 46 నాణాలు దొరికాయి. ఇంకా ప్రయత్నంచేసి ఏమైనా దొరికితే పట్టుకొంటాము. ఎనిమిది మందిపై ఛార్జ్ షీట్ పెట్టారు. క్రిమికల్ కేసు పెండింగులో ఉంది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :— ముఖ్యమంత్రిగారికి నాణాలు తెచ్చి ఇచ్చినవారు కొన్ని వందల నాణాలు దక్కించుకొన్నారని ఆ గ్రామంలో అపోహ వుంది. కాబట్టి వారిని ఆరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసుకువెళ్ళి విచారణ జరుపుతారా ? ఇక పోతే మా జిల్లాలో ఈమధ్య నాగార్జునుడి కాలంనాటి నాణాలు దొరికాయి. నిధి నిక్షేపాలు దొరికినప్పుడు వాటిని స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తారా ? నిధి నిక్షేపాలు దొరికినప్పుడు స్వార్థపరులు స్వప్రయోజనాలకు వాడుకొంటున్నారు. అలాంటి సందర్భంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని స్వాధీనం చేసుకొంటే బాగుంటుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— తప్పకుండా చర్య తీసుకొంటాము.

ముఖ్యమంత్రి తరపున చిన్న తరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి) :—

1. రాజమండ్రిలోని మెసర్సు ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు కంపెనీ 1956 భారత కంపెనీల చట్టం క్రింద రిజిస్టరయింది. ఈ కంపెనీలో మనరాష్ట్ర ప్రభుత్వానికి ఒక్కొక్కటి రూ. 100/-ల చొప్పున ప్రతిపు విలువగల ఒక లక్ష 50 వేల ఈక్విటీ వాటాలు ఉన్నాయి. మొత్తం 5 కోట్ల 62.లక్షల 50 వేల రూపాయల ఈక్విటీ మూల ధనంలో ప్రభుత్వ వాటా 26.63 శాతం మాత్రమే. అందువల్ల ఈ కంపెనీ యాజమాన్యానికి సంబంధించినంత వరకు, డైరెక్టర్ల మండలిలో ప్రాతినిధ్యం గల మైనారిటీ వాటాదారు స్థాయిని మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం కలిగివున్నది. హక్కులు, అధికారాల విషయంలో కూడా మన రాష్ట్రం అదే స్థాయిని కలిగి వున్నది. ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్సు కంపెనీ యాజమాన్యంపై మన రాష్ట్రానికి ఎటువంటి నియంత్రణాధికారం లేదు.

2. ఈ కంపెనీ అక్రమ విధానాలు అవలంబిస్తున్నందువల్ల రాష్ట్రం భారీ మొత్తం నష్టపోతున్నదని చిన్న తరహా యూనిట్లు ఇబ్బందులకు గురి అవుతున్నాయనే ఈ విషయానికి సంబంధించి రసాయనాలు, అనుబంధ ఇంజినీరింగు భాగాలు, రిఫ్రాక్టరీలు పటిక, వినియోగించదగిన వస్తువులు, వెదురు, కట్టు సామగ్రి, అంటే కొబ్బరితాడు మున్నగువాటిని ఈ కంపెనీ రాష్ట్రం వెలుపలనుండి కొనుగోలుచేసింది. స్థానిక చిన్న తరహా పారిశ్రామిక యూనిట్లకు ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయలేదు. దిగుమతి చేసుకుంటున్న కాగితపు గుజ్జులో దాదాపు 52 శాతం గుజ్జును ఈ కంపెనీ కొనుగోలు చేయడం వల్ల ఇదివరకు గుడ్డ ముక్కలు, కాగితం ముక్కలు సరఫరా చేస్తుండిన స్థానిక యూనిట్లు కొంత మేరకు దెబ్బ తిన్నాయి. ఉత్పత్తి అయిన కాగితాన్నంతటిని కలకత్తా, బొంబాయిల్లో అమ్మకం జరుగుతున్నది. రాజమండ్రిలో ఉన్న ఒకే ఒక సెల్లింగు ఏజంటు కూడా ఇతర రాష్ట్రానికి చెందినవాడే. ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్సు వారు స్థానిక చిన్నతరహా పరిశ్రమల ప్రయోజనాలకు భంగం కలుగజేస్తున్నది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వంకూడ నష్టపోతున్నది.

3. ఏమైనప్పటికి, ప్రస్తుతం అమలులో ఉన్న నియమాల ప్రకారం,మనరాష్ట్రంలోని చిన్నతరహా పరిశ్రమల నుండే తప్పనిసరిగా కొనుగోలు చేయాలనే నిర్బంధం ఏమి లేదు. అలాంటి నిర్బంధాలు రాష్ట్ర పబ్లిక్ రంగసంస్థలు, స్థానిక సంస్థలు మొదలగు వాటికి మాత్రమే వర్తిస్తాయి.

4. ఈ కంపెనీలో స్థానికుల స్థానికేతరుల నియామకానికి సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రాజమండ్రిలోని, ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్సు లిమిటెడులో పనిచేస్తున్న ఉద్యోగులు.

| ప్రాంతం | కార్మికులు | సిబ్బందిసభ్యులు, ముఖద్దములు. | సిబ్బందిలో సీనియరు సభ్యులు. (అధికారులు) | మొత్తం |
|---|---|---|---|---|
| మన రాష్ట్రానికి చెందిన వారు | 2989 | 604 | 207 | 3800 |
| రాష్ట్రేతరులు | 97 | 55 | 87 | 239 |
| | 3086 | 659 | 294 | 4030 |

5. నిర్ణీత అర్హతలులేనప్పటికి రాష్ట్రేతరులు ముఖ్యమైన కీలక ఉద్యోగాలన్నిటి లోను వున్నట్లు తెలిసింది. రాష్ట్రేతరులే మిల్లు లెక్కలను నిర్వహిస్తున్నారు. కాగితపు గుజ్జు విభాగంలోని కాంట్రాక్టు లేబరును ఫ్యాక్టరీకి చెందిన ఒకరిద్దరు డమ్మి కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్నారు. కూలీలకు రెగ్యులరు పనులు అప్పగించడంలేదు. లారీలను కంట్రాక్టు పద్ధతిలా బయటి లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు అప్పగించడం వల్ల రెగ్యులరు రవాణా సిబ్బంది యిబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భా లలో ఫ్యాక్టరీలో, నిపుణులైన పనివారలు ఉన్నప్పటికీ వారికి పని ఏమీ యివ్వకుండా ఆ పనిని ప్రయివేటు కంట్రాక్టర్లకు అప్పగించడం జరుగుతున్నదని తెలిసింది.

6. ఈ కంపెనీలో జరిగిన నియమకాలకు సంబంధించి క్షుణ్ణంగా తనిఖీ చేసి ఏవైనా లోసుగులు ఉన్నట్లయితే దానిపై దర్యాప్తు చేయవలసిందిగా కాకినాడలోని జిల్లా ఉపాధి కల్పనా అధికారిని ఆదేశించినట్లు హైదరాబాదులోని ఉపాధికల్పన, శిక్షణ డైరె క్టరు తెలియజేసారు.

7. ఈ కంపెనీ డైరెక్టర్ల మండలిలో ప్రభుత్వం తరపున వున్న డైరెక్టర్లను మండలి సమావేశాలలో ఈ అంశాల గురించి ప్రస్తావించవలసిందిగా కోరడం జరుగు తుంది.

8. ఈ విషయంలో ప్రభుత్వ ఆశయం ఏమిటంటే మన రాష్ట్రంలో ఏదైనా భారీ పరిశ్రమను స్థాపిస్తున్నట్లయితే వారు తమకు అవసరమైన వస్తువులకోసం స్థానికంగా ఉన్న చిన్నతరహా పరిశ్రమలకు ఆర్డరు చేసి తెప్పించుకోవాలి. అదేవిధంగా తమకు అవసరమయిన సిబ్బంది నియామకంలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలి. అంతేకాక అన్ని భారీ పరిశ్రమలలోను జరిగే సిబ్బంది నియామకం విషయంలో నిబంధించేందుకు

కూడా ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. అవసరమైతే ఆ ఫ్యాక్టరీలో సిబ్బంది నియామకం జరిగే సమయంలో ప్రభుత్వం తరఫున పాల్గొనవలసిందిగా సిబ్బంది విషయాల డైరెక్టరను కోరటం జరుగుతుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లులో జరుగుచున్న అవకతవకల గురించి మంత్రిగారు ఇప్పుడే చెప్పారు. గతములో ఇది ప్రభుత్వ సంస్థ. ఈ సంస్థను ఆనాటి ముఖ్యమంత్రిగారు ఎస్. కె. బంగూర్ గారికి ఇవ్వడం జరిగింది. ఇందులో ప్రభుత్వ షేర్స్ ఎక్కువగా వున్నాయి. 33 1/2 షేర్స్ కలిగిన ఈ సంస్థ 28.6 కు పడిపోయింది. ప్రభుత్వము నామినేట్ చేసిన ఐ. ఎ. ఎస్. అధికారిని వేస్తే, వారు సరిగ్గా హాజరు కాకపోవడం, అక్కడ జరుగు-చున్న అవకతవకలను సరిదిద్దక పోవడం, బోర్డు మీటింగులకు హాజరు కాకపోవడం జరుగుచున్నది. మిల్లు విషయం చూస్తే, మొత్తం ఉభయ గోదావరి జిల్లాలలో వున్న ఫారెస్టు ప్రొడ్యూస్‌ని వారికే ఇస్తున్నారు. నీటిని, విద్యుచ్ఛక్తిని సబ్సిడీ రేటుపైన ఇస్తున్నాను. ప్రభుత్వానికి లాభం ఎలావున్నా వారు చేసే పొల్యూషన్ వల్ల ఉభయ జిల్లాలు నష్టపోతున్నాయి. వారు గోదావరి లంకలోకి తీసుకొని—పోయి, నీటిని వదలుతున్నారు. ఈ కెమికల్ పొల్యూషన్ వాటర్ ఇంకిపోతుందని అంటున్నారు గాని, అది డైరెక్టుగా నది మధ్య భాగములో ఆ నీటిని వదలి, ప్రజలకు, అనేక బాధలు కలిగిస్తున్నారు. పొల్యూషన్ బోర్డు వాళ్ళువెళ్ళినపుడు అక్కడ అప్పటికప్పుడు గట్లు వేయడం, సక్రమంగా వుందని చెప్పడంవల్ల, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్ల వాళ్లకు గోల్డు మెడల్ కూడా ఇస్తున్నారు. ఇపుడు ఎవరయినా హెలికాప్టరుకో అక్కడకు వెళ్లి, ఆ ప్రాంతాన్ని చూస్తే, గోదావరి నదిలోకి మధ్యలో ఆనీరు పోతున్నది తెలుస్తుంది. దీనిని ఘనంగా పొల్యూషన్ బోర్డు వాళ్ళకు లంచాలు యిచ్చి, బోర్డు నుండి సర్టిఫికెట్ తీసుకొని రావడం జరుగుచున్నది. ఉద్యోగుల నియామకంలో పర్చేజ్ కమిటి, సేల్స్ కమిటీలను ఏర్పాటు చేయాలి. మేనేజింగ్ డైరెక్టరును ఫుల్ టైం ఆఫీసరుగా ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. 1978లోనే భగవాన్‌దాసుగారు ప్రభుత్వము నుండి వ్రాయడం జరిగింది ఈ విషయంలో. అప్పుడు తాత్కాలికంగా ఏర్పాటుచేసి, తిరిగి పూర్తిగా తొలగించడం జరిగింది. ప్రభుత్వానికి ఎక్కువ షేర్స్ ఉన్నాయి. ప్రజా ధనం కూడా వుంది. వాళ్ళు కూడా షేర్స్ తీసుకొని వున్నారు. వాళ్ళకు లాభాలు చూపే పరిస్థితిలో లేరు. పేపరు అమ్మే విధానమంతా వారి గుప్పెట్లోనే పెట్టుకొని వ్యవహారమంతా వారే నడుపుతున్నారు. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఉత్పత్తిని తయారుచేసి, అమ్మే విషయంలో మాత్రం ఎవరికి సంబంధము లేకుండా ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్నారు. ఇక్కడ అనేక చిన్న చిన్న పరిశ్రమలున్నాయి. హైదరాబాదులో, ఉభయ గోదావరి జిల్లాలలో కర్నూలులో అనేక పరిశ్రమలున్నాయి.

కాస్టిక్ సోడాగాని, క్లోరిన్‌గాని, సల్ఫ్యూరిక్ ఆసిడ్‌గాని, ఇంకా వగయిరా వాటిని ఇక్కడ కొనడం మానివేసి, అక్కడ మద్రాసులో జె. సి. కెమికల్స్ వద్దనో, సర్వారెక్ కెమికల్స్ వద్దనో లేక మరొకచోట నుండిగాని, వారు కొనుగోలు చేస్తున్నారు. కారణం ఏమిటంటే, ఇక్కడ ఫ్యాక్టరీలు ఎవరయినా కొటేషన్ ఇస్తే ఈ వివరాలు వాళ్ళకుచెప్పడం పావులానో, అర్ధరూపాయినో తక్కువకు కొటేషన్ చేసి, అక్కడ నుండి కొనడం జరుగుచున్నది. కొన్ని సందర్భాలలో ఎక్కువ ధరలకు కూడా తీసుకొని వారి నుండి కమిషన్ కూడా తీసుకొన్న విషయాన్ని మీద్వారా ప్రభుత్వ దృష్టికితెస్తున్నాను. లాభాలు పంచడంలో వారు ఏ మాత్రం శ్రద్ధ చూపడంలేదు. అక్కడ పర్సనల్ మేనేజరు వున్నారు. వారు ఈ రాష్ట్రానికి సంబంధించిన వారు కాదు. వారుతెలుగు వారుగా వుంటే కార్మికుల సమస్యలను చెప్పుకోడానికి. పరిష్కరించుకోడానికి అవకాశం ఉండేది. అటువంటి అవకాశం అక్కడలేదు. మేనేజరు రాజస్థాన్‌కు సంబంధించిన వారు. అక్కడ కార్మికులపై పక్షపాతం చూపుతున్నారు. కీలకమైన పోస్టులలో వారికి అనుకూలమైన వారిని నియమించి అవకతవకలన్నిటిని, సరిదిద్దుకొని, కోట్లు లాభాలు వచ్చేది చూప కుండా, ప్రభుత్వానికి దాదాపుగా ఏడుకోట్లు రూపాయలు ఒక్క పెదురుమీద రావలసి వుండగా దాన్ని రాకుండా ఎగకొట్టారు. ఈ మధ్యన కమర్షియల్ టాక్స్ వాళ్ళు టాక్స్ బుక్కులను సీజ్ చేశారు. ఈ విషయం వెలుగులోకి రావలసి వుంది. ఇతర రాష్ట్రాలలో పేపరును అమ్మడంవల్ల ఇక్కడ టాక్స్ కట్టడం మానివేస్తున్నారు. ఎక్సైజ్‌డ్యూటీ కోటి రూపాయలు ప్రభుత్వానికి రావలసింది పోతున్నది. దీనిమీద సమగ్రమైన విచారణ చేయాలి. దీని బోర్డులో ప్రభుత్వముచే నామినేట్ చేయబడిన వారు సరిగ్గా వారి బాధ్యతలను నిర్వహించడం లేదు. కార్మికుల కనీస సౌకర్యాలు కల్పించమంటే అది చేయటంలేదు. వెల్‌ఫేర్ ఫండు వసూలు చేస్తున్నారు. వారి స్వంత ఖర్చులు సన్నిటిని వాటిలో ఖర్చు చూపుతున్నారు. మెడికల్ ఖర్చులు అనవసరమైనవి అందులో చూపుచున్నారు. దీనిపై కార్మికులను విచారించి, తక్షణమే చర్య లుగైకొనవలెనని కోరుతున్నాను. పర్సనల్ మానేజరును ఇక్కడి వాడిని నియమించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కాకుండా ఇందులో రాష్ట్ర ప్రభుత్వము వాటా రు.1.50 కోట్లు మాత్రమే వుంది. అంటే 26.68 శాతం మాత్రమే. ఇది అసిస్టెండ్ యూనిట్. ఎక్కువషేర్స్‌కలిగిన యాజమాన్యానికే మేనేజిమెంటుపైన సరాధికారాలుండడం అనేది కంపెనీ యాక్ట్ ప్రకారం సహజంగా జరుగుచున్న విషయమే. ప్రభుత్వము తరపున వున్న ముగ్గురు డైరెక్టర్లు, ఎప్పటికప్పుడు మీటింగులు జరుగుచుననప్పుడు ఎకౌంట్సు గురించిగాని, లేబరుకు జరుగుచున్న అన్యాయాలను గురించి దాని, చర్చించడానికి, వాటిని నివారించడానికిగాని, అనేక రాష్ట్రాల కార్యక్రమ లను రూపొందించడానికిగాని అవకాశాలు కలిగివున్నారు. వెదురుకు

తక్కువ ధర ఇస్తున్నారని చెప్పారు. పేపరుమిల్స్‌కు వెదురును సప్లయి చేసే విషయంపై ఈ మధ్య ప్రస్తుతం తీవ్రంగా ధరలు పెంచడం జరుగుచున్నది. సహజంగా ఇటువంటి ప్రయివేటు ఫ్యాక్టరీలో ప్రేక్ సిక్రెసీ టెక్నాలజీకి సంబంధించి దానిలో కొన్ని కీలక స్థానాలలో వాళ్ళకు నమ్మకం వున్న వ్యక్తులను ఎపాయింట్ చేయడం వాస్తవం ఈ విషయంపైన సమగ్రమైన రిపోర్టును చూచి, కార్మికులకు జరిగిన అన్యాయాన్ని నివారించడానికి జిల్లా ఉపాధి కేంద్రానికి సంబంధించిన అధికారిని ఆదేశించడం గతము లోనే జరిగింది.

ఈ ఫ్యాక్టరీలో మనము పెట్టిన పెట్టుబడి విషయంలో బుచ్చయ్యగారు చెప్పి నట్లుగా, నష్టాలు ఏమీ వ్యక్తం కాలేదు. 1985-86లో డివిడెండ్ క్రింద రు. 35 లక్షల ఆదాయాన్ని ప్రభుత్వానికి ఈ సంస్థ చెల్లించింది. 1984-85లో రు. 18,00 400, 1983-84లో 14 లక్షల 495 వేల రూపాయలు, 1982-83లో 21 లక్షలు, 81-82లో 27 లక్షలు రూపాయలు వుంటే, క్రమ క్రమంగా అంచెలంచలుగా దీని ఆర్థిక పరిస్థితి పరిష్కారంగా తయారవుతున్నది. దీన్ని బట్టి ప్రభుత్వ ధనానికి నష్టము వాటిల్లే ఆస్కారం లేదు. కార్మికుల తీర్మానం పట్ల కూడా, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌కు మాత్రమే కేవలం మన ఇండస్ట్రీస్‌లో తయారయ్యే ఉత్పత్తిని గురించి ప్రభుత్వ అను బంధ సంస్థలకు తప్పనిసరిగా కొనుగోలు చేయాలనే యాక్టివిటీని 1/4వ వంతు చేయ డానికి వీలుంది. కాని ప్రయివేటు పంక్రమలలో తయారయ్యే వస్తువులపైన గానీ, ప్రయివేటు పరిశ్రమలలో వారు అవసరమైన రా మెటీరియల్ కొనుగోలు చేసే సంద ర్భంలో ప్రధానవ్యక్తి వద్దనే కొనుగోలు చేయాలని నిర్దేశించడానికి అధికారాలు లేవు. వారు వాటాల రీత్యా పొరుగు రాష్ట్రంలో గాని, ఈ రాష్ట్రములో గాని ఎక్కడయితే రా మెటీరియల్ చీప్‌గా అవెలబుల్‌గా వుంటుందో, అది పరస్పరంగా ఆదాయాలను సంపాదించు కోవడానికి కావలసిన కార్యక్రమాలను తనకు తానుగా నిర్ణయించుకొనే అధికారాలు వారికున్నాయి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీకి సంబంధించి, పబ్లిక్ అండర్‌టేకింగ్‌కు సంబంధించి ఏదయినా 10 శాతం ఎక్సెస్ రేటు వున్నాకూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నాం దానికి చీఫ్ సెక్రటరీ అధ్వర్యంలో స్టేట్‌లెవెల్‌లో ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేశాము. అది జరుగుచున్నది. ఈ సంస్థకు సంబంధించి తప్పనిసరిగా చట్టరీత్యా ఏ రకంగా విచారిస్తే, అవకతవకలను నివారించడానికి వీలుదో ఆవిధంగా చేయడానికి ఒక ఎంక్వయిరి కమిటిగా వేసి ఈ పొరపాట్లను సవరించడానికి ప్రభుత్వము కృతనిశ్చయంతో కృషి చేస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— చెప్పడానికి మనకు హక్కులేదని అంటున్నారు. అక్కడ భాగస్వామియైన ఎస్.కె. సోమాని గారు. అక్కడ జరిగే అవకతవకలు చాలా తీవ్రంగా వున్నాయి, షేర్ హోల్డర్సుకు తీవ్రమైన నష్టము జరుగుచున్నది.

దీనిపైన విచారణ అత్యవసరం. 1981లోనే సి.ఎం. గారికి పిటిషన్ పెట్టారు. బెంగాల్ నుండి బాయిలర్స్ కొన్నిటిని సెకండ్‌హాండ్‌వి కొన్నారు. దానివల్లనే కోటి రూపాయలు మానేజిమెంటు కొట్టేశారు. అదే విధంగా సేర్స్, పర్చేజెస్ విషయంలో లోపాలు జరుగుచున్నాయి బోనస్ కూడా రావడం లేదు దానిమీద ఏమి చర్యతీసుకొంటారు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ప్రభుత్వానికి ఇంతవరకు వచ్చిన డివిడెండ్, లాభాలు పగయిరాలపట్ల నేను సంతృప్తినివ్యక్తం చేస్తున్నాను ఈ విషయాన్ని నేను ఇదివరకే చెప్పాను. షేర్స్‌కు సంబంధించి, ప్రయివేటు వాళ్ళు షేర్స్ వసూలు చేసే సందర్భములో గాని, మెషిన్స్ కొనుగోలు చేసే విషయంలో గాని, రా మెటీరియల్ కొనడంలో గాని, ప్రొడక్షన్ డిస్‌పోజ్ చేసే సందర్భంలో గాని, లాస్ జరిగినట్లుగా షేర్‌హోల్డర్సుకు నష్టాలున్నట్లుగా ఏవిధమైన కంప్లయింట్ రాలేదు, ఏది ఏమైనా సభ్యుల ఆందోళనను అర్థము చేసుకొన్నాను. ఎంక్వయిరిని కండక్టు చేసే విషయంలో, ప్రత్యేకంగా, సమగ్రంగా ఎంక్వయిరీ జరపడానికి ప్రయత్నం చేస్తాను.

(శ్రీ సిహెచ్. నర్సిగౌడ్‌గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

1.00 p.m. శ్రీ ఎం. వి. కృష్ణారావు (ఇచ్ఛాపురం) :— ఇంతకు ముందు ఈ పేపర్ మిల్ ప్రభుత్వ ఆధీనంలో వుండే తరువాత సోమానీగారికి హేండోవర్ చేశారు. హేండోవర్ చేసేటప్పుడు ఎగ్రిమెంట్‌లోకి కూడా ఎంటర్ అయ్యారు ఆ ఎగ్రిమెంట్ కాపీని టేబుల్‌మీద పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఇక ప్రభుత్వం తరపునుంచి డైరెక్టర్లను నియమిస్తున్నాము వారు ఎకౌంట్స్ మొదలైనవి చూస్తున్నారని మంత్రిగారు అన్నారు. అది తప్పు ఆ డైరెక్టర్ల పేర్లు ఏమిటి, వారు ఎన్నిసార్లు సమావేశాలకు హాజరయ్యారు మొదలైన విషయాలు కూడా చెప్పాలి. అంతేకాకుండా సోమానీగారు ముఖ్యమంత్రిగారికి ఉత్తరం వ్రాయడం వాస్తవేనా? అది కూడా సభకు తెలియజేయాలి కోట్లాది రూపాయల సంబంధించి ఇర్రెగ్యులారిటీస్ వున్నాయి. ఎందుకంటే అక్కడ మేనేజింగ్ డైరెక్టర్ లేరు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లేరు, మొత్తం కంపెనీ వ్యవహారాలు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌చే నిర్వహింపబడుతున్నాయి. అక్కడ చాలా అవకతవకలు జరిగాయి, ఇది చాలా సీరియస్ ఇష్యూ కాబట్టి హవుజ్ కమిటీని ఏర్పాటుచేసి విచారణ జరిపించి అవకతవకల గురించి సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— దీనిని నిర్వహిస్తున్నవారు ఆంధ్ర రాష్ట్రంలో అరుదైనా పారిశ్రామికవేత్తలలో ఒకరు. దీనిని సాధ్యమైనంతవరకు ప్రభుత్వ యాజమాన్యంనుంచి తప్పించి స్వతంత్రంగా సర్వ వ్యవహారాలు నిర్వహించేట్టు చూడడానికి కృషి చేస్తున్న విషయం వారికే తెలుసు, అక్కడ పొరపాట్లు జరిగితే వాటిని సవరించడానికి ప్రభుత్వం తరపున వున్న డైరెక్టర్లకు సర్వాధికారాలు ఉన్నాయి. ఎన్నిసార్లు

మీటింగ్స్ అయ్యాయి, వారు ఎన్నిసార్లు హాజరయ్యారు అనే విషయంలో రిపోర్టు తెప్పించి సభముందు ఉంచడానికి ఆక్షేపణ లేదు. భవిష్యత్తులో డైరెక్టర్లను మార్పుచేసి మరింత శ్రద్ధాభక్తులతో కంపెనీ వ్యవహారాలను నడిపించే సమర్థులను ఎంపికచేసి తప్పకుండావారు మీటింగ్స్ హాజరు కావాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుంది. డైరెక్టర్ల పేర్లు, వారు ఎన్నిసార్లు మీటింగ్స్‌కు హాజరయ్యారు మొదలైన వివరాలు తమ సమక్షంలో ఉంపడం జరుగుతోంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— డైరెక్టర్ల బోర్డు చేసిన నిర్ణయానుసారమే సామానీ గారు వస్తువులను కొనుగోలు చేశారా ? వారు డైరెక్టర్ల బోర్డు చేసిన నిర్ణయానికి భిన్నంగా కొన్ని కొనుగోళ్ళు చేసినట్లుంది. అసలు మీరు సబ్సిడీ రేటు మీద ఇచ్చిన వెదురు ఎంత ? వారు ప్రభుత్వానికి సరఫరా చేసిన కాగితం ఎంత ? నిర్ణయాను సారంగా కాగితం ఇస్తున్నారా లేక అంతకంటే తక్కువ ఇస్తున్నారా ? అట్లాగే వారు కొనుగోలు చేసిన మిషనరీ కొత్తదా పాతదా మొదలైన అన్ని విషయాలగురించి సమగ్రంగా విచారణ జరిపి మొత్తం రిపోర్టును సభముందు పెడితే బాగుంటుంది. ఈ సెషనలో ఎట్లాగూ పెట్టలేరు కాబట్టి వచ్చే సెషన్‌లోనైనా పెట్టండి. గౌరవ సభ్యులు అడిగినట్లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పేర్లుకూడా చెప్పండి.

శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి :— బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సు శ్రీ కోసల్‌రాం, ఫైనాన్స్ సెక్రటరి, శ్రీ ఆదెం, కమిషనర్ ఫర్ ఇండస్ట్రీస్, ఆయన ఇప్పుడు బదిలీ అయ్యారు. ఇప్పుడు లేరు. శ్రీ వెంకటస్వామి. కంపెనీ ఏదైనా నిర్ణయం తీసుకొనేటప్పుడు మెజారిటీ డైరెక్టర్ల అభిప్రాయం ప్రకారం చేయడం జరుగుతుంది. అయినా రాఘవరెడ్డిగారి సలహా ప్రకారం వివరాలు సభకు సమర్పిస్తాను.

శ్రీ యం. బాగారెడ్డి :— మన రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయంటే మనం ఆశించేది మన రాష్ట్రంలోనివారికి ఉద్యోగాలు రావాలనీ, ప్రభుత్వానికి ఆదాయం రావాలనీ ఆశిస్తాము. కాని మన రాష్ట్రంలో నెలకొల్పబడే ప్రైవేటు సెక్టారులోని పరిశ్రమల హెడ్ ఆఫీసరుగా ఏ బొంబాయిలోనో,జయపూర్‌లోనో పెట్టినందువల్ల మనకు రావలసిన ఆదాయం రాకుండాపోతుంది. ఇక రెండవది, పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పుడు వాటిలో పర్సనల్ ఆఫీసర్స్‌గా బయట రాష్ట్రాలవారు ఉంటున్నందువల్ల ఏ రాష్ట్రానికి చెందినవారు పర్సనల్ ఆఫీసరుగా వుంటే ఆ రాష్ట్రానికి చెందినవారినే వివిధ ఉద్యోగాలలో నియమించుకోవడం జరుగుతోంది. బయట రాష్ట్రాలవారు స్థానికులమని మండలాధికారులవద్ద ఏదోరకంగా సర్టిఫికేట్లు తెచ్చుకొంటున్నారు. అందువల్ల ప్రైవేటు సెక్టారు, పబ్లిక్ సెక్టారుతోని పరిశ్రమలలో మన రాష్ట్రానికి చెందినవారినే నియమించే ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ఎంప్లాయీస్ రిక్రూట్‌మెంట్ అనేది పర్సనల్ ఆఫీసర్స్‌పైనే ఆధారపడివుంటుంది. మన రాష్ట్రానికి సంబంధించిన వారిని పరిశ్రమ

లలో నియమించడానికి ఇదివరకు ఎక్కువ శ్రద్ధ తీసుకొన్నట్లులేదు. ఇటీవర ప్రారంభించే పరిశ్రమలలో మన రాష్ట్రానికి చెందిన ఆఫీసర్లనే రిక్రూట్ చేసుకొనడానికి అన్ని అవకాశాలను వినియోగించుకోవడం జరుగుతుంది.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Chairman :— All the Papers are deemed to have been Placed on the Table of the House :

They are :

1. Andhra Pradesh Administrative Tribunal :

Copy of the order issued in G.o.Ms.No.461, I&C (HL) Department, dated 16—10—1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of article 371—D of the Constitution of India.

2. Andhra Pradesh Administrative Trilbunal :

Copy of order issued in G.O.Ms. No. 490, Edn., (Ser. I) Department, dated 22-11-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as requird under clause (6) of article 317-D of the Constitution of India.

3. Andhra Pradesh Administrative Tribunal

Copy of order issued in G.O.Ms.No.141, M.A., Dated 14—3—1986 and G.O.Ms.No.177, M A., Dated 25—3—1986 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of arficle 371—D of the Constitution of India.

## PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

1. Additional Information In Laq No.3612.

A copy containing additional information regarding certain V.I Ps. Who cleared the outstanding arrears due to the Andhra Pradesh Guest House, New Delhi, about which Particulars were furnished while answering Laq No.3612.

Public Accounts Committes

2. Estimated Value of Crop Losses In Districts.

Copies of statement showing the estimated Value of crop losses in the districts affected by brought, G.O.Ms.No.716, Rev., D/27—6—1985 and G.O.Ms No. 1348,Rev., 11—12—1985, in pursuance of an Assurance given while answering LAQ NO.2185 (Starred) on 15—3—1986.

PRESENTATION OF THE REPORTS OF THE COMMITTEE:

1. Presentation of the Reports of the Committee on Public Accounts:

Sri Kudupudi Prabakara Rao, Chairman, Committee on Public Accounts :— Sir, I move :

"I beg to present the following Reports of the Committee on Public Accounts (1985–86).

1. First Report (part-I) of Eight Legislative Assembly on Finance Accounts, Appropriation Accounts and Reports of the Comptroller and Auditor-General of India (Civil & Revenue Receipts) for the Year 1979-80;

2. Second Report (Part-I) of Eight Legislative Assembly on Finance Accounts, Appropriation Accounts and Reports of the Comptroller and Auditor-Ganeral of India (Civil&Revenue Receipts for the Year 1980—81"

Report of Committee on Welfare of Scheduled Tribes.

శ్రీ ఎల్. బి. దుక్కు (అధ్యక్షుడు, అనుసూచిత జాతుల సంక్షేమ సమితి) :— అనుసూచిత జాతుల సంక్షేమ సమిత (1985-86) యొక్క మొదటి నివేదికను సభకు సమర్పిస్తున్నాను. మొట్ట మొదటిసారిగా తెలుగులో నివేదికను సమర్పిస్తున్నానని మనవి చేస్తున్నాను.

Chairman :— Presented

## GOVERNMENT BILLS

The University of Health Science Bill, 1986 (L.A. Bill No. 13 of 1986).

Dr. S. S Koteshwara Rao:— Sir, I move :

That the University of Health Sciences Bill, 1986, be taken into consideration.

Mr. Chairman :— Motion moved:

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):— అధ్యక్షా, ప్రప్రథమంగా మెడికల్ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టినందుకు ఆరోగ్యశాఖా మంత్రిగారిని అభినందిస్తున్నాను. దానికి నేను స్వాగతం కూడా పలుకుతున్నాను. గత 10, 15 సంవత్సరాలుగా రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీల క్రింద అనేక మెడికల్ కాలేజీలు పనిచేస్తున్నాయి. వీటిని కూడా సమన్వయం చేస్తూ ఒక యూనివర్సిటీని ఏర్పాటుచేస్తే మెడికల్ ఎడ్యుకేషన్‌లో స్టాండర్డ్స్ పెంచడానికి అవకాశం వుంటుంది. యూనిఫాం ఎడ్యుకేషన్ వుండాలని గత 10, 15 సంవత్సరాలుగా మనమంతా కోరుకొంటున్నాం కాబట్టి ఈ మెడికల్ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టడం ముదావహమైన విషయంగా భావిస్తున్నాను. మెడికల్ యూనివర్సిటీ ప్రతిపాదన అనేది మన రాష్ట్రంలో ప్రప్రథమంగా వచ్చింది కాదు. కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీలో కూడా ఒక మెడికల్ యూనివర్సిటీ బిల్లును ఆమోదించి కౌన్సిల్‌కు పంపించడం కూడా జరిగింది. అయితే కేంద్ర ప్రభుత్వమూ, ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌వారూ కొన్ని అడ్డంకులు పెట్టినందువల్ల దానిని నిలిపివేయడం జరిగింది. ఆ తరువాత కొంత కాలానికి తమిళనాడు రాష్ట్రంలో కూడా మెడికల్ యూనివర్సిటీని ఏర్పాటుచేయాలనే ఉద్దేశంతో దానిని గురించి చర్చించడం జరిగింది కాని చివరకు నిలిపివేయడం జరిగింది. భారతదేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడ కూడా మెడికల్ యూనివర్సిటీ లేదు. ఇలాంటి యూనివర్సిటీని ప్రప్రథమంగా ఏర్పాటు చేసిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను ఇందులో మనం గమనించవలసిన విషయం ఒకటి ఉంది. అదేమిటంటే భారతదేశంలో మెడికల్ ఎడ్యుకేషన్‌ను అంతా రెగ్యులేట్ చేసేది మెడికల్ కౌన్సిల్. మెడికల్ కాలేజీలలో ఏ విధమైన సిలబస్ వుండాలి. ఏ విధమైన కరిక్యులమ్ వుండాలి. ఈ కోర్సు ఎన్ని సంవత్సరాలు వుండాలి అనేది మెడికల్ కౌన్సిలే నిర్ణయించి దేశ వ్యాపితంగా అన్ని మెడికల్ కాలేజిలలోనూ ఒకే విధంగా

University of Health Sciences Bill, 1986
(passed)

అమలు జరుపుతున్నారు. రాష్ట్రంలో మెడికల్ యూనివర్సిటీని ఏర్పాటుచేయడం మనందరికీ సంతోషదాయకమైనప్పటికి మెడికల్ యూనివర్సిటీని పెట్టడానికి మెడికల్ కౌన్సిల్ అభిప్రాయాన్నికూడా తీసుకొన్నారా అని అడుగుతున్నాను. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రికగ్నైజ్ చేస్తేనేగాని మనం ఇచ్చే డిగ్రీలకు విలువ ఉండదు. ఎందుకంటే— It is confined not only to our State, but to other States and even foreign countries మన కోర్సులు రికగ్నైజ్ అయినప్పుడే ఇక్కడ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్ళి ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశంవుంటుంది కాబట్టి మెడికల్ కౌన్సిల్‌ద్వారా యూనివర్సిటీకి రికగ్నిషన్ రావడానికి ప్రయత్నం చేసారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. అంతేకాదు, మెడికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడమంటే డబ్బుతో కూడిన పని. 180 లక్షల రూపాయల నాన్‌రికరింగ్ ఎక్స్‌పెండిచర్ వుంటుంది. మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రు. 125 లక్షలు, దానితోపాటు 400 పడకలు గల కేన్సర్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయడానికి 750 లక్షల రూపాయలు, మిగతా ఖర్చులు కలుపుకొంటె మెడికల్ యూనివర్సిటి ఏర్పాటు చేయడానికి దాదాపు 15 కోట్ల రూపాయల పైచిలుకు ఖర్చు అవుతుంది. కనీసం 20 కోట్ల రూపాయలు వుంటే తప్ప మెడికల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి అవకాశంలేదు. ఈనాడు మెడికల్ బడ్జెట్ రు. 2 కోట్లు మాత్రమే కేటాయించారు. అలాంటప్పుడు మెడికల్ యూనివర్సిటి స్థాపనకు అవసరమయ్యే 20 కోట్ల రూపాయలను ఏ విధంగా సమకూరుస్తారో మంత్రిగారు తెలియజేయలేదు. యూనివర్సిటీని స్థాపించడానికి యు.జి.సి. అనుమతి తీసుకొన్నారా? యు.జి.సి. వారు గుర్తించేనట్లయితే అక్కడినుంచి నిధులుపొందే అవకాశంవుంటుంది కాబట్టి ఆ విషయం గురించి కూడా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. దీనిలో కొన్ని మార్పులు చేయాలని కూడా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

This Act may be called the 'University of Health Science, 1986' అని ఉన్నారు కేవలం హెల్త్ సైన్సెసేకాదు.

This University has to deal with Medical Sciences also. Therefore it may be called Madical & Health Sciences Unviersity Health is different from medical, so medical attention deals with medical sciences also. అందువల్ల దీనికి మెడికల్ అని చేరిస్తే బాగుంటుంది. దీనిలో యూనివర్సిటీని ఎక్కడ స్థాపించాలనేది చెప్పకుండా— It is said that Headquarters of University will be at Such places as may be

notified by the Government and it may establish campuses within the State, as it may deem fit అని అన్నారు. ఈ యూనివర్సిటిని విజయవాడలో స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందనే వార్త 10, 15 రోజుల క్రితం పేపర్లలో వచ్చింది. బహుశః అది మంత్రిగారు ఇచ్చిన ప్రకటనే అనుకొంటాను. యూనివర్సిటీ హెడ్ క్వార్టర్స్ ఎక్కడ పెడతారో చెప్పకుండా గవర్నమెంట్ నోటిఫై చేసిన చోట పెడతా మనడం సమంజసంగాలేదు. యూనివర్సిటీని ఎక్కడ స్థాపిస్తారన్న విషయం ఈ బిల్లులో ఖచ్చితంగా పేర్కొనాలని మనవిచేస్తున్నాను. యూనివర్సిటీని ఏర్పాటుచేయడానికి అనేక విషయాలు పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. మన రాజధాని నగరమైన హైదరాబాదులో రెండు మెడికల్ కాలేజీలు ఉన్నాయి. సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్స్ ఉన్నాయి. తిరుపతిలో మెడికల్ కాలేజి వుండి, సూపర్ స్పెషాలిటీస్ హాస్పిటల్‌ను నిర్మించడానికి టి.టి.డి. వారు నిధులు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. అలాంటప్పుడు ఆ పవిత్ర స్థలంలో మెడికల్ యూనివర్సిటీ హెడ్‌క్వార్టర్స్‌ను ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. దానికి కావలసిన నిధులను ప్రభుత్వం సమకూర్చలేని పరిస్థితులలో టి. ఎ. డి. వారు 20, 30 కోట్ల రూపాయలదాకా ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. కాబట్టి అక్కడ ఏర్పాటుచేస్తే బాగుంటుంది, రాయలసీమకు కూడా న్యాయం చేయడానికి అవకాశం వుంటుంది. అందువల్ల అక్కడ యూనివర్సిటీని ఏర్పాటుచేయడం సమంజసంగా వుంటుంది. ఇకపోతే యూనివర్సిటీ ఛాన్సలర్‌గా ఎవరు వుండాలనే విషయానికి వస్తే Chief Minister of Andhra Pradesh shall be the Chancellor this University. అని అన్నారు. విశ్వవిద్యాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి వుండాలనీ, అవి రాజకీయాలకు అతీతంగా వుండాలని మనం కోరుకొంటున్న తరుణంలో ఒక రాజకీయపార్టీకి చెందిన వ్యక్తి అయిన ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా పెట్టడం సమంజసంగా లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థతో ఈనాడు తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రిగా వుండవచ్చు, రేపు ఇంకొక పార్టీకి చెందినవారు ముఖ్యమంత్రి కావచ్చు. అందువల్ల ఇది సమంజసంగాలేదు. రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిని ఛాన్సలర్‌గా పెడితే విశ్వవిద్యాయంలో రాజకీయాలు లేకుండా ఎలా నడుపగలుగుతారని అడుగుతున్నాను. కొన్ని రాష్ట్రాలలో కొన్ని యూనివర్సిటీలకు ముఖ్యమంత్రులే ఛాన్సలర్స్‌గా వున్న విషయం వాస్తవమే అయినా ఇది సాధారణమైన యూనివర్సిటీ కాదు. మెడికల్ సైన్సెస్‌కు సంబంధించిన యూనివర్సిటి కాబట్టి రాజకీయాలకు అతీతంగా వుండడానికి ఎకాడమిషియన్‌ను ఛాన్సలర్‌గా నియమించడమో, లేదా ప్రస్తుతం వున్న సంప్రదాయం ప్రకారం గవర్నరుగారిని ఛాన్సలర్‌గా చేయాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే వైస్-ఛాన్సలర్‌ను నామినేట్ చేస్తామన్నారు. ఎవరు నామినేట్ చేయాలి ? ఆ పేనల్‌ను ఎవరు తయారు చేయాలి ?

ఛాన్సలర్, గవర్నమెంట్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నామినేట్ చేసిన వ్యక్తులతో ఒకరిని వైస్ ఛాన్సలర్‌గా నియమిస్తామన్నారు. నామినీస్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అన్నా, నామినీ ఆఫ్ గవర్నమెంట్ అన్నా ముఖ్యమంత్రి నామినేట్ చేసినవారే కాదా? ఇలా ఒకే వ్యక్తికి అధికారాలు కేంద్రీకృతంచేసే పద్ధతి మంచిది కాదని అభిప్రాయపడుతున్నాను. ఇక్కడ ఇంకొక విషయం గమనించాలి. ఈనాడు రాష్ట్రంలో రూమర్స్ ఉన్నాయి. ఒకవ్యక్తిని నియమించచాలని ఇదివరకే నిర్ణయం తీసుకొన్నట్టు ఏ డాక్టరు దగ్గరకు వెళ్ళినా ఒక చర్చనీయాంశంగా తయారైంది. ఎందుకంటే విజయవాడలో హెడ్‌క్వార్టర్స్ పెడుతున్నారనీ, ఒకవ్యక్తిని నామినేట్ చేయడానికి నిర్ణయించుకొన్నారనీ ప్రస్తావన రావడం మంచిదికాదు. నిష్పాక్షికమైన పద్ధతికి అనుగుణంగా లేదని విషయం కూడా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వైస్ ఛాన్సలర్‌ను నిర్ణయించేటప్పుడు ఆలోపతికి సంబంధించి ఎక్స్‌పర్ట్సు మన రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారు. అటువంటివారిలో ఎవరినైనా సీనియర్ ప్రొఫెసర్‌ను ఎన్నుకొని వారిని నామినేట్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇంకా కొన్ని ముఖ్యమైన విషయాలున్నాయి. ఈనాడు మామూలుగా యూనివర్సిటీలో ఉన్న సెనేట్, సిండికేట్‌కు బదులుగా ఈ యూనివర్సిటీలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అని ఎకాడమిక్ కౌన్సిల్ అని రెండు అథారిటీలు ముఖ్యమైనవి. ఈ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో వైస్ ఛాన్సలర్ చైర్‌మెన్‌గా ఉంటారు. సెక్రటరీ ఉంటారు. డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఉంటారు. డైరెక్టరు ఆఫ్ ఫ్యామిలి వెల్‌ఫేర్ ఒకరు ఉంటారు. ఇంకాకొంత మంది నామినీస్ ఉంటారు. భారతదేశానికి సంబంధించిన మెడికల్ ప్రొఫెసర్స్ అంతా రిప్రజెంట్ చేసేటటువంటి ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ ఉంది. **This University will be known throughout the world. So, I request the Minister that atleast two nominees of Indian Medical Association should be taken on the Executive Council as well as the Academic Council.** దాని వల్ల మెడికల్ ప్రొఫెషన్‌కు న్యాయం చేకూర్చినవారమవుతాము. ఆ విషయం ఈబిల్లులో ఎక్కడాలేదు. దానికి సంబంధించి ఇందులోఒక క్లాజుపొందుపరిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఎందుకంటే, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అనేది గత 100 సంవత్సరాల చరిత్ర కలిగిఉంది. ఈ సంస్థ మొత్తం భారతదేశంలో ఉన్నటువంటి అన్ని వ్యవస్థలను రిప్రజెంట్ చేసే అనేక ఇంటర్‌నేషనల్ ఆర్గనైజేషన్స్ కూడా ఇందులో భాగస్వాములుగా ఉన్నారు. అటువంటి గుర్తింపు కలిగిన సంస్థగా మెడికల్ ఎడ్యుకేషన్‌కు ప్రాపర్‌గా గైడ్ చేయడానికి యూనివర్సిటీలో నామినీస్ ఉంటే ఎంతో సముచితంగా ఉంటుంది. మెడికల్ యూనివర్సిటీని స్థాపిస్తున్నారు. చాలా సంతోషం.

గర్వించదగిన విషయం. దీనికి కావలసిన మెడికల్ కాలేజీలున్నాయి కాలేజీలకు సంబంధించిన టీచింగ్ హాస్పటల్ ఉన్నాయి. దానికి కావలసిన స్టాఫ్‌ను ఏవిధంగా రిక్రూట్ చేయదలచుకున్నారు?

There is a Selection Committee mentioned in the Bill. Are we going to take from teaching hospitals ? There are Doctors and Professors working in these Colleges since long Are you going to take them in the University or not ? Then who will pay their salaries ? ప్రతి మెడికల్ కాలేజీలకు కూడా టీచింగ్ హాస్టల్స్ ఉంటే గాని బోధనా పద్ధతి ముఖ్యంగా మెడికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి సరిగా ఉండదు. ఇప్పటివరకూ ఈ టీచింగ్ సైడ్ సెపరేట్ కేడర్ మన రాష్ట్రంలోలేదు. కొంత కాలం టీచింగ్ సైడ్ హాస్పిటల్స్‌లో పని చేస్తారు. మూడు సంవత్సరాలు ఉంటారు. తరువాత హెడ్ క్వార్టర్స్‌లో పని చేస్తారు. తరువాత వివిధ సంస్థలలో పనిచేస్తారు. ఈ టీచింగ్ కేడర్‌ను కూడా తిరిగి రిక్రూట్ చేయడానికి యూనివర్సిటీకి అధికారం ఇస్తే మెడికల్ ఎడ్యుకేషన్ స్టాండర్డ్సు పెరగడానికి దోహదం చేస్తుంది. దాని వల్ల మెడికల్ ఎడ్యుకేషన్ అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. యూనివర్సిటీ కావాలనే వారిలో మేము కూడా ఉన్నాము. కొన్ని మార్పులతో ఈ యూనివర్సిటీ బిల్లు తెస్తే ఇంకా ఎక్కువగా సంతోషించేవారము. అందులో రిక్రూట్‌మెంట్ ఆఫది స్టాఫ్ చాలా ముఖ్యమైన సమస్య. ఏ విధంగా రిక్రూట్ చేస్తారు? సెలెక్షన్ కమిటి విషయంలో ఒక విషయం చెప్పారు. ఎక్స్‌పర్ట్స్ సెలెక్షన్ కమిటిలో ఉన్నారు. ఎక్స్‌టర్నల్ ఎక్స్‌పర్ట్స్‌ను ఇతర రాష్ట్రాల నుంచి తెస్తున్నారా, లేక వితిన్‌ది స్టేట్ నుంచి తెస్తున్నారా అది తెలియడం లేదు. ఎక్స్‌టర్నల్ ఎక్స్‌పర్టు అంటే దాని అర్థం ఏమిటో మనకు తెలియడంలేదు. దాన్ని క్లారిఫై చేయవలసినే అవసరం ఉంది. ముఖ్యంగా, మన ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి, అనేక మంది మేధావులు మన దేశంలో వివిధ ప్రాంతాలలో మంచి పేరు ప్రఖ్యాతులతో పని చేస్తున్నారు. మన దేశంలో కాకుండా అనేక దేశాలలో కూడా ఎంతో అభివృద్ధి చెందినటువంటి అమెరికా' ఇంగ్లాండు వంటి దేశాలలో కూడా ఎంతో పేరుప్రఖ్యాతులలో అక్కడి పని చేస్తున్నారు. దీనికంతా కారణం ఏమిటంటే - మన రాష్ట్రంలో వారు పనిచేయడానికి కావలసిన పరిసరాలు, వారికి, కావలసిన వసతులులేని కారణంతో ఇతర దేశాలకు, రాష్ట్రాలకు తరలివెళ్ళి, అక్కడక్కడ సెటిల్ అయ్యే ప్రమాదం ఏర్పడింది. దీని వల్ల బ్రెయిన్ డ్రేన్ ఏర్పడింది. ఒక యూనివర్సిటిని స్థాపించి మెడికల్ స్టాండర్డ్సును పెంచి వారికి కావలసిన అవసరాలు, అవకాశలు అంతా మనం కలుగచేసి వారిని మన రాష్ట్రానికితిరిగి రావడానికి అవకాశం ఏర్పాటుచేయడానికి ఇది ఒక నాందీ ప్రస్తావన

కావాలని మీద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను. రిక్రూట్‌మెంటు ఆప్ ది స్టాప్, సెలెక్షన్ కమిటీ, హెడ్‌క్వార్టర్స్ మరియు ఛాన్సలర్ విషయాలకు సంబంధించి మార్పులు చేస్తే ఇంకా సమగ్రంగా ఉంటుందనే అభిప్రాయాన్ని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా. వైద్య, ఆరోగ్య శాస్త్రాన్ని, అన్ని రంగాలకు సంబంధించిన శాస్త్రాన్ని సమీకృతం చేస్తూ ఒక విశ్వవిద్యాలయాల పరిధిలోకి తేవాలని ఉద్దేశ్యం రాష్ట్రప్రభుత్వానికి కలిగి ఈ బిల్లును తెచ్చారు. ఇది నిజంగా ఎవరికి ఎలాంటి భేదాభిప్రాయాలు లేవు. అందరూ అంగీకరించడానికి అనుకూలమైన బిల్లు. కేవలం వైద్యం కాకుండా మెడికల్ విషయాలను కూడా పరిశీలనలో ఉంటాయి కాబట్టి ఆరోగ్య. వైద్యంశాస్త్రాలకు సంబంధించిన విశ్వవిద్యాలయంగా దాన్ని సవరిస్తే బాగుంటుంది. అదృష్టవశాత్తూ మంత్రిగారు కూడా ఒక డాక్టరే. వారికి నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇవాళ మనం భారతీయ వైద్యశాస్త్రాన్ని అలోపతి అని. అయుర్వేదం, హోమియోపతి, నేచరోపతి, యునానీ వీటన్నిటిని ఏకీకృతం చేయడానికి ఒకే క్షేత్రం క్రింద తేవడానికి ప్రయత్నం చేస్తున్నారా? కాని శాస్త్రీయంగా చూస్తే, నాకున్న అనుభవంలో డాక్టర్స్‌తో చేర్చిస్తే అసలు అలోపతి డాక్టర్లకు అయుర్వేదం, యునానిపైన, హోమియోపతిపైన విశ్వాసం చాలా మందికి విశ్వాసించేదు. సిద్ధాంత రీత్యా పరిశీలిస్తే ఇండియన్ కౌన్సిల్ ఆప్ మెడికల్ సైన్సెస్ వారికి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈ హోమియోపతి, యునాని వగైరా వాటిని దగ్గరకి రానియ్యరు. ఇది ఒక శాస్త్రమని, వీటిద్వారా ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని అందులో ప్రజారోగ్యాన్ని కాపాడడానికి చాలా చౌకగా దొరికి గ్రామీణ ప్రాంతాలలో కూడా ఉపయోగపడే వైద్యం అనే విషయాన్ని వారు అంగీకరించడానికి నిరాకరించారు. అనేక సందర్భాలలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారు నిరాకరించడం జరుగుతున్నది. ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ అనే పద్ధతిలో ఈ విభిన్న వైద్య శాస్త్రాలను ఏకీకృతం చేసి వాటి ద్వారా మన జాతికి వైద్య సౌకర్యాలు పరిరక్షించడానికి, కాపాడడానికి ప్రయత్నం చేస్తామని రాష్ట్రప్రభుత్వాలు ఇంటిగ్రేటెడ్ మెడికల్ కోర్సెస్ కూడా పెట్టాయి. వాటిని అంగీకరించక పోవడం వల్ల వాటిని తొలగించడం జరిగింది. గ్రాడ్యుయేట్ ఆప్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్స్ చదివిన వారు చాలా మంది ఉద్యోగాలలో ఉన్నారు. వారికి ప్రమోషన్స్‌లేవు. నా పాయింట్ ఏమిటంటే. ఈ విభిన్నమైన వైద్య విధానంలో ఒక స్పష్టమైన అవగాహన దేశవ్యాప్తంగా లోపించిన ఈ తరుణంలో అవగాహన కుదరని ఈ పరిస్థితిల్లో మన రాష్ట్రంలో ఎవరినైనా ఎక్స్‌పర్ట్సు దీనిలో తను తలమార్చి ఒకే కేంద్రంలోకి తీసుకుని వచ్చి, ఒకే ఆధిపత్యంలోకి తీసుకువచ్చి నైపుణ్యంతో కూడా కాపాడాలనే విశ్వాసం

రాష్ట్రప్రభుత్వానికి వచ్చిందా ? అందుకు ఏమి గ్రౌండ్‌వర్కు చేశారు? ఎవరితో అయినా సంప్రదింపులు చేశారా? ఎక్స్‌పర్ట్సుకు ఈ విషయాలు పంపించి వారి సలహాలు పొంది ఈ పద్ధతిలో ఒక విశ్వవిద్యాలయం ద్వారా భిన్నమైన వైద్య విధానాలను నిర్వహించే అభిప్రాయానికి వచ్చారా? ఆ విషయం దయచేసి మంత్రిగారు చెప్పితేగాని తెలియదు. నాకు మాత్రం ఈ విషయంలో ఇంకా స్పష్టమైన అభిప్రాయం మన దేశంలో లేదేమోననిపిస్తున్నది. అది అవసరం. అవసరం కాదని నేను చెప్పడంలేదు. ఎందుకొరకంటే చైనా అనుభవాన్ని చూసినప్పుడు, రష్యా అనుభవాన్ని చూసినప్పుడు మరి ఆఫ్రికా, ఇంకా అనేక

1-30 p.m. ప్రాంతాలలో అనుభవాలు చూసినప్పటికి ప్రతిదేశంలో ఒక రకమైన పురాతనమైనటువంటి వైద్య విధానాలు చారిత్రకంగా వచ్చినటువంటివి ఉన్నాయి. వీటివల్ల ప్రజలు అనేక ప్రయోజనాలు సంపాదించుకొన్నారు. వాటిని అన్నిటిని రీసెర్చిచేసి మాడరనైజ్ చేసి, దానిలో ఉన్న లోపాలు తొలగించి, మంచి విషయాలను బాగా పైకి తీసుకువచ్చి ఇతర విధానాలను కూడా క్రోడీకరించి వాటిని ఉన్నతమైన స్థాయికి తీసుకొని వస్తే తప్పకుండా ప్రతి వైద్య విధానము కూడా వందల వేల సంవత్సరాల అనుభవముతో దీని వల్ల ప్రయోజనాలు పొందవచ్చు. అందులో భారతదేశములో 70కోట్ల జనాభాతో, 60 కోట్ల జనాభా దాదాపు గ్రామీణ, చిన్న, చిన్న పట్టణాలలో ఉండే ప్రజల అవసరాలు తీర్చాలంటే అందరికి అలో పతీలో అత్యంత ఆధునికమైన వైద్యాన్ని సమకూర్చి డాక్టర్స్‌ను అందచేయడం చాలా కష్టమవుతోందని మన అనుభవాన్ని చూసినప్పుడు అర్థమవుతోంది. అందుచేత హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ కూడా బాగా అభివృద్ధి చేసి అందులో కూడా అనుభవాన్ని సంపాదించే డిగ్రీ కోర్సులు పెట్టి ఆ డాక్టర్స్ ద్వారా ప్రజల అవసరాలను పూర్తి చేసుకోవచ్చు. కాబట్టి ఇది అంతా సమీకృతం చేయడానికి, కేంద్రీకృతం చేయడానికి ప్రయోజనాలు ఉపయోగించుకోడానికి ప్రభుత్వం ఎలాంటి పరీక్షలను జరపలేదు. జరపడానికి మన రాష్ట్రప్రభుత్వం చేసిన చర్యలు ఏమిటి? ఇకనైనా వెంటనే చేయడానికి అది ఈ యూనివర్శిటీని స్థాపించకముందా లేకపోతే స్థాపించిన తరువాత చేస్తారా అనే విషయాన్ని దయచేసి మంత్రిగారు మనవి చేయాలని కోరుతున్నాను. టెక్నికాలిటీస్‌లోకి నేను పోవడంలేదు. ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రిగారిని పెట్టారు. అనేక యూనివర్శిటీలకు గవర్నరే ఛాన్సలర్‌గా ఉండే సాంప్రదాయం మనకు ఒక పద్ధతిగా ఉంది. ఇక్కడ మరి ముఖ్యమంత్రిగారు నామినేట్ చేసిన వారే వైస్‌ఛాన్సలర్‌గా అంటే రాజకీయాల అనుమానాలకు వాటికి ఆస్కారం ఉంటుంది కేవలం ముఖ్యమంత్రిగారు నామినేట్ చేయడం మంచిదికాదు. అటానమీ ఆఫ్ యూనివర్శిటీస్ అనేది చాలా ముఖ్యమైన విషయం. ప్రతి యూనివర్శిటీకి తగిన అటానమీ ఉంటే తప్ప, అందులోను ఎగ్జిక్యూటివ్ హెడ్‌గా ఉన్నవారు ఛాన్సలర్ అంటే ఎంతవరకు

యూనివర్శిటీ యొక్క స్వయంప్రతిపాలనా హక్కును కాపాడగలుగుతాడు. అసలు కాపాడటం అసాధ్యం కూడా. కాబట్టి ఇటువంటి విషయాన్ని ప్రభుత్వం ఆలోచన చేసి నిర్ణయానికి రావాలని కోరుతున్నాను. ఏది ఏమైనప్పటికి యు. జి. సి వారి యొక్క డబ్బు సంపాదించుకోడానికి కూడా మనం ప్రయత్నం చేయాలి. నాకు ఉన్న అనుభవముతో చెపుతున్నాను. అనేక సందర్భములలో మనము కొన్ని టెక్నికల్ పద్ధతులు మరచిపోవడం వల్ల, ఉపయోగించుకోక పోవడం వల్ల యు. జి. సి డబ్బును మనము తీసుకోవంలేదు. అనేక ఇతర రాష్ట్రాలు యు. జి. సి నుంచి పెద్ద ఎత్తున లాభాలు పొందుతూ ఉంటే మనము చాలా తక్కువగా వాటి ప్రయోజనాన్ని సాధిస్తున్నాము. యు. జి. సి నుంచి కూడా గ్రాంట్స్ సంపాదించుకోవడానికి ఈ గ్రాంట్ ద్వారా పెద్ద ఎత్తున సంపాదించుకోడానికి తద్వారా మన అధ్యాపకులు చాలా పెద్ద బిల్డుప ధరించేందుకు మనము సంపాదించుకొనే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఆలోచించి నిర్ణయానికి రావాలని కోరుతున్నాను. అన్నిటికంటే ముఖ్యమైన విషయం మనము విశ్వవిద్యాలయాన్ని ప్రత్యేకించి నెలకొల్పుతున్నామంటే అందులో అన్ని వైద్య విధానాలను, ఆరోగ్య విధానాలను సమీకృతము చేస్తున్నాము అంటే అందులో పరిశోధనలు పెంపొందించు కోడానికి ప్రయత్నం చేస్తున్నాము అంటే తద్వారా మన ప్రజలయొక్క ఆరోగ్యం రక్షించాలి అంటే వందల, వేల మంది గ్రాడ్యుయేట్స్ ఉత్తీర్ణులు చేసి వారందరికి ఉద్యోగవసతి కల్పించటం చాలా అవసరం. ఇప్పటికే పరిమితముగా కళాశాలల్లో ఉత్తీర్ణులవుతున్నటువంటి అనేక మంది గ్రాడ్యుయేట్స్ నిరుద్యోగులుగా ఉన్నారన్నది మనము మరచిపోవడానికి వీలులేదు. కాబట్టి. కాబట్టి రాష్ట్రప్రభుత్వము ఒకటి యూనివర్శిటీ ద్వారా వైద్య విద్య ప్రోత్సహించే ప్రయత్నం చేస్తూనే [illegible] ఈ యూనివర్శిటీ ద్వారా ఉత్తీర్ణులయ్యే విద్యార్థులందరికి ఉద్యోగావకాశాలు కల్పించి తప్పనిసరిగా మన రాష్ట్రములోనే గ్రామసీమలలో కనీసం ౫ సంవత్సరాలు ఉద్యోగాలలో ఉండాలని ఒక అగ్రిమెంటు చేసుకొని తగిన జీతాల గ్యారంటీ ఇస్తూ ఈ గ్రాడ్యుయేట్స్ ద్వారా మన గ్రామీణ ఆరోగ్య పరిస్థితిని బాగు చేయడానికి రాష్ట్రప్రభుత్వం వెంటనే చర్యతీసుకోవాలని ఈ బిల్లు సందర్భముగా నేను మనవిచేస్తున్నాను. తరువాత బిల్లులో ఉన్నటువంటి మౌలికమైన విషయాల గురించి ఎలాంటి అభిప్రాయ భేదంలేదు. దీనిలో మనము చేసినటువంటి ఛాన్స్‌లర్ పదవి, యు. జి. సి సంబంధించిన బాధ్యతలు తరువాత ఇది హెల్త్ అండ్ మెడికల్ రెండింటికి వర్తింప చేయాలన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ యూనివర్శిటీ నుంచి వచ్చేటటువంటి విద్యార్థులందరికి కూడా వెనువెంటనే ఉద్యోగవసతులు కల్పించి వైద్య సౌకర్యాలు ప్రజలందరికి పెద్ద ఎత్తున అందుబాటులో ఉంచే విధంగా రాష్ట్రప్రభుత్వం చేయాలని కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

University of Health Sciences Bill, 1986
(passed)

శ్రీ బి వేంకటేశ్వరరావు (మధిర) :— మన ప్రభుత్వం కొత్తగా ఆరోగ్య విజ్ఞాన శాస్త్రాల విశ్వవిద్యాలయం చట్టాన్ని తీసుకువచ్చి అలాంటి విశ్వవిద్యాలయాన్ని స్థాపించ పూనుకున్నందుకు ప్రభుత్వాన్ని, ఆరోగ్యశాఖా మంత్రిగారిని నేను ముఖ్యముగా అభినందిస్తున్నాను. ముఖ్యముగా 22 కళాశాలలు వివిధ వైద్య విధానాలకు సంబధించినటు వంటి, ఇంకా ప్రైవేటు కాలేజీలకు సంబంధించినటువంటివి కూడా దీనికి అనుబంధిస్తూ ఒక సమగ్రమైనటువంటి విశ్వవిద్యాలయాన్ని తీసుకురావడం సంతోషించదగిన విషయమే, పోతే ఇందులో చాలా కీలకమైనది, అత్యంత అవసరమైనది, ఈ చట్టం తీసుకువచ్చే ముందు ఒక పని చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ముఖ్యముగా నా ముందు మాట్లాడిన ఇద్దరు గౌరవనీయ ప్రతి పక్షసభ్యులు దీనిని సమగ్రంగా పరిశీలించడం కోసం సెలక్ట్ కమిటీకి పంపిస్తే ఇంకా ఎక్కువ భాగం సమగ్రంగా తీసుకురావడానికి అవకాశం ఉంటుంది ఏమో పరిశీలించాలి అన్నారు. నేను ఈమేరకు సవరణ కూడా ఇచ్చాను. మంత్రిగారు దీనిగురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తూ వైద్య విధానానికి సంబంధించినంతవరకు నా ముందు మాట్లాడిన రాజేశ్వరరావుగారు కూడా దీని గురించి చెప్పారు. దేశీయ వైద్య విధానానికి తగిన ప్రాతినిధ్యం లభించడం విషయములో చైనా గురించి ఉదాహరణ చెప్పారు. ఏడవ పంచవర్ష ప్రణాళికలో ప్రవేశించినా కూడా ఈ వేళ గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు చాలా అధ్వాన్నముగా ఉన్నాయన్న విషయముతో అందరూ ఏకీభవిస్తారు. అందువల్ల దేశీయ వైద్య విధానాలను సమగ్రముగా అధ్యయనం చేసి దానిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఉదహరణకు ఆయుర్వేదం ఉంది. ప్రభుత్వం దీనిపట్ల సవతితల్లిప్రేమ చూపిస్తున్నదనేటటువంటి అనుమానం నాకు కలుగుతూ ఉంది. దీనికి తగిన ప్రోత్సాహం రావడంలేదు. అలాగే హోమియో, యునాని వగైరా వాటి విషయములో కూడా. అందుకని ఇలాంటి విదేశీయ వైద్య విధానంలో ఉన్నటువంటి ప్రయోజనాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధముగా దీనిని కొంత అధ్యయనం చేసి ఆ రకంగా అందుబాటులోకి తీసుకువెళ్ళేందుకు ఇలాంటి వైద్యవిధానాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైనటువంటి చర్యలు తీసుకోవడం చాలా అవసరమని నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా ఇప్పుడు మనరాష్ట్రములో ఒక వైద్య విద్యార్థిని డాక్టరుగా తయారుచేయడానికి దాదాపు రు. 3 లక్షల పైచిలుకు ప్రభుత్వం ఖర్చు పెడుతూ ఉంది. మరి ప్రైవేటుగా అతనికి అయ్యే ఖర్చు వదిలేసి. ప్రభుత్వము ద్వారా అయ్యేటటువంటి వ్యయముతో చదువుకున్న వారు ఇతర దేశాలకు ఉద్యోగము చూపించలేదని వెళ్ళే పరిస్థితి ఉంది. దీనిని ఆ రకముగా అనుమతించేటటు వంటి పద్ధతిని ప్రభుత్వం మానుకోవలసిన అవసరం ఉందని తప్పని సరిగా విధిగా ఈ వైద్య విద్యార్థులు కనీసం ఇన్ని సంవత్సరాలు పల్లెసీమలలో పనిచేయాలి ప్రభుత్వ

University of Health Sc ences Bill, 1986
(passed)

సర్వీసుల అవి సెంథస ఒక చెయహఇ చేసి దానిని అగ్రిమెంటుగా అవసరమని చెప్పి నేను తమ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. తప్పనిసరిగా దీనిగురించి ఆలోచించాలి. వైద్యసౌకర్యాలు లేక గ్రామసీమలు ఈ నాటికీ అధ్వాన్నమైన పరిస్థితిలో ఉన్నాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లులో అనేక అంశాలు పొందుపరచారు. గౌరవనీయ సభ్యులు చెప్పినట్లుగా దీనిని స్థాపించే దానికి కేంద్రం ఎక్కడఉండాలి అనేది ఇందులో వదలివేశారు. దీనిని జాగ్రత్తగా ఆలోచించి ఫలానాచోట కేంద్రము పెడితే సరిగా ఉంటుంది అనుకొని ప్రభుత్వం దీనిని స్థాపించేందుకు పూనుకోవలసిన అవసరం ఉంటుందని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యంగా చెప్పినది చెప్పడం కాకుండా, నేను ప్రధానంగా చెప్పేదేమంటే—ఈ ఆయుర్వేదం, యునాని, హోమియోపతి పట్ల సవతి తల్లి ప్రేమ చూపరాదని. సరైన రకంగా అధ్యయనం చేయాలి. విజ్ఞాన శాస్త్రం అంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకుని సరైన ప్రోత్సాహం ప్రభుత్వం ఇవ్వాలి. ఈ విషయాన్ని మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఇది చాలా ఆహ్వానించ దగిన చట్టము. మొట్టమొదటసారిగా మన రాష్ట్రంలో విశ్వవిద్యాలయం స్థాపించడానికి ప్రయత్నం చేసినందుకు గర్వించదగినది. దీనిని సరైన పద్ధతులలో చేయాలంటే, క్లాజు వారిగా చర్చించాలి. తరువాతనే రు పొందించాలి. కనుక సెలెక్ట్ కమిటీకి పంపి, పరిశీలన అయిన తరువాత చట్ట రూపంగా తేవడం మంచిదనే సంగతిని మంత్రిగారు ఆలోచించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. కె. వీరయ్య (వేమూరు) :— అధ్యక్షా, మన రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలలో వైద్య విద్యకు సంబంధించిన పాఠ్యాంశాలలో, పాఠ్య భాగాలలో అధ్యయన అంశాలకు గాను ఒకే పద్ధతిలో, ఒకే విధంగా ఉండడం అవసరం. వైద్య విద్య బోధన ఉన్నత ప్రమాణంలో ఉండాలి. ఆధునిక వైద్య విధానంతో పాటు ప్రాచీన వైద్య విధానాలయిన ఆయుర్వేదం, యునాని, యోగ శాస్త్రం, నాచురోపతి, హోమియోపతి మొదలైనవన్ని సమగ్రంగా పరిశోధనలు జరిపి, సమగ్రమైన వైద్య విధానాన్ని రూపొందించడం ఎంతైనా అవసరం. పరిశోధనల అనంతరం, ఏ పద్ధతిలో ఎంత మంచి ఉందో. దానిని ఒక వైద్య విధానంలోకి రూపొందించి, అభివృద్ధి చేస్తే, దానిలోకి ఇన్ కార్పొరేట్ చేస్తే మంచిది. అనేక సంవత్సరాలు వైద్య విద్యనభ్యసించి, ఉద్యోగాలలోనో, ప్రయివేటు ప్రాక్టీసులోనో ఉండేవారికి, పునశ్చరణ లేకుండే, కొంత ఆధునిక

వైద్య విధానంలో వెనుకబడి ఉండే అవకాశం ఉంది. కనుక విశ్వవిద్యాలయాలు పున
శ్చరణ తరగతులను నిర్వహించే బాధ్యతను తీసుకోవాలి. పైన చెప్పిన ఆశయాలకు
రూపకల్పన చేసేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుంది కనుక ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను.
దీనికి ప్రస్తావం చేస్తున్న యువకులు, వైద్యశాఖ మంత్రిగారు అయిన కోడెల శివప్రసాద్
గారిని నేను అభినందిస్తున్నాను. నా ముందు మాట్లాడిన సభ్యులు కొందరు మంచి
సూచనలు చెప్పారు, వాటిని నేను సమర్థిస్తున్నాను. యు.జి.సి. నిధులు రావాలన్నా
ఎలా జాగ్రత్త తీసుకోవాలి. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రికగ్నిషన్ తీసుకోవాలి.
లేకపోతే ఇతర దేశాలలో రికగ్నిషన్ ఉండదు. నాగార్జునా యూనివర్సిటీ పెట్టినప్పుడు,
ఆ వైద్య డిగ్రీ ఇతర దేశాలలో రికగ్నైజ్ చేయనందున, అక్కడ పాసైన అనేకమంది
విద్యార్థులు, డాక్టర్లు ఇబ్బందుల పాలయ్యారు. కనుక యూనివర్సిటీ పెట్టగానే ఈ
డిగ్రీకి అన్ని చోట్ల రికగ్నిషన్ వస్తుందో రాదో, రాకపోతే గాప్ పీరియడ్‌లో ఏమి
చేయాలి అన్నది జాగ్రత్తగా మంత్రిగారు ఆలోచించాలి. ఈ పేరు గౌరవసభ్యులు
సూచించినట్లు యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ అండ్ హెల్త్ సైన్సెస్ అని ఉంటే బాగుం
టుంది. టీచింగ్ కాడర్‌ని డైరెక్ట్‌గా రిక్రూట్ చేయాలన్నారు. అది మంచిదే. ఇది
అంతకుముందే ఉంది. దీనికి సంబంధించిన సమగ్రమైన నివేదిక ఆంధ్రా యూనివర్సిటీలో
ఉంది. ఆ కాపీని తెప్పించుకోవాలి. మెంబర్స్‌ని రిక్రూట్ చేసేటప్పుడు, టీచింగ్,
నాన్ టీచింగ్ కాడర్‌ని సెపరేట్‌గా స్కేల్స్ ఇస్తూ, ఒక పద్ధతిలో తీసుకోవాలి. రూల్స్
ఫ్రేం చేసేటప్పుడు ఇన్‌కార్పొరేట్ చేయాలి. తరువాత ఛాన్సలర్ విషయం, సెనేట్
కౌన్సిల్‌లో 12 మంది సభ్యులు ఉన్నారు. ఆరుగురు అఫిషియల్స్, ఆరుగురు నాన్
అఫిషియల్స్ కాని ఈ 12 సంఖ్య బాగాలేదు. ఎప్పుడూ కూడా ఆడ్ సంఖ్య
ఉండాలి. ఒకరినో, ఇద్దరినో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నుండో, ఇండియన్ మెడి
కల్ రిప్రజంటేషన్‌నో నామినేట్ చేస్తే బాగుంటుంది. ఛాన్సలర్‌గా ముఖ్యమంత్రిగారు
ఉంటేనే మంచిది. మా ముఖ్యమంత్రిగారు అని కాదు. ప్రజలచే ఎన్నుకోబడిన
ముఖ్యమంత్రి ఎటువంటి యూనివర్సిటీకి అయినా ఛాన్సలర్‌గా ఉంటే బాగుంటుంది.
గవర్నర్లు ఛాన్సలర్లుగా ఉంటే ఏమయిందో మనకి తెలుసు. కనుక ప్రజలచే
ఎన్నుకోబడిన వ్యక్తి అయితే బాగుంటుంది. నామినేట్ కాదు హోదా ఉండేవి.
ప్రజలు ఎన్నుకున్న వ్యక్తికే హోదాని ఇస్తే బాగుంటుంది. కనుక సెలెక్ట్ కమిటీకి
పంపి డిలే చేయడంవల్ల ప్రయోజనంలేదు. సూచనలను మంత్రిగారు దృష్టిలో పెట్టుకుని
బిల్లుని చేయాలని కోరుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్) :— అధ్యక్షా. ఈ బిల్లును
ప్రవేశపెట్టినందుకు ముందుగా అభినందనలు తెలియజేస్తున్నాను. అన్ని రకాల
వైద్యాలు, హోమియోపతి. యునానీ, డెంటిస్ట్రీ, ఫార్మసి మొదలైనవన్నీ ఒక దాని

University of Health Sciences Bill, 1986
(passed)

ప్రింపక చేస్తే, దానికి ఒక యూనివర్సిటీ పెట్టడం చాలా సంతోషకరమైన విషయం ఈ విషయంలో నాది ఒక అమెండ్‌మెంట్ ఉంది. ట్రైనింగ్, రీసెర్చ్ అండ్ హోమియో పతి అంటూ ఇండిజినస్ సిస్టం ఆఫ్ మెడిసిన్ అనే బదులు "ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్" అంటేనే మంచిది. మామూలుగా ట్యూబర్‌క్యులోసిస్‌లో వాతలు ఇనుప కట్టెలతో పెడుతుండేవారు. అది కూడా ఇండిజినస్ సిస్టం ఆఫ్ మెడిసిన్, అదే రకంగా అంటు రోగాలయితే, కన్‌జెక్టివైటిస్ అయితే కంట్లో పసరు పిండివేసేవారు. అదీ ఇండిజి నస్ సిస్టం ఆఫ్ మెడిసిన్ దాని బదులు ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్ అని పెట్టారు.

తరువాత చాన్సలర్‌గా సి.యం. గారు ఉండడం అంత మంచిదికాదు. ఎందు కంటే ఏదైనా అనివార్య పరిస్థితులలో, ఎమర్జెన్సీవల్ల ప్రెసిడెంట్ రూల్ వస్తే, ఆ చాన్సలర్ పోస్ట్ వేకెంట్‌గా ఉంటుంది. ఒక్కొక్కసారి సంవత్సరాల తరబడి కూడా ఉండవచ్చు, అస్సాం, పంజాబ్ రాష్ట్రాలలోవలె కనుక సి.ఎం బదులు గవర్నరో, ఇంకా ఎవరైనా కో ఉంటే బాగుంటుంది. ఈ సూచనను దృష్టిలో ఉంచుకోవాలి. హోమియో పతి, ఆలోపతి, ఆయుర్వేదం మొదలైనవిగా మొత్తం 22 ఇన్‌స్టిట్యూషన్‌సి తెచ్చారు. నిన్న క్వశ్చన్ అవర్‌లో కూడా చర్చకు వచ్చింది. దీని మీద ఉన్న చూపు ఈ ప్రభుత్వానికే కాదు, మొత్తం దేశంలోనే ఉంది అని చెప్పక తప్పదు. మన దేశంలో పుట్టిన మెడిసిన్ మీద ఉన్న చూపు చూడడం మంచిదికాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారే దీనిని గుర్తించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత మంచి విధానం అని అన్నారు. దానికి రికగ్నిషన్ ఇచ్చారు. అటువంటి దానికి, ఫెసిలిటీస్ కల్పించడమూ, పోస్టు గ్రాడ్యుయేషన్ సిస్టంలో ప్రోత్సాహం ఇవ్వడమూ, రీసెర్చి వింగ్, ఫార్మసీలో ఆధు నిక పరికరాలు సమకూర్చడమూ, బడ్జెట్ ప్రొవిజన్ కల్పించడమూ, అని రకాల ప్రోత్సాహం ఇవ్వడమూ చేయాలి. ఆయుర్వేదానికి, హోమియోపతికి సరైన బడ్జెట్ ఎలోకేషన్ చేయాలి. అలోపతీ ఇన్‌స్టిట్యూషన్స్‌లో టీచింగ్ ఇన్‌స్టిట్యూషన్లని రీజన్‌వైజ్‌గా ఒకసారి చెప్పాలి. కోస్తా జిల్లాలో 4 ఉన్నాయి. రెండు జిల్లాలకు కలిపి ఒకటి ఉంది. మామూలుగా ఎక్కడైతే టీచింగ్ ఇన్‌స్టిట్యూషన్లు ఉన్నాయో, అక్కడ సూపర్ స్పెషా లిటీలుంటాయి. ఆ రెండు జిల్లాల ప్రజలు ఆ అవకాశం ఉంటుంది. రాయలసీమకు 2 ఉన్నాయి. నాలుగు జిల్లాలకు కలసి రెండున్నాయి. తెలంగాణాలో 9 జిల్లాలకు 3 ఉన్నాయి. ఉస్మానియా, గాంధీ, కాకతీయం. ఆ రకంగా మూడు జిల్లాలకు కలిపి ఒకటి ఉంది. దీనివల్ల కొంచెం ఇబ్బందిగా ఉంది. సిటీలో ఉండేవి కనుక కామన్‌గా ఉంటుంది. ఇతర జిల్లాల వారు కూడా వస్తారు, సిటీలో ఉండేది లెక్కలోకి తీసుకోకుండా, రెండు జిల్లాలకు ఒక టీచింగ్ హాస్పిటల్, మెడికల్ కాలేజి, సూపర్ స్పెషాలిటి దానికి అనుబంధం చేయాలి. హెల్త్ మినిస్టరు

గారి దృష్టికి తీసుకు రావలసిన విషయం క్వాకరీ. గ్రామాలలో మనకు ఈనాడు there is lot of complaint against the junior doctors who are coming out of the institutions. The quacks are challenging and competing with the expert doctors. అందరూ కూడా గ్రామాలకుపోయి పని చేయడంలేదు. అని కంప్లయింట్ ఉంది. వారు పని చేయడానికి వెనకాడడంలేదు. అసలు వారి పనిచేయక పోవడానికి కారణం గ్రామాలలో జరిగే క్వాకరీ They are sitting in beautiful buildings and beautiful consultion rooms. వాళ్ళుదానిని కాంపిటీషన్‌గా పెడుతున్నారు. వాళ్ళ షాప్స్ చూస్తే అక్కడ మంచి ప్రిస్క్రిప్షన్, మంచి ట్రీట్‌మెంటు దొరుకుతుంది. అనే అభిప్రాయం కలుగుతుంది. ఆ విధంగా వారు కలుగజేస్తున్నారు. యాక్చ్యువల్‌గా ఎక్కడయితే సైంటిఫిక్ డాక్టర్ ఉన్నాడో అతను సరయిన ట్రీట్‌మెంటు సైంటిఫిక్ పాథలాజికల్ రిపోర్ట్సు మీద ట్రీట్‌మెంటు ఇచ్చి, దానికి ఇమ్మీడియట్‌గా క్యూర్ కాకపోవచ్చు. అదే విధంగా he will give quackish treatment, prescribe all sorts of antibiotics and that fellow will be treated within no time. కనుక క్వాకరీ నమ్ముతాడు కానీ అదే ఈ సైంటిఫిక్‌గా నేర్చుకొని 6 సంవత్సరములు కష్టపడి చదువుకొని పోయే మెడికల్ డాక్టర్‌ను సైంటిఫిక్‌గా పేషెంటు నమ్మలేకపోతున్నాడు. Therefore you abolish this quackery you come forward with some legislation and see that this quackery is stopped permanetly. ఈ క్వాకరీని ఆపు చేయడానికి ప్రయత్నం చేస్తారా? హృదయపూర్వకంగా బి.జె.పి. తరఫున దీనిని సపోర్టు చేస్తున్నాము.

Sri Mohd. Vizarat Rascolkhan(Asinagar)·— Mr Speaker, Sir, on behalf of the MIM Party, I welcome this Bill. In this connection I would like to make some suggestions.

Regarding the officers of the Medical University. they have mentioned that the Chancellor will be the Chief Minister and the Vice-Chancellor and other people will be nominated by the Chief Minister. Sri, I think that the Vice-Chancellor, Registrar and the Dean should be academicians but not the persons nominated by the Chief Minister. I suggest that senior academicians should be chosen for these posts. They know how to develop

the medical university. If the senior academicians are give chance they will take care of all these things. If the Government nominates all these people, there won't be any autonomy of the university.

Coming to the staff, the pattern of salaries was not given. I would like to know whether they will be given UGC scales or the State Government scales.

There are number of universities which are not recognised by the Medical Council. I think we should take consent from the Medical Council as to whether this University will be recognised or not. Only if they give consent, we should proceed with the implementation, I would like to know the expenditure for running this university and how the Government is going to cope up the expenditure.

Lastly, I suggest that in the Executive Council, Academic Concil, planning Board and other Committees and Boards minorities representative should be there so that they can take care of minorities problems I wish that this point should be taken care of. Thank you.

డాక్టర్ ఐ ఎస్ రాజు :— అధ్యక్షా ఈ మెడికల్ యూనివర్సిటి మొట్టమొదటి సారిగా పెట్టే ఘనత భారతదేశంలో మన రాష్ట్రానికి, ముఖ్యంగా ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను, ఎకపోతే మనకు తెలుసు. సెవెంత్ ప్లాన్‌లో పెడుతూ మన రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా మనం ప్రారంభిస్తున్నాము. గౌరవనీయ సోదరులు ప్రతిపక్ష సభ్యులు వైస్ చాన్సలర్ విషయం చెప్పారు. ఇంతవరకూ వైస్ చాన్సలర్సుగా గవర్నర్సు చాలా మంచి ఉన్నారు. గవర్నర్సు కాకుండా వేరే వాళ్ళు కూడా ఉంటారు. గవర్నరు పదవులను రాజకీయం చేసారు. ఈ పదవులను రాజకీయం చేసింది ఎవను ? మొన్ననే మహారాష్ట్రలో జరిగినది మనందరికీ తెలుసు. వైస్ చాన్సలర్‌గా గవర్నరునూ, వేరే వారిని నియమించడం మంచిదికాదు. గతంతో జరిగినవి అందరికి తెలుసు. చాన్సలర్‌గా ముఖ్యమంత్రి ఉండడంతో ఎలాంటి అభ్యంతరం ఉండదు. కేవలం ఆ వ్యక్తిని

బట్టి, వారు చేసే దానిని బట్టి ఆధారపడి ఉంటుంది. వైస్ చాన్సలర్‌గా ముఖ్యమంత్రిని నియమించడం తప్పు కాదని మనవి చేస్తున్నాను. మెడికల్ యూనివర్సిటి హెడ్ క్వార్టర్సు కోస్తాలో ముఖ్యంగా కాకినాడ మెడికల్ యూనివర్సిటీకి దగ్గరగా పెడితే అన్ని విధాలా అనుకూలంగా ఉంటుంది. ఈ మెడికల్ యూనివర్సిటి మెయిన్ పర్పస్ వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడం. కాబట్టి మెడికల్ ప్రొఫెషియస్సికి సంబంధించిన వ్యక్తి వైస్ చాన్సలర్‌గా ఉంచే బాగుంటుంది. అని నేను సజేషన్ ఇస్తున్నాను. వైద్య నిపుణుడైన వారే దీని ప్రాముఖ్యత గుర్తించి మనం అనుకొన్న దానిని సాధించగలరు. ఇకపోతే మోడరన్ సైన్స్‌ని అభివృద్ధి చేయడానికి ఇండియన్ మెడిసిన్, ఆయుర్వేద మెడిసిన్, ఫోరెన్సిక్ మెడిసిన్, పీడియాట్రిక్ మెడిసిన్ వీటిని తప్పని సరిగా డెవలప్ చేయవలసిన అవశ్యకత ఉంది. ఎక్కడయినా సూపర్ స్పెషాలిటీస్ వస్తే ముఖ్యంగా మెడిసిన్ యొక్క అభివృద్ధి ఎలక్ట్రానిక్‌గా కానివ్వండి, కంప్యూటర్ మెడిసిన్ కానివ్వండి తప్పని సరిగా మనం చేర్చవలసిన ఆవశ్యకత ఉంది. బ్రెయిన్ డ్రెయిన్. ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ నుంచీ అనేకమంది యునైటెడ్ స్టేట్స్ వలసకుపోవడం తమకు తెలుసు. వైద్య విశ్వవిద్యాలయంద్వారా బ్రెయిన్ డ్రెయిన్ కనీసం కొంత శాతంఅయినా ఆపుచేస్తే కొంతయినా సాధించగలము అనుకోవచ్చు. దీనికి అనుబంధంగా శానిటరీ ఇన్స్‌పెక్టర్సు కోర్సును హెల్త్ ఇన్స్‌పెక్టర్ కోర్సును ఈ మెడికల్ యూనివర్సిటీలో చేరిస్తే బాగుంటుంది. అలాగే ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వీటివి చక్కటి సమన్వయం మనం సాధించలేకపోయాము. కనీసం ఇప్పుడయినా ఈ పెట్టబోయే మెడికల్ యూనివర్సిటిలో వీటికి చక్కని సమన్వయం సాధించడానికి సైంటిఫిక్ బేస్ ఇంతవరకూ ఏర్పడలేదు. ఒక సైంటిఫిక్ రీజన్ లేని ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వీటిమధ్య ఒక సమన్వయం ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. వైద్య రంగంలో నర్సింగ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సాధించవలసిన అవసరం ఉంది. అందుచేత మెడికల్ యూనివర్సిటిలో నర్సింగ్ పోస్టుగ్రాడ్యుయేట్స్‌కు కూడా తగిన చర్యలు తీసుకోవాలి. మెడికల్ యూనివర్సిటి అడ్మినిస్ట్రేషన్‌లో మెడికల్ అసోసియేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించవలసిన అవసరం ఉంది. రీసెర్చి గురించి తప్పని సరిగా కొన్ని ముఖ్యమయిన చర్యలు తీసుకోవాలి. ఇంతవరకూ రీసెర్చి గురించి కాకుండా కేవలం ప్రొఫెసర్సు అందరూ కూడా సంపాదన మీద దృష్టి కేంద్రీకరించారు తప్ప మెడికల్ రీసెర్చి గురించి శ్రద్ధ తీసుకోలేదు. భవిష్యత్తులో తగిన రెమ్యూనరేషన్ ఇవ్వడం, తగిన పదవులు చూపించి మెడికల్ రీసెర్చ్‌కు చక్కటి ఏర్పాట్లు, తగిన బడ్జెటు ఎలొకేషను చేయవలసిందిగా కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో వైద్య వ్యాప్తికి తగిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా క్వాకరీ నిరోధించాలి.క్వాకరి నిరోధించాలంటే గ్రామాలలోవైద్య

University of Health Sciences Bill, 1986
(passed)

విద్యార్థులను పంపెంచాలి. అప్పుడే క్వాకరీ నిరోధించడానికి సాధ్యపడుతుంది. ఇప్పుడు హౌస్ సర్జన్సీ వన్ ఇయర్ ఉంది. గీని 2 ఇయర్సు చేసి వన్ ఇయర్ మెడికల్ కాలేజి లోనూ, వన్ ఇయర్ తప్పని సరిగా ప్రైమరీ హెల్త్ సెంటర్సులోనూ ఏర్పాటు చేస్తే కొంతవరకూ క్వాకరీ నిరోధించవచ్చు. అందుచేత భవిష్యత్తులో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్):— అధ్యక్షా, ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ అదే సమయంలో దీనిని సమగ్రంగా చేయడానికిగాను ఏ మాత్రం అవకాశమున్నా ప్రభుత్వం దీనిని సెలెక్ట్ కమిటీకి పంపడానికి ఆలోచించవలసిందని సూచిస్తున్నాను. రెండవది ఈ బిల్లు నిజానికి ఇన్ని క్లాజులు వుండి ఎంతో సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన దానికిగాను ఈ హడావిడిలో వివరాలలోకి పోవడం కానీ, మాట్లాడడంకానీ సాధ్యం కానటువంటి పరిస్థితిగా వున్నది. అందుచేత నేను ప్రధాన విషయాలను మాత్రం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మొదట విషయం పరిపాలనా సంబంధంలో ఛాన్సలర్‌గా చీఫ్‌మినిష్టర్ పెట్టినందుకు తప్పు ఏమీలేదు. వుండవచ్చు. కానీ మిగిలిన కమిటీలలో జాగ్రత్తగా ఒక వైపున ఆప్రొపెషనల్స్‌లో వున్న వాళ్ళకు ప్రాముఖ్యం యివ్వాలి. మిగతా మేనేజ్‌మెంట్ వ్యవహారం వచ్చేటప్పటికి స్టూడెంట్స్, టీచింగ్ స్టాఫ్ ఇలాంటి వాళ్ళకు కూడా అవకాశం వుండవలసివుంటుంది. ఉదాహరణకు అకడమిక్ కౌన్సిల్‌లో వీరు ఏమాత్రం చేశారు. Three Professors by rotation one each from Ayurvada, Unani and Homeopathy system అన్నారు. 2-00 p.m

(Mr. Speaker in the Chair)

మిగతా వాళ్ళందరికి పెట్టినప్పుడు వాళ్ళను బైరొచేసేవ ఏమిటి. మొత్తానికి మూడు స్థానాలు కల్పిస్తే సరిపోతుంది. అదేవిధంగా టీచింగ్ స్టాఫ్ అనేది ప్రత్యేకంగా వుండాలి. దాని కోసం అన్ని టీచింగ్ కాలేజీలలో అలాంటి స్టాఫ్ వుండాలని యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నాము కాబట్టి దీని విషయంలో ప్రత్యేకంగా వుండవలసిన అవసరంలేదు. దీని హెడ్ క్వార్టర్స్ హైద్రాబాద్‌లో వుంటేనే మంచిది. ప్రభుత్వం ఇప్పుడు ఏదీ ఇదమిద్ధమని తేల్చకపోతే ఇది వరకు 1955వ సంవత్సరంలో ప్రత్యేక ఆంధ్ర ఏర్పడినప్పుడు రాజధాని కర్నూలును పెట్టాలని, విజయవాడలో పెట్టాలని కొట్లాడే క్రిందికి, మరల ఇది ప్రాంతీయతత్వాల క్రిందికి దిగిపోతుంది. కాబట్టి హైద్రాబాద్‌లోనే దీనిని వుంచాలి. రెండవవైపున కొన్ని ప్రధానమైన వైఫల్యాలు మంత్రిగారి దృష్టికి తీసుకవస్తున్నాను. ఈ ఎంట్రెన్స్ పరీక్షలలో చాలా అవకతవకలు ఈ రోజుకు విచ్చలవిడిగా జరుగుతూ వున్నవి. మహారాష్ట్రం ఏదో బైట పడింది. ఇక్కడ అలా పెట్టే మహానుభావులు లేక

రాలిపోతున్నవి. దీనిని మాత్రం తక్కువఅంచనా వేయవద్దు. దీని అరికట్టడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. రెండవది ఈ వైద్యశాఖలో ప్రొఫెషనల్ జలసీ విస్తారంగా వున్నది. ఈ ప్రొఫెషనల్ జలసీవల్ల అటు టీచింగ్ ఎఫిషియెన్సీ దెబ్బ తింటూనే వున్నది. రెండవ వైపున ఈ వైద్య సదుపాయాలలో కూడా బాగానష్టం కలుగుతూ వున్నది. మనకు ఒక వైపున టీచింగ్ హాస్పిటల్స్ పెరుగుతున్నకొద్దీ, ఇతర మెడికల్ కాలేజీలు పెరుగుతున్నకొద్దీ రెండు కొరతలు పెరుగుతూనే వున్నవి. చదువుకున్న వారికి సీట్ల కొరత అవుతున్నది. వైద్యం చేసుకొనే వాడికి వైద్య కొరత ఏర్పాడుతూ వున్నది. కాబట్టి పెరుగుతున్నకొద్దీ ఏమవుతున్నదంటే మన హాస్పిటల్స్‌లోవున్న ఈ సూపర్ స్పెషాలిటీస్ వీటన్నిటిలోవున్నవి అన్నీ-వున్నత వర్గాల వారికి ఎక్కువ లాభాలు కలిగి క్రింద నుంచి వచ్చేవారికి లాభాలు లేకుండా పోతున్నది. ఉదాహరణకు, ఒక చిన్న విషయం చెబుతున్నాను. నా నియోజకవర్గంనుంచి గుండె జబ్బు వున్న ఒక మనిషి-అతనికి సారానిస్ సర్జరీ అవసరమవుతుందో ఏమవుతుందో ఇప్పటికి రెండు సంవత్సరాల నుంచి ఏడు, ఎనిమిదిసార్లు హాస్పిటల్స్ చుట్టూ తిరిగిపోతున్నాడు. వచ్చి నప్పుడంతా మూడునెలలు, మూడు వాయిదా ఇలా త్రిప్పి, త్రిప్పి పంపుతున్నారు. మరి ఇప్పుడుచివరకు నేనురెండుసార్లు రికమెండ్‌చేస్తే రెండుసార్లు ఆపరేషన్‌చేస్తామని పిలిపించు కొని మరల ఆపరేషన్ చేయకుండా వాళ్ళను వెళ్ళగొట్టివేసారు. పోనీ అక్కడ వున్నవాళ్ళ కాళ్ళు పట్టుకొని ఇంతో అంతో డబ్బు ఇచ్చి అన్నా ప్రయత్నం చేస్తే అదీ కుదరకపోతే మరల ఒక డాక్టర్‌ను బ్రతిమిలాడి మరల ఆయనద్వారా ఇంకొకరికి సిఫారస్ చేయించి అడ్మిట్ చేయించాము చివరకు ఆ పేషంట్‌కు ఆపరేషన్ చేస్తారో తిరిగి మరల మూడు నెలలు అయిన తరువాత వెళ్ళగొడతారో నాకు ఏమి తెలియదు. కాబట్టిఇలా పేదవాళ్ళను ఏడిపించుకునే పద్ధతి మనకు గౌరవం మాత్రంకాదు. చివరి మాట నేను ప్రధానంగా చెప్పదలచుకొన్నాను. వైద్యంలో ఒకవైపున సమస్యలు న్యాయమైనవి. వుంటే పరిష్కరించాలి. కానీ అదే సమస్యలు ఈ ప్రొఫెషనల్ జలసీతోని ఒకరిని ఒకరు గొంతులు కోసుకొనే పద్ధతి వుంది చూసారు దానిని మాత్రం అరికట్టకుంటే లాభంలేదు. పైగా ఈ వైద్య విషయంలో మన గవర్నమెంట్ హాస్పిటల్స్ ఇలా తయారు అయి పోతున్న వంటే-అందరికి ప్రవేట్ హాస్పిటల్స్‌లోని ప్రాక్టీస్‌తో సంబంధం వుండడం తరువాత మన గవర్నమెంట్ డాక్టర్లు అనేక ప్రవేట్ హాస్పిటల్స్‌కు అటెండ్ అవుతూ వుండడం దీనివలన ప్రయివేట్‌గా పోయి చేయించుకొంటే తప్ప లాభం లేదనే వాతావరణం వచ్చి వైద్యం అనేది ప్రత్యేకమైన బిజినెస్ క్రింద తయారు అయిపోయింది. దయచేసి అలా కాకుండా చూడవలసిన బాధ్యత వుంది. ఇంత పెద్ద యూనివర్శిటీని మనం పెట్టుకుంటూ

ఎంతో వున్నత స్థాయికి పోతున్న ఈ సమయంలో మన ప్రజలకు కూడా సదుపాయాలు అంత ఎక్కువగా కలిగేటట్లుగా చూడవలసిందని మనవిచేస్తున్నాను.

Sri D. SreepadhRao :— Sir, I must congratulate Sri M. S.S. Koteswara Rao, Health Minister who is appointed by the Governor on the recommendation of the people in the Council of Ministers. I want to know whether the bill is piloted by any party or by the Government.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి శ్రీ పాదరావుకు తెలుగు వచ్చును కాబట్టి తెలుగులో మాట్లాడమని కోరడం జరిగింది.)

అధ్యక్షా, ప్రభుత్వ పరంగా గౌరవ సభ్యుల కోరిక ప్రకారం ప్రజలకు తెలిసేటట్లుగానే తెలుగులో మాట్లాడుతున్నాను. మరి చాలా టైమ్ పడుతుంది. అధ్యక్షా, ఈ బిల్లును వీళ్లు హెల్త్ సైన్సు బిల్లు అన్నారో దానిని తొందరగానే మెడికల్ అండ్ హెల్త్ అనడంలో వీళ్ళకు అభ్యంతరం వుండదు. దానిని మెడికల్ అండ్ హెల్త్ బిల్లు 1986 అని పెట్టుకొంటే బాగుంటుంది. ఎందుకంటే సమగ్రమైన బిల్లు. త్రూ ఔట్ ది కంట్రీ ఒకటి వుండాలని మరి దీని క్రింద వచ్చే రూల్స్‌లో యూనివర్శిటీ అండర్‌లో చదివే వాళ్ళకు ప్రభుత్వం రూల్స్ ఫ్రేమ్ చేస్తే ది ఫస్ట్ అపాయింట్‌మెంట్ మొదటిసారిగా ఉద్యోగానికి వచ్చినప్పుడు రిమోట్ కార్నర్స్‌లో, రిమోట్ ప్లేసెస్‌లో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కాకుండా పల్లెటూళ్ళలో బీదలకు సేవ చేసేటట్లు ఒక క్లాజ్ పెట్టి ఆ ప్రకారమే ఉద్యోగాల కొరకు పైరవి చేసుకొని సిటీకి రాకుండా పల్లెలో ఉండేవిధంగా అడ్మిషన్స్ యిచ్చేటప్పుడే చేయాలని కోరుతూ, కృతజ్ఞతలు తెలుపుకొంటూ సెలవు తీసుకొంటున్నాను.

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు :— అధ్యక్షా, ఈ రోజు మనరాష్ట్ర చరిత్రలోనే ఒక మంచి ఘట్టంగా పేర్కొనాలి. మరిభారత దేశంలోనే ప్రప్రథమంగా ఒక వినూత్న అధ్యాయాన్ని ఈ మెడికల్ శాస్త్రంలో ప్రవేశపెట్టడం జరుగుతూవున్నది. ఈ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయాన్ని మన ప్రారంభించుకోడానికి బిల్లు ప్రవేశపెట్టబడినందుకు గౌరవసభలో వున్న అన్ని పార్టీలవారు, అన్ని పక్షాలవారు, కాంగ్రెస్ సభ్యులందరు కూడా దీనిని ఏకగ్రీవంగా బలపరిచినందుకు మొట్టమొదటిసారిగా వారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను. అయితే సభ్యులు కొన్ని సూచనలు చేసారు. 1979 నుంచి కూడా దీని మీద చాలా రిపోర్టులు, వివరణలు తర్జన, భర్జన జరగడం జరిగింది.

మన రాష్ట్రంలోనే కాదు. ఇతర రాష్ట్రాలలో కూడా ఇలాంటి తర్జన, భర్జనలు జరుగుతూ వచ్చాయి. అయితే యు. జి. సి. వారు కూడా వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పుడున్న యూనివర్శిటీలో సీరీస్ ఫాకల్టీస్ వున్నవి కాని మెడికల్ అండ్ హెల్త్ విభాగానికి ఎక్కువ టైమ్ కేటాయించడానికి కాని దాని మీద ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేయడానికి కానీ వారికి బిల్లు రిమోట్ అనే అభిప్రాయం అందులో వున్నది. అదేవిధంగా, ఉదాహరణ అగ్రికల్చర్ యూనివర్శిటీని ఒక సింగిల్ ఫాకల్టీలో పెట్టుకోవడంవల్ల దేశంలో వున్న ఆహార సమస్యను పరిష్కరించడంలో వారు చేసిన నిర్దుష్టమైన రిసెర్చి వర్క్ ఎంతో మనకు తెలిసిన విషయమే. అదేవిధంగా గౌరవసభ్యులు చెప్పినట్లుగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రజలకు సౌకర్యాలు, అలాగే ప్రాంతాల వారిగా వస్తున జబ్బులు, దేశంలోవున్న వివిధ విధానాలలో వున్న వైద్య శాస్త్ర విజ్ఞానాన్ని అంతటినీ ఒక రూఫ్ క్రిందకు తీసుకొచ్చి, సమన్వయపరచి, అంతా, ఒక ఇన్‌స్టిట్యూషన్ క్రిందకు ఒక హెడ్ క్రిందకు తీసుకువచ్చి, యింకా ఎక్కువగా అభివృద్ధి చెయ్యడానికి యిది ఎంతో ఆస్కారం కలుగజేస్తుంది. ఇప్పుడువున్న మెడికల్ కాలేజెస్ రెండు రెండు కాలేజెస్ ఒకొక్క యూనివర్శిటీ క్రింద వున్నాయి. ఒక్క యూనివర్శిటీలో పరీక్షలు జరుగుతూ వుండే రెండవ యూనివర్శిటీలో పరీక్షలు మూడు మాసాలు పోస్టుపోన్ అవుతున్నాయి. సిలబస్ కరిక్యులం యూనిఫాంగా వుండడం కొరకు, బెటర్ స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చెయ్యడంకొరకు-ఒకే స్టాండర్డ్‌లో వుంటే బాగుంటుందని,అన్ని కాలేజెస్ ఒక యూనివర్శిటీ క్రింద వుంటే వీలవుతుందని తీసుకురావడం జరిగింది. రిసెర్చి వర్క్ ఒక్క కాలేజెస్‌లో గాకుండా, సెంట్రలైజ్డ్ సిస్టమ్ క్రింద ప్రమోట్ చేస్తే బాగుంటుందని, కాలేజిలో వున్నంత వరకు అది డెవలప్ కావని, దీనిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 1979నుంచి వచ్చిన రిపోర్ట్సు పరిగణనలోకి తీసుకున్నాం. అంతేగాక, ఇతర రాష్ట్రాలవారు చేసిన పరిశోధనను, వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాం. అంతేగాక, దేశంలోని ఎక్స్‌పర్ట్స్‌ను అందరిని మనరాష్ట్రానికి పిలిపించి కొలోక్వియం ఒకరోజు ఏర్పాటు చెయ్యడం జరిగింది. అంతకుముందు స్పెషల్ ఆఫీసర్ దీనిపై ఒక సమగ్రమైన రిపోర్టు తీసుకురావడం జరిగింది. ఆ తరువాత 36మంది ఎక్స్‌పర్ట్స్ ఒక సెమినార్‌గా-ఉదయం నుంచి సాయంత్రం వరకు సమగ్రంగా దీనికి సంబంధించిన అన్ని విషయాలూ చర్చించడం జరిగింది. ఈ రూపంగా వారిచ్చిన సూచనలన్నింటిని తీసుకోవడం జరిగింది. తరువాత మళ్ళీ ఒక స్టీరింగ్ కమిటీని ఎక్స్‌పర్ట్స్‌తో ఏర్పాటుచేసి, వారు చెప్పిన విషయాలన్నింటిని పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఆ తరువాత, లీగల్ డిపార్టుమెంటు, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటువారు అంతా ఎగ్జామిన్ చేసిన తరువాత యీ బిల్లును తీసుకురావడం, మీ ముందు ప్రవేశపెట్టడం జరిగిందని సభ్యులకు మనవిజేస్తున్నాను.

University of Health Sciences Bill, 1986
(passed)

గౌరవసభ్యులు సుందరరామిరెడ్డిగారు చెప్పినట్లుగా-కర్ణాటక ప్రభుత్వం యిదివరకే ప్రవేశపెట్టిందని, కాని, దానిపై కేంద్రం అభ్యంతరం పెట్టిందని చెప్పారు. అక్కడ కౌన్సిల్‌లో పోస్టుకాకుండా, తరువాత పార్లమెంటునుపోయింది. వారు అభ్యంతరపెట్టిన మాట వాస్తవమే. ఐతే, ఏడవ ప్రణాళికలో ఇది పొందుపరచడం జరిగింది. అదేమంటే—

"The establishment of Universities of General Sciences with the teaching of linking of the training Centres and Institutions financially at the State, regional and national level will be explored. ఈ పాలసీ ప్రొనౌన్స్‌మెంట్ వచ్చిన తరువాత, దీనిని ఎక్స్‌ప్లోర్ చెయ్యడానికి మొట్టమొదట ప్రయత్నం మనరాష్ట్రంలో జరుగుతున్నది. దీనికి సంబంధించి నిధులు, ఏడవ ప్రణాళిక నుంచి తెచ్చుకోడానికి అన్నివిధాలా మన రాష్ట్రం ముందంజవేసిందని నేను గౌరవ సభ్యులకు మనవిజేస్తున్నాను.

ఇంక దీని నామకరణం విషయం. యూనివర్సిటీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అనిగాక యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్‌సెస్ అని ఎందుకు అన్నారు అని కొందరు అడిగారు. ఈఅనుమానం మాకూ వచ్చింది. ఐతే, ప్రపంచవ్యాప్తంగా వున్న డెఫినిషన్ ప్రకారం-హెల్త్ ఇంక్లూడ్స్ మెడికల్. అంతేగాక, మెడికల్ యూనివర్సిటీ అంటే-బయటనుంచి ఇంటర్నేషనల్ ఏజెన్సీస్ నుంచి వచ్చే ఫండ్స్ రావడం కష్టమవుతుంది. హెల్త్ సైన్‌సెస్ క్రింద చేపట్టే కార్యక్రమాలు ప్రైమరీ హెల్త్‌దాకా వుంటుంది. అందువలన, యీ నామకరణం మన ఇంటర్నేషనల్ ఏజన్సీస్ నుంచి ఫండ్స్ రావడానికి మనకు అవకాశంవుంది. అలాగే దీనికి ఎం.సి.ఐ అంగీకారం వున్నదా? అని కూడా సభ్యులు అడిగారు. మనం యీ నాడు దీనికి ఏ కాలేజస్‌నయితే ఎఫిలియేట్ చేయబోతున్నామో ఆ కాలేజస్‌కు మెడికల్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా రికగ్నిషన్ వుంది.దేశవ్యాప్తంగా-ఆరోగ్యశాఖా మంత్రుల సమావేశంలో దీని గురించి చెప్పినప్పుడు అంతా అభినందించడం జరిగింది. అలాగే, మెడికల్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ సిన్హాగారు కూడా అభినందించారు ప్రతి రాష్ట్రంలోను యిటువంటి యూనివర్సిటీ ఏర్పాటుకావలసిన అవసరమున్నదని వారు చెప్పడంజరిగింది. ఇది దేశవ్యాప్తంగా జరిగింది.అంతా అంగీకరించిన విషయమని గౌరవ సభ్యులకు నేను మనవిజేస్తున్నాను.

ఇంక, యు. జి. సి విషయంలో—మెడికల్ ఎడ్యుకేషన్ యు జి. సికి సంబంధించిన సబ్జెక్టుకాదు. యు. జి. సి ద్వారా దీనికి ప్రమోషన్ కావాలాలేదా? అనే విషయం చర్చించడం జరిగింది. దీనికి, దానితో నిమిత్తం లేదని మనవిజేస్తున్నాను.

తరువాత, లొకేషన్ విషయం అడిగారు సభ్యులు. ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనేది కాబినేట్ డెసిషన్ తీసుకొంటుంది. అది నేనుగా చెప్పే విషయంకాదు.

చాన్సిలర్ విషయంలో-ఏదయినా, బడ్డింగ్ యూనివర్శిటీ, అభివృద్ధి చెందవలసిన దశలో ముఖ్యమంత్రి దానికి ఛాన్సిలర్‌గా వుంటే, తప్పకుండా అదిఅభివృద్ధి చెందుతుందని, డెటు డె ప్రాబ్లెమ్స్ తెలుసుకుని, పరిష్కరించడంలో, శైశవదశలో వుండే యూనివర్సిటీకి యిది ఎంతో వుపయోగకరంగా వుంటుందని భావించడం జరిగింది. ఈ నాడు గవర్నర్లను పొలిటీషియన్స్ నుంచే తీసుకోవడం జరుగుచున్నది. ఆ విధంగా గవర్నర్లు నామినేటేడ్ వ్యక్తులు ఐనప్పుడు ముఖ్యమంత్రులు కావడం తప్పులేదని నేను మనవిజేస్తున్నాను.

తరువాత, ఐ. ఎం ఎ రిప్రజెంటేషన్ కూడా జరగాలని గౌరవసభ్యులు చెప్పారు. నిజమే. ఐ. ఎం. ఎ చాలా గుర్తింపు పొందిన బాడీ. ప్రపంచవ్యాప్తంగా పేరుపొందిన వాడి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో మనం పెట్టబోయేది గుర్తింపు పొందిన వారిని, మెడికల్ ప్రొఫేషన్‌లో గుర్తింపుపొందిన వారిని అని మనవిజేస్తున్నాను. అలాగే, టీచింగ్ కేటగిరి సెపరేట్ చెయ్యాలన్నారు. ప్రస్తుతం సివిల్ సర్జన్ లెవెల్‌లో సెపరేట్‌గానే వున్నది. సెలెక్షన్స్ విషయంలో-యితర రాష్ట్రాలనుండి ఎక్స్టర్నల్ ఎగ్జామినర్స్‌ను పిలవడం జరుగుతున్నవి అటువంటి ఆచారాన్ని, ఇంతకుముందు వున్న ఆచారాన్నే పాటించడం జరుగుతున్నదని, కొత్త ఆచారం పెట్టడంలేదని నేను మనవిజేస్తున్నాను.

శ్రీ రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ — ఆందరిలో సంప్రదించాలని, గ్రామీణ ప్రాంతాలలో వుండి వారికి వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని సలహా యిచ్చారు. అలాగే, మిగతా సిస్టమ్స్ కోఆర్డినేట్ చెయ్యాలని చెప్పారు. ఆ విధంగా కోఆర్డినేట్ చెయ్యడానికి యీ యూనివర్సిటీ ఉపకారి అవుతుందని, గ్రామీణ ప్రాంతాలలో వుండే హెల్తు ప్రాబ్లెమ్స్ గురించి సమగ్రమైన విధంగా పరిశీలించడానికి, రిసెర్చి చెయ్యడానికి యిది వుపయోగపడుతుందని నేను మనవిజేస్తున్నాను. నేను ఇంతకుముందు చెప్పినట్లు ఎక్స్టర్నల్ ఏజెన్సీస్‌నుంచి, కేంద్రప్రభుత్వం నుంచి ఫండ్స్ తెచ్చుకోవడానికి అవకాశం వున్నదని మనవిజేస్తున్నాను.

తరువాత, గౌరవ సభ్యులు మాట్లాడుతూ దీనిని సెలెక్టు కమిటీకి పంపించాలని అన్నారు. దీనిపై చాలా సెలెక్షన్సుపై సెలక్షన్సు చేసిన తరువాతనే యిక్కడికి దీనినితీసుకురావడం జరిగింది. ఐనా, యిది పూర్తిగా టెక్నికల్ సబ్జెక్టు. ఎన్నో సెలెక్షన్సు, వడపోతలు అయిన తరువాత, దేశంలో వున్న ఎక్స్‌పర్ట్స్ అంతా సమగ్రంగా పరిశీలించిన తరువాతనే తమ ముందుకు తీసుకురావడం జరిగిందని మనవి జేస్తున్నాను.

University of Health Sciences Bill, 1986
(passed)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— సెలెక్టు కమిటి విషయంలో—మంత్రిగారు సెలెక్షన్ యిదివరకే చేసేశాము - అంటున్నారు, సెలెక్టు కమిటీ యొక్క అర్థాన్ని మంత్రిగారు సరిగా అర్థం చేసుకున్నట్లు లేదు. సెలెక్టు కమిటీ అంటే, అసెంబ్లీలో వుండే వ్యూస్ అన్నింటిని తీసుకుని, సేకరించేది. ఇదివరకే సెలెక్టు చేసేశామని అంటే ఎట్లా ....తేలిగ్గా అనకండి. మీకు తొందర వున్నదని చెప్పండి. సెలెక్టు కమిటీ అంటే మీరు ఆ విధంగా చెప్పడం సరికాదు.

డా. ఎం.ఎస్.ఎస్. కోటేశ్వరరావు:— సెలెక్టు చేశారు అనలేదు. చాలా సెలెక్షన్ జరిగించన్నాను, పైగా యిది హడావుడిగా తెచ్చింది కాదు. 1978 నుంచి చాలా రిపోర్ట్సు, చాలా వివరాలు వున్నాయి. అందువల్ల సెలెక్టు కమిటీకి దీని పంపించ వలసిన అవసరం లేదని మనవిజేస్తున్నాను.

తరువాత, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఈవెన్ నంబరింగ్ - అన్నారు. అది నిజమే. అది ఛాన్సిలర్ డెసిషన్‌పై ఆధారపడి వుంటుంది. ఈక్వల్‌గా ఓట్లు వచ్చే సమస్య ఉత్పన్నం కాదు. అదేవిధంగా అందులో ఎప్పటికప్పుడు, అవసరమైనప్పుడు మార్పులు చేర్పులు కూడా జరుగుతూ వుంటాయి. అటువంటివి తరువాత మోడిఫికేషన్‌లో వస్తాయని మనవిజేస్తున్నాను.

తరువాత, ఇందులో 'ఇండిజినస్ సిస్టమ్' అని వుంది, దానిని 'ఇండియన్‌సిస్టమ్' అని పెడదామన్నారు. మొదటి పేజిలో అట్లాగే వుంది. ప్రింటింగ్‌లో అట్లా పడి వుంటుంది. మార్పు చెయ్యడం జరుగుతుంది. దానిని మార్పు చెయ్యడానికి నేను అంగీకరిస్తున్నానని రవీంద్రనాథ్‌రెడ్డిగారికి మనవి జేస్తున్నాను. డాక్టర్ రసూల్‌ఖాన్ గారు ఎకడమిషియన్స్‌ను పోస్టు చేస్తున్నారు. అనుభవం గమనించాలని చెప్పారు. ఛాన్సిలర్, గౌరవ సభ్యులు యీ విషయంలో సమానంగా దీనిలో అనుభవం వున్న వారినే పెడతారు అనుమానించ వలసిన అవసరం లేదని మనవిజేస్తున్నాను.

ఇంక, శాలరీ వాటర్స్ తరువాత ఎగ్జిక్యూటివ్ కమిటీ నిర్ణయించుకుంటుంది. రూల్సు, తదితరమైనవి ఫ్రేమ్ చేసుకుంటారు. మిగతా యూనివర్సిటీస్ వలెనే అవన్నీ తరువాత వస్తాయని మనవిజేస్తున్నాను.

వైస్ ఛాన్సలర్ మెడికల్ మ్యాన్ వుండాలన్నారు. అది మినేట్ చేసేవారు పరిశీలించే విషయం. తప్పకుండా అనుభవం వున్నవారినే వేయడం జరుగుతుంది. డాక్టర్ రాజుగారు చెబుతూ వివిధ స్పెషాలిటీస్ పెట్టాలన్నారు. బయో ఇంజనీరింగ్ ఇంతకుముందే ఇంట్రడ్యూస్ చేశాము, క్రొత్త సబ్జెక్ట్ చేర్చుకోవాలన్నపుడు అకడెమిక్

కౌన్సిల్ చర్చ తీసుకొంటుంది. వేంకటేశ్వరరావుగారు (సిపిఎమ్) యింకా వైద్యులు గ్రామ ప్రాంతాలలో కొన్ని సంవత్సరాలు పని చేయాలన్నారు. గ్రాడ్యుయేట్స్ అయితే మొదట 2 సంవత్సరాలు పల్లెలలో తప్పకుండా పని చేయాలి. పోస్టు గ్రాడ్యుయేట్స్ అయితే మొదట 5 సంవత్సరాలలో 2 సంవత్సరాలు గ్రామ ప్రాంతాలలో పని చేయాలి.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి — ఇంకా పెంచాలని కోరాము.

డా. ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు :— 25 సంవత్సరాలుగా పని చేసేవాడున్నారు. పోస్టు గ్రాడ్యుయేట్స్‌కి గ్రామ ప్రాంతాలలో చేయవలసిన పని వుండదు. గ్రాడ్యుయేట్స్‌కి సంబంధించి వారు చెప్పిన సూచనను పరిశీలించడం జరుగుతుంది. ఎంట్రన్స్‌లో జరుగుతున్న అవకతవకల గురించి ఓంకార్‌గారు చెప్పారు. ఎంట్రన్స్ టెస్టుని టెక్నికల్ ఎడ్యుకేషన్‌వారు కండక్ట్ చేస్తున్నారు. యూనివర్సిటీ నిర్వహించేటపుడు వారు చెప్పిన సూచనను పరిశీలనలోకి తీసుకోవాలని చెప్పడం జరుగుతుంది. సూపర్ స్పెషాలిటీస్‌లో జరిగే వైద్యములో ఆలస్యం జరుగుతోందన్నారు. లిఖిత పూర్వక ఫిర్యాదు యిస్తే ఎగ్జామిన్ చేయిస్తాను. గౌరవ సభ్యులు అమూల్యమైన సూచనలు, సలహాలు యిచ్చినందుకు వారికి నా అభినందనలు తెలియచేస్తూ ఈ బిల్లును ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— మన రాష్ట్రం అదృష్టమో ఏమో కాని ఆరోగ్యముకల మంత్రులు వస్తూనే వున్నారు. డిపార్టుమెంటు చాలా ఆరోగ్యముగా అంటూనే వుంది. ఇప్పుడున్న మంత్రిగారు చేసే శ్రమను ఎంతోమంది అభినందించారు. వారు చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ రెండు క్లారిఫికేషన్స్ అడుగుతాను. ట్రైబల్ ఏరియాస్‌లో 100 పోస్టింగ్స్ యిచ్చారు. వారికి ఇన్‌సెంటివ్స్ చూపించాలి. ప్రాక్టికల్‌గా మనకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. సుందరరామిరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు మెడికల్ కాలేజీలలో అడ్మిషన్స్ యూనివర్సిటీ వైజ్‌గా, రీజియన్ వైజ్‌గా జరుగుతున్నాయి. ఇప్పుడు మెడికల్ యూనివర్సిటీ ఏర్పాటయిన తరువాత స్టేటు అంతా యూనిట్‌గా ఉంటుంది. సెలక్షన్స్ ఎంట్రన్స్ ఆధారంగా జరుగుతాయి. ఇప్పుడు ఒక యూనివర్సిటీకి మరొక యూనివర్సిటీకి వ్యత్యాసం వుంది. వేంకటేశ్వర యూనివర్సిటీలో 115 మార్కులకు సీటు వస్తే నాగార్జున యూనివర్సిటీలో 125 మార్కులకు గాని రావడంలేదు. ఉస్మానియాలో 130 కి గాని సీటు రావడంలేదు. ఆ ప్రాంతాలలో వున్న స్టాండర్డ్సుని బట్టి

సెలక్షన్ జరుగుతోంది. రాష్ట్రమంతా ఒక యూనిట్‌గా తీసుకొన్నప్పుడు ఏ విధంగా పరిష్కారం చేస్తారు? ఇది చాలా క్లిష్టమైనది. ప్రాంతాల వారీగా చూసినప్పుడు రాయలసీమ, తెలంగాణా, కోస్తా జిల్లాలు విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలకు వేరు వేరుగా, తెలంగాణాలో 60 శాతం హైదరాబాదులో పుట్టినవారికే వస్తున్నాయి. గ్రామ ప్రాంతాలలోని వారికి రావటంలేదు. అన్యాయం జరుగుతోంది. స్టేటు అంతా ఒక యూనిట్‌గా తీసుకొన్నప్పుడు ఏ విధంగా పరిష్కారం చేస్తారు? సిద్ధార్థ మెడికల్ కాలేజీ వుంది. మెడికల్ కౌన్సిల్ రికగ్నయిజ్ చేయలేదు. హైదరాబాదులో డక్కన్ మెడికల్ కాలేజీ వుంది. మెడికల్ కౌన్సిల్ రికగ్నయిజ్ చేయలేదు. డక్కన్ మెడికల్ కాలేజీ విషయం ఏమి చేస్తున్నారు? ఈ యూనివర్సిటీకి ఎఫిలియేట్ చేస్తున్నారా?

డా. ఎం.ఎస్ ఎస్. కోటేశ్వరరావు :— ప్రాంతాలవారీగా సెలక్షన్ జరుగుతుంది. 6 పాయింటు ఫార్ములా ప్రకారం జరుగుతుంది. డక్కన్ మెడికల్ కాలేజీ ఇంతవరకు ఎఫిలియేట్ కాలేదు. ఉస్మానియా యూనివర్సిటీ మాత్రం పర్మిషన్ ఇచ్చింది. అంతే.

శ్రీ ఎ. ధర్మారావు :— పేనల్ ఆఫ్ నేమ్స్ సబ్మిట్ చేయడంలో

Vice Chancellor shall be appointed by the Chancellor out of a panel cf names in the alphabetical crder which shall not be less than three: but not more than five ..

ఆర్డర్ ఆఫ్ మెరిట్ గా చాన్స్‌లర్ వున్నారు. ఆల్ఫాబెటికల్ ఆర్డరులో కాకుండా మెరిట్ ఆర్డరులో పెడితే బాగుంటుంది. పరిశీలిస్తారా?

" ...in the alphabetical order which shall not be less than three. but not more than five...."

డా. ఎం. ఎస్ ఎస్ కోటేశ్వరరావు :— తమ సూచనతో ఏకీభవిస్తున్నాను. అందువల్ల పెట్టలేదు. 1,2,3 అని పెట్టుకొంటే ఎంబరాసింగ్ సిచ్యుయేషన్‌గా వుంటుంది.

Mr. Speaker :— There is a correction: "Indigenous system" should be read as "Indian system".

Sri N. Raghava Reddy :— Sir, I beg to move:

"That the Bill be referred to a Select Committee".

Mr. Speaker :— Amendment moved.

The question is :

"That the Bill be referred to a Select Committee".

(passed)

The Amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That the University of Health Sciences Bill, 1986 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered.

Clauses

Clauses 2 to 56, First and Second Sehedule, Clause 1, Enacting Formula & Long Title

Mr. Speaker :— The question is :

"That Clauses 2 to 56, First and Second Schedule, Cause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(pause)

The Motion was adopted and Clauses 2 to 56, First and Second Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill "

Dr. M. S. S. Koteswara Rao :— Sir, I beg to move :

"That the University of Health Sciences Bill, 1986 be passed".

Mr. Speaker :— Motion moved.

University of Health Sciences Bill, 1986
(passed)

The question is :

"That the University of Health Sciences Bill, 1986 be passed".

(pause)

The Motion was adopted and the Bill was passed.

మిష్టర్ స్పీకర్ :— మినిష్టర్ ఫర్ రెవెన్యూ....

శ్రీ ఎం. బాగారెడ్డి :— రేపు డ్రాఫ్ట్ మీద డిస్కషన్ మన ఎజెండా ప్రకారం వుంది. ఇంతవరకు ప్రభుత్వం వైపు నుంచి మాకు నోట్స్ రాలేదు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— రేపు ఉదయం లోపల పెడతారు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— లాభం లేదు.

మిష్టర్ స్పీకర్ :— రాత్రి 8.00 గంటల లోపల యిస్తారు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— గం. 2.30లు అయిపోయింది. న్యాయం కాదు ఇంకా కూర్చోవడం.

శ్రీ ఎం. బాగారెడ్డి :— గం, 2.30లు అయిపోయింది.

మిష్టర్‌స్పీకర్ :— గవర్నమెంటు బిల్స్ గం. 11.30 లకు తీసుకోవాలి కాని మెంబర్స్ మాట్లాడుతున్నారు కాబట్టి ఎక్కువ సమయం యిస్తున్నాం. 2, 3 నెలలు నడవదు కదా.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఒక రోజు పొడిగించండి.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— కాంటీన్‌లో టిఫిన్ కూడా దొరకదు సర్.

మిష్టర్ స్పీకర్ :— కాంటిన్‌లో టిఫిన్ దొరుకుతుంది.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఈ బిల్లు కూడా చాలా ముఖ్యమైనది. రేపు పూర్తి చేద్దాము. మా సహకారం వుంటుంది.

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1986 (Passed)

శ్రీ ఎం. బాగారెడ్డి :— రేపు మధ్యాహ్నం కూడా కూర్చొందాం.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :— రేపు బ్రోడ్ మీద చర్చ వుంది. దీనిని కూడా చేస్తూంటే సాధ్యంకాదు.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఎక్కువ చర్చ అక్కరలేని బిల్స్ పాస్ చేసుకొంటే మంచిది సర్.

మిష్టర్ స్పీకర్ :— రైట్.

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 1986 (L.A. Bill No. 9 of 1986)

...

Minister for Home and Legislative Affairs (Sri Vasantha Nageswara Rao) :— Sir, I beg to move.

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification (Amendment) Bill, 1986 be taken into consideration."

Mr. Speaker :— Motion moved.

The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1986 be taken into consideration."

(pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker :— The qnestion is :

The Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 1986 (Passed)

"That clause 2, 1, enacting fromula and long title do stand part of the Bill."

(pause)

The motion was adopted and clauses 2, 1, enacting formula and long title were added to the Bill.

Sri Vasantha Nageswara Rao :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disuqalifications (Amendment) Bill, 1986 be passed".

Mr. Speaker :— Motion moved.

The question is :

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Diqualificaiions (Amendment) Bill, 1986 be passed."

(pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker .— The House now stands adjourned till 8.30 a.m. to-morrow.

(The House then adjourned at 2.38 p.m. till 8.30 a.m. on Thursday, the 3rd April, 1986).